Printed by

RAJASTHAN PRESS

Hasmath Gunj Sultan Bazar,

HYDERABAD-DN.

FOREWORD.

Mr. Mahmood Vanderman is Muslim by faith and by conviction, and a very sincere one too. I have rarely seen among those who are converts to the faith any person who is so zealous in its cause.

The present book that Mr. Vanderman has compiled about the Holy Prophet of Islam is the outcome of his love and reverence for the Prophet and does not fail to inspire the reader with a similar feeling. In it are collected together many extracts from the writings of men of various nations—European as well as Indian — who though not Muslims themselves, have felt constrained to pay the highest tribute to the Prophet's work and teachings and to acknowledge the greatness of Islam both as a religion and as a practical rule of life.

Mr. Vanderman intends to publish translations of this work in the local vernaculars—Telugu, Kanarese and Marati. I consider that this is a very good idea as it will help to spread a correct knowledge of Islam and dispel any false notions or prejudices that may still exist in the minds of men who have not given sufficient thought to the subject.

I wish him every success in this enterprise.

Hyderabad-Dn.
14th August 1935

MAHDI YAR JUNG.

PREFACE.

In adding this " Anthima dharma sasthropa desakudu " a free translation of my book " The Last Law Giver, " to the existing islamic literature I owe a word of explanation to Andhra Country. It is my design in publishing this book, as could be readily understood, to popularise the practicable principles and precepts of the holy Prophet for which I find an immediate urgency as the rising generations are insatiable to assimilate inspiring aspirations that stop them from marching to a dangerous future. Muhammed, the man with the attributes of God in him, a veritable prophet, a keen statesman, a dynamic force and above all a shrewd reformer, is the dominating personality that the east, especially, India needs to-day for a healthy accommodation of divergent schools of thought.

Heaps of Islamic literature are available but not in telugu language and what little could be found in telugu, is either a fictive immagination or a rigid orthodoxy spiced with dogmatic views impenetrable for unbiased scrutiny. The following pages present the true picture of the holy prophet's life in its natural colour and simple beauty which can never fail to impress all those that read the record of life so liberally enriched with astounding

episodes from the pen of one who probed deep into a comparative study of various religions and records the naked facts as they are. Islam dose not draw a clear cut-line between life here and life hereafter, body and soul, this world and the next world, as the life of Muhammed is a gradual and steady growth of spiritual life in temporal body buoyant and jubilant tending an evolutionary progress conducive to a happy and contented everlasting life.

I am convinced that there are millions of telugu knowing people to whom a correct presentation of the life-history of the holy prophet is but a necessity. The prophesying foreword of Hon. Nawab Mahdi Yar Jung Bahadur, went a long way to ruffle up a spirit in me to produce this telugu book without the least hesitatian to think of the arduous vork and financial difficulties I had to combat and I am grateful to Honourable the Political Member for his encouraging and guiding good-will.

I have great pleasure in acknowledging the debt of gratitude I owe to the following highly laced nobility for their moral and material help:- Nawab Salar Jung Bahadur, Nawab Lutuf-ud-Dowlah Bahadur, Rt. Hon. Sir Akbar Hydari, Nawab Rafat Yar Jung Bahadur, Nawab Mehdi Yar Jung Bahadur, Nawab Fakher Yar Jung Ba-

hadur, Nawab Muzaffer Nawaz Jung Bahadur, Nawab Akhther Yar Jung Bahadur, Nawab Dost Muhammud Khan, Messrs Fazal Muhammad Khan, Liakatullah Khan, Aliuddin Ahmed Director, Ecclesiastical Department, Syed Kurshid Ali, Md. Abdul Basith Khan Subedar, Warangal, Syed Arifuddeen, Abu Turab, Md. Anwarullah, M. Azmatullah, Md. Abdul Muqeed Khan.

Thanks are also due to my wife, Mrs. S. Vanderman, who came to my aid and almost rescued me from a crushing burden by translating the english version into telugu and correcting the proofs.

May this quench the thirst of every truth seeker and lead him to the horizon of perfection and the province of perpetual happiness.

1st March 1936
Hyderabad-Dn.

M. Vanderman

విషయసూచిక.

పుట

ఒకటవ అధ్యాయము.

రెండవ అధ్యాయము.

మూడవ అధ్యాయము.

నాల్గవ అధ్యాయము.

ఐదవ అధ్యాయము.

ఆఱవ అధ్యాయము.

ఏడవ అధ్యాయము.

ఎనిమిదవ అధ్యాయము.

ఒకటవ అధ్యాయము.

ఆమోదింపబడిన ప్రవక్త ఆగమనము

మానవుల దుష్క్రియల ప్రకారము, ప్రపంచమంతయు పాపభూయిష్ఠమైపోయినది. పరిశుద్ధ ఖురాను, 30:41.

లోకము నశించిన పిదప దానికి పునర్జీవమొసగువాడు అల్లాయని యెరుగుడి.—56 : 17

ఈ కథయందలి సుప్రఖ్యాతమగు శిశువు జన్మింపక పూర్వము, ప్రపంచమునందుండిన పాపమునుగూర్చి దైవోక్తియగు గ్రంథము పైవాక్యములవలన ప్రచురించు చున్నది. మనోశారీరాత్మల మరణము మనుష్యుల నావరించుటచేత, ప్రజల నమ్మికలు మాటువడి, వారిక్రియలు దుర్మార్గముల నవలంభించెను. యూదా, హిందూ, బౌద్ధాదిమతములు వాని నవలంభించువారి నాకర్షించకుండెను. ఈ మతములన్నియు తప్పుడు త్రోవలు త్రొక్కుచుండెను. ప్రజలయొక్క మతోద్దేశమెల్లయు విగ్రహ పూజాప్రతి బింభమైయుండెను. మరణించిన వారి ఆత్మలను పూజించుచుండిరి. వారివిగ్రహములను గౌరవించుచుండిరి.

" ఏడవ శతాబ్ధము నాటి క్రైస్తవులు తెలియనిరీతి అన్యమతము నవలంభించిరి; తూర్పు దేశపు గుడులను కళంక పరచుచుండిన ప్రతిమలకు వారి రహస్య భహిరంగ ప్రార్థన లర్పించుచుండిరి. హాతసాక్షులను, భక్తులను, దైవదూతలను ప్రధానమైన వారిగా నెంచుటచేత, సర్వశక్తుని సింహాసనము నకు లోటువాటిల్లినది; అరేబియాలో విస్తరించుచుండిన కాలి రీడియన్ వారు, మేరీకన్యను దేవతగా పరిగణించుచుండిరి. త్రిత్వావతార చిత్ర ప్రభ అద్వైత సిద్ధాంతమునకు ప్రతి కూలముగానుండెను. వారిగ్రహింపు ప్రకారము సమానమగు ముగ్గురు భగవానులుకలరనుచు జీజసు దేవుని కుమారుడను చున్నారు. పూర్వాచార విచారము దానియందు నమ్మికగల వారికి తృప్తికరముగాయుండెను. ముహమ్మదుయొక్క మతము యిటువంటి ద్వందాభిప్రాయ 'సంయుక్తమైనదికాదు. ఏక దైవికమునుగూర్చి ఖురాను ఘోషించుచున్నది"- గిబ్బన్.

"అప్పటి సాంఘికపరిస్థితులు దుర్భరముగా యుండినవి. న్ని మతములవారు సన్మార్గవిముఖులగుటయకాక, దుర్మార్గమె సన్మార్గముగ వారికి గోచరించుచుండెను. దేవుని దయ కుపాత్రులగుటకు భయంకరమగు పాపమును జేయుచుండిరి. జనాంగములన్నియు నీతిదప్పియుండెను. ఎటుజూచినను పాపమే

కనబడుచుండెను. ఇది ప్రమాద జనితమగు వర్ణనముగా కాన రావచ్చును కాని, ముమ్మాటికిది సత్యము. ఇది యూరపు దేశముయొక్క మధ్యకాలమనియు, పర్షియాయొక్క మెజ్డా యిక్, ఇండియాయొక్క పౌరాణిక కాలములనియు చదువరులు గ్రహింపవలయు. మతాచారమిష క్రింద, ఇంచుమించు నరహత్యతో సమానమగు అక్రమసంభోగము చేయుచుండిరి. మతము దాని నమోదించుచుండెను. క్రైస్తవుల "ఒప్పుదల" ఆచారముద్వార పాపమధికమగుచుండెను గాని తగ్గలేదు. క్రైస్తవుండును, గౌరవింపబడిన ధర్మశాస్త్రోద్ధారకుఁడునగు జస్టేనియను నాటి కాన్స్టాంటినోపిలుయొక్క స్థితి క్రైస్తవ దేశమునంగల సాంఘికదుర్భర దురాచారమునకు ముఖపత్రమైయున్నది. రహస్యమందైనను భహిరంగమందైనను జరుగుచున్న నీతిక్రియ లకు సంఘమున నేలాటి యెన్నిక లేకుండెను. వేశ్యసీజరుల సింహాసనము నలంకరించుచు, చక్రవర్తితో సమానముగా రాజ్యాంగ గౌరవములకు పాత్రురాలగు చుండెను. తియడోరాయను వేశ్య తన వ్యాపారమును కాన్స్టాంటైనను నగరమున నిర్భయముగా సాగించుటవలన, ఆయూర నామె పేరు తెలియనివారు లేకుండిరి. ఆదే నగరమున, ధర్మకర్తలు, బిషపులు, సేనాధిపతులు, చక్రవర్తులు, ఆమెను రాణివలె కొని

యాడుచుండిరి. సాంఘిక వైధిక ధర్మ విచక్షణ కిసుమం తయు జోటులేని ఆ యమ క్ర్యూరకృత్యముల వలన రాజ్యము అవమాన భరితమయ్యెను. పూజారులు దుర్మార్గ ప్రివర్తనల నభిలషించుటచేత, రాజద్రోహము, సంఘర్షణలు, హత్యలు, దేశమునందను దినకృత్యములగుచుండెను. వీనివిమర్శించు సందర్భమున, మానవధర్మమేకాదు, దైవికధర్మముకూడ కాలిక్రింద ధూళీగా నెన్నబడుచుండెను. గుడిగోపురములు భయంకరమగు హత్యలచేత కళంకమగుచుండెను. ఇటువంటి దుష్క్రియలులేని స్థలమేలేకుండెను." * సైప్రిసు సోదరుడగు అర్టక్సారుకెసి నెమర్ అనేక శతాబ్ధములకు పూర్వము పర్షియాలో ప్రవేశ పెట్టిన ఫాలికువిధానము అభివృద్ధినొందుచు మెజ్దాకు కాలానికి బహుస్త్రీజన సాంగత్యము ద్వారా దుర్భర రూపముదాల్చినది. మెజ్దాకు పాపమును పరిశుద్ధతగా పరిగణించుచుండెను. హిందూ దేశమునందు కూడ యిట్టిఅక్రిమ సంభోగము శక్తిక త సిద్ధాంతము క్రింద ప్రిభలుచుండెను. శక్తిక త వైరాగ్యమువలన, పూజారి, యితరుల భార్యలతో అధి కార పూర్వకముగా స్నేహించవీలున్నది. సాధారణముగా, గర్భాదాన దినములు పూజారులతో జరిగిపోవుచుండెను.

---

* రైట్ ఆనరబిల్ సర్ సయ్యదు అమీర్ అలీ స్పిరిటాఫ్ యిస్లాము.

స్త్రీలు నిరుత్తరులై యిట్టి సాంగత్యమున కొప్పుకొనుచుండిరి. ఇది ధర్మసమ్మతమైన కార్యమనియు తద్వారా తమ జీవితము తరించుననియు వారు నమ్ముచుండిరి.

ఇటువంటి దుర్భర స్థితి హెచ్చు పెరుగుచున్న సమయాన 13½ శతాబ్దముల క్రిందట క్రీ. శ: 571 సంవత్సరము ఏప్రెలు 2 వ తారీఖున అరేబియా దేశములోని మక్కా పట్టణమున నొక శిశువుదయించెను. ఈ పట్టణము ఎఱ్ఱ సముద్రమునకు దాదాపు నలువది మైళ్ళదూరమున నున్నది. ప్రతిదినము ప్రపంచమున నుదయించు వేనవేల శిశువులలో నీశిశువు నొకడైనను, ఇతడు భావికాలమును భ్రమింపజేయునట్టియు ఆశ్చర్యకరమైనట్టియు కార్యములను జేయుటకు నియమింపబడెను. ఈశిశు వుదయించుటవలన నతని దగ్గఱి బంధువులలో సంతోష దుఃఖములు గలిగెను. తనపితరుల వంశమంతరింపకుండ నది లోకములో స్థిరముగా నుండునట్లు చేయుట కొక శిశువుదయించినందున సంతోషము కలిగెను. కాని అతని జన్మము తన తల్లికి, ఇంతకుముందే చనిపోయిన తన యౌవన భర్తను స్మరణకుదెచ్చుచుండెను. తాతకు తన విధేయుడగు తనయుని జ్ఞప్తికి తెచ్చుచుండెను, అతని ముఖవైఖరి, అతని మనోహరమగు చిఱునగవు, తానింతకుముందే జన్మించిన లోకములోని విషయములను విచిత్రముగా వీక్షించు వీక్షణములు, వేయేల, అతనికి సంబంధించిన విషయములన్నియు అనాథ యగు

భార్యకు భర్తను స్మరణకుఁదెచ్చు చుండెను. తాతకు ఇంతకు మున్ను ఏడు నెలల క్రిందట ప్రియులబాసి తన సృష్టికర్త యొద్దకు వెళ్లిపోయిన కుమారుని జ్ఞప్తికిఁదెచ్చుచుండెను. మృతుఁడైనవాని పేరు మాసిపోకుండునట్లు చేయుటకీ బాలుని జన్మము సాధనభూతముగా నుండుటచే దుఃఖమున కన్న సంతోషమే యతిశయించెను.

అరబ్బీయుల యుత్పత్తి

అరబ్బీయులు తమ పితరులను మూడు వంశములగా విభజింతురు:—

1. అరబ్ -ఐ- అరిబా: వీరు అరేబియాలోని ఆదిమనివాసులు. వీరు, పైనుదహరింపబడిన శిశువు జన్మింపక పూర్వమే అంతరించిరి. కాని వారి పాడుబడిన గృహములను నేటికిని జూడవచ్చును.

. అరబ్ - ఐ -ముతారిబా: వీరు ఆదిమ వాస్తవ్యులలోనుండి అరబ్బీయులుగా మారినవారు. ప్రస్తుతము వారు అరేబియా యొక్క పరిసర ప్రదేశముల నాక్రమించి యున్నారు. ముఖ్యముగా యమన్ వారి స్థానము.

అరబ్-ఐ-ముస్తారిబా: వీరు పరస్పరసంబంధ బాంధవ్యమువలన అరబ్బీయులైనవారు. అబ్రహాము కుమారుఁడైన

ఇష్మాయేలు సంతతివారు. వీరు హెజాజ్ యెడారిలో నివసించుచుండిరి. కొరేషువంశము వీరిలోనిదే. మన బరిశుద్ధశిశువు కొరేషు వంశమునకు సంబంధించినవాఁడు. ఆశిశువు క్రీస్తుకు ముందు 130 సంవత్సరముల క్రిందట జీవించియున్న ఎడ్నాను అను నాతని వంశావళిలోనివాఁడు. ఎడ్నాను యిష్మాయేలు వంశీయుడని తీర్మానింప బడినది.

క్రీ. శ. 200 వ. సంవత్సరమునందు, అల్-కొరేషు అను మారుపేరుగల ఫీహారు అనబడు ఎడ్నాను వంశీయుడు తన స్వజనులయందు పేరు ప్రఖ్యాతి వడసెను. అతని వంశీయుడగు కోసె, కాబా మందిరపు చుట్టుప్రక్కలనొక పట్టణమును కట్టించి నడ్వాయనబడిన సభను నడ్వాయనబడు గృహమున స్థాపించెను. ఇప్పుడక్కడ హానఫీముస్సలా స్థాపింపబడినది. ఇది కాబా గోడకు దాదాపు25,లేక30.గజములదూరమందున్నది.

మక్కానగర స్థాపకుఁడు

కోసే మిగుల అధికారము వహించిన వాఁడనవలయును. మీనాలో మూడుదినములవరకు విడిది దిగుపేద యాత్రికుల భోజన సౌకర్యముల కొరకు రఫీదాయను పన్నునీతఁడు విధించియుండెను. మక్కా (సికయా) యందలి బావులపై నీతనికి

సర్వాధికారముండెను. కాబా (హిజాబా) యొక్క తాళపు చెవి యీతని యధీనమునందుండెను. "ఆయన పాలకుండు, న్యాయమూర్తి, ప్రధాన మతగురువు" అని కీర్తిశేషులైన ఆనరబిల్ సర్ సయ్యదు అమీర్ అలి చెప్పుచున్నాడు. ఆయన క్రీ. శ. 480 లో చనిపోయెను. కోసె పరిపాలన క్రింద యమన్, సిరియా, మెసపోతేమియా, ఐగుప్తు దేశములతో కొరేషు సంతానము వ్యాపారము చేయుచు మిగుల ధనసంపన్నత గలదాయెను.

కోసెకు నలుగురు పుత్రులు. నాలుగవవాడు అబ్దుమినఫ్. ఇతని వంశమునుండియే ఈ కథానాయకుండుదయించినాండు. అబ్దు మినఫ్‌కు నలుగురు కొడుకులుండిరి. వారిలో హాషిం మిగుల ధనవంతుండు. హాషిం పిదప షీబా అధికారము వహించెను. ఇతనిని ముతాలిబ్ అనికూడా పిలుచుచుండిరి. ఈతనికి గర్భఫలము లేనందున, పదుగురు కుమారులు కలిగినచో, వంశొకనిని కాబా మందిరముకడ నర్పింతునని ప్రమాణము చేసెను. పిదప అతనికి పన్నెండుగురు కుమారులును, ఆరుగురు బిడ్డలును కలిగిరి. అర్పణచేయ బడుట అబ్దుల్లా వంతుగా తేలినది. ఐతే యీవిషమ పరస్థితి నూరు ఒంటెల నిచ్చుట ద్వారా తప్పిపోయినది. పూర్వము ఒక మనుజుని ప్రాణము నూరు ఒంటెల క్రయధనమువలన దొలగించ వీలుండెను.

పరిశుద్ధ శిశుజననము, బాల్యము.

అబ్దుల్ ముతాలిబ్ కొడుకైన అబ్దుల్లా అమీనాను పెండ్లాడిన మరుసటి సంవత్సరము, అరేబియాయొక్క చరిత్ర యందేకాక ప్రపంచ చరిత్రయందు ప్రాముఖ్యమైన సంవత్సర ముగా నెన్నబడుచున్నది. యమనుయొక్క అబిస్సీనియా రాజ ప్రతినిధియగు అబ్రహా ఈసంవత్సరమునందు మక్కానగరము పైకి ఏనుగులదండుతోదాడి వెడలియుండెను. అందువలన ఈసం వత్సరము కరివర్షమన బడుచున్నది. దేవుఁడే అబ్రహాను శిక్షిం చెను. అతఁడు తనసేనలతోసహా మిగుల దుస్థితినందెను. ఇట్లైన కొంతకాలమునకు, (ప్రస్తుతము మదీనాపట్టణ మనబడుచున్న) ఎత్రాబుకు పోవుచుండగా అబ్దుల్లా తన యిరువదియైదవ యేట మరణించెను. అతని మరణానంతరము, సోమవారము నాడు, కరివర్షమగు రబ్బియుల్ అవల్ యొక్క 12 వ తారీఖున పరి శుద్ధమైన శిశువు జన్మించెను. అప్పటికి అబ్రహా సైన్యమునాశన మై ఏబది దినములైనది. అనాథుఁడగు నీబాలునికాతని తాత "ముహమ్మదను" నామధేయ మొసఁగెను. అతఁడు తనతల్లి సంరక్షణమునను, తనచిన్నాయన యగు అబుతాలిబ్ చేనియో గింపబడి పాలిచ్చుదాది సంరక్షణమునను దినదినాభివృద్ధి నం దుచుండెను. అతని బాల్యదశలో కొన్ని సంవత్సరములవరకు నాతఁడు ఎడారి ప్రదేశమునందే యుండెను. తమబిడ్డల సంరక్ష

ణార్థమును, వారికి పాలిచ్చి పెంచు నిమిత్తమును వారిని చుట్టుపట్లనున్న గ్రామపు స్త్రీల కప్పగించుట మక్కా జనుల యాచారమై యుండెను. తమబిడ్డలు అనారోగ్యకరమగు పట్టణపు గాలిని శ్వాసింపకుండ పల్లెలలోని నిర్మలవాయువును శ్వాసించి ఆరోగ్యవంతులై యుండవలయు ననుటయే యీ యాచారపు ముఖ్యోద్దేశము. మక్కాకు ముప్పది లేక నలువది మైళ్ళదూరమునవున్న గ్రామాదుల స్త్రీలు అప్పుడప్పుడు పట్టణమునకు వచ్చి నూతనముగా జన్మించిన శిశువులను పాలిచ్చి పెంచునిమిత్తమై కొనిపోవుచుందురు. వారట్లుపెంచి మరల నాశిశువులను తమ తల్లిదండ్రుల కప్పగించి విశేష ధనమును బహుమానముగా వడసిపోవుచుందురు. ముహమ్మదు జన్మించిన తరువాత కొందరు పల్లెటూరి స్త్రీలు మక్కాకు రాఁగా వారిలోనొకరు తన కుమారుని సంరక్షించవలెనని తల్లి యూరడిల్లుచుండెను. కాని యీ పిల్లవాఁడు అనాథుఁడని తెలియుటచేతను, అట్టివాని పెంచుటవలన తగినబహుమానము దొరుకదని యెఱిఁగిన వారటచేతను ఏస్త్రీయును అతనిని పోషింప సాహసింపదాయెను. రాజులకు రాజును, చక్రవర్తులకు చక్రవర్తియు కాఁగలిగిన ఈబాలుని యెవరికిచూపించినను ఏస్త్రీయు నంగీకరింపదాయెను. భగవదుద్దేశములు విచిత్రములు గదా? ఈధన్యుఁడగు శిశువు యొక్క తల్లికి కావలసిన యాధరణయు, బాలుఁడు గ్రామాదులలో పెరుగు సౌకర్యములును దైవమింతకుముందే చేసియుం

డెను. ఇట్టితరుణమున బిడ్డలనుపాలిచ్చి పెంచ నేతెంచిన స్త్రీలలో హాలీమా యను నొకతె యుండెను. ఆమె కడుబీదరాలు. ముహమ్మదు ప్రీతి దాదివలన నిరాకరింప బడిన తెరంగున నీపేద రాలగు హాలీమాయు, తల్లులవలన నిరాకరింపబడెను. ఆమె బీదదైనందునను, బిడ్డలను బీదలపరము చేయుని కారణమున, నామె నిరాశ జెందవలసివచ్చెను. తనకేబిడ్డయు దొరుకకపోగా, యీ తండ్రిలేని బిడ్డనైన చాకవలెనని నిశ్చయించుకొనెను. తనతోడివారల పరిహాసమునుండి తప్పించుకొనుటకామె యీ లాగు చేసెను. పాలిచ్చు కాలమైపోయిన తరువాత హాలీమా ఆయనను తీసుకొనివచ్చి తల్లికప్పగింపగా ఆమె ఆయనను మదీనలోనున్న తన తల్లిదండ్రులయొద్దకు తీసుకొని పోయెను. మదీనలో కొంతకాలముండి మక్కాకు తిరిగి వచ్చుచుండగా మార్గమధ్యమందున ముహమ్మదుతల్లి చనిపోయెను. ఆరేండ్ల ప్రాయమప్పుడే తనకడుగూర్చు తల్లిప్రేమ తొలఁగి పోయెను. ఎవరో యొకరాతనిని మక్కాలోనున్న తనతాతయొద్దకు గొంపోయిరిగాని, తాతయు మూడేండ్లలో లోకాంతరగతుండయ్యెను. మానవకోటి హృదయాలయములను వశీకరించువాఁడు, దేవునియొక్క వెలుగైనవాఁడు అబ్రహాము యొక్క ప్రార్థన ఫలము, నిరాధారముగా విడువబడియుండెను. తనకు తల్లిదండ్రి లక్క చెల్లెండ్రు అన్నదమ్ములు లేకుండిరి. ఏకాంత కాలము తనతల్లితో నుండిన సంరక్షణమో తప్ప యితరబం

ధుత్వ సంబంధము లేవియు నాతనికి తెలియకుండెను. ఆయన జన్మించుటకు పూర్వమే తండ్రి చనిపోయెను. అక్కచెల్లెండ్రు అన్నదమ్ములాయనకు లేనేలేరు. ఆయన తన బాల్యమును గొప్పయిండ్లయందైనను, విద్యార్థులమధ్యనైనను గడుపలేదు. ఆయిండ్లలలో భోజనము క్రమముగా వడ్డింపబడు నాచారము లేకుండెను. అక్కాలపు ఆర్థిక సాంఘిక పరిస్థితులవలన యిప్పటి నవీనబల్లభోజన మర్యాదల నవలంబించుటకు వీలులేకపోయెను. భోజన సమయమున పిల్లలందఱు తల్లిచుట్టుగుమిగూడి ఆహారమునిమిత్తమై గోజులాడుచు ప్రతివాడును తక్కినవారికన్న ఎక్కుడు భుక్తిలాగుకొనుటకు ఆతురపడుచుండెడివాడు. కాని యిట్టి యలవాటు ముహమ్మదునకు లేకుండెనని అబుతాలిబ్ యొక్క పనికత్తె చెప్పుచున్నది. పిల్లలందఱిట్టి హీనమగునలవాటు కలవారైయుండగా ముహమ్మదు తనపినతల్లి పెట్టువరకు నొంటరిగా నొకచో కూర్చుండి తనకీయబడిన పదార్థమును సంతోషముతో తినేనాడు. దేవుని వెలుగు అరేబియాయొక్క యెడారి కొండలపై తాండవించుచుండెను. ఆయనకు మాత్రము దేవుడే సమస్తమై యుండెను. ఆయన మనుజులతో విశేషముగా స్నేహముచేసినట్లులేదు. ఎల్లప్పుడు ప్రకృతి మహిమయందాయన మనసు లీనమగుచుండెడిది. సూర్యచంద్ర నక్షత్రములు, పక్షులు. వనమృగములు, వర్షములు మేఘములు, వృక్షములు మొదలగు వానితో నాయన సంప్రతించుచుండెడి

వాడు. ఆయన వికసించు ప్రతిపుష్పమునుండి తేనెనుగ్రహించు తేనెటీగవలె, తనపాఠములను గంభీరమగు ప్రకృతి విద్యాల యమున నేర్చుకొనుచుండెను. ఆయన వెదకెడు తేనె ఆత్మీయా మృతము. తనపన్నెండవయేట, ఆయన తనచిన్నాయనయగు అబుతాలిబ్ వెంట సిరియాకు వెళ్లెను. అచ్చట జార్జియసు లేక సర్జియసు అనబడిన బహీరాయను భక్తునివలన భావికాలపు ప్రవక్తగాను వారందరిలో ప్రజ్వలితమగు నక్షత్రముగను తీర్మానింపబడెను. తనపదునాలవయేట బినావుహాలాజిఙ్ అను యుద్ధమునందుండెను గాని యుద్ధమునందెట్టి పాలుపుచ్చుకొన లేదు. ఆయన తనకాలమంతయు తదేకధ్యానమునందును, సత్ప్ర వర్తనాభి వృద్ధియందును గడుపుటవలన, తన వైభవము నాల్గు దిశల గ్రమ్మకొనెను. అందువలన చుట్టుప్రక్కల నున్నవారు ఏకగ్రీవముగా ఆయనను "అల్ అమీన్" అనిపిలచిరి. దీనికి విధేయుఁడనియు నమ్మదగినవాడనియు, అర్థము. ఆయనకు పూర్వమెవరికికూడా ముహమ్మదను నామకరణ లేకుండెను. ముహమ్మదనగా " నుతింపబడినవాడు " అనిఅర్థము. అల్ అమీన్ అనికూడ ఎవరును పిలువబడియుండలేదు. ఈవిధము గా ఆత్మావలోక ప్రపంచమునకు వేకువ చుక్కయని మాన వులు ప్రకటించుచుండిరి.

ఆయన యుదారభావము.

ఇరువది యేండ్ల ప్రాయమప్పుడు ముహమ్మదు ఒక సమాజములో జేరెను. ఈ సంఘములో జేరిన వారందరును, తమ తెగకు చెందినవారైనను, చెందని వారైనను, ఆపదలో నున్నయెడల అట్టివారిని విడిపించుటకు శపథము చేయుట కట్టడయై యుండెను. ఈ సమాజమువారు శత్రుపీడితులైన వారి హక్కులను తిరిగి వారికిసంపాదించి యిచ్చుచుండిరి. కావున తన యౌవనమునందు ఎవడేని పీడింపబడెనని తెలిసెనేని వెంటనే పీడితుని పక్షమునసిలచి అతనికి న్యాయము జరుగువరకు ముహమ్మదు నిదిరించువాడు కాడు. ఈ దిగువ నుదహరింపబడిన పరిశుద్ధ ప్రవక్త వాక్యములను పాఠకులు తమ మనసు నందుంచుకొనినచో నెంతో సహాయకరముగా నుండును. "ఆదాము నిర్మింపబడక పూర్వము రెండువేల సంవత్సరముల 'క్రిందట అత్యున్నతమైన దేవునియొద్దనేను వెలుగునై యుంటిని. ఈ వెలుగు దేవునియొక్క మహిమను కొనియాడు చుండెను. దేవుని దూతలుకూడా ప్రస్తుతించుచుండిరి. అత్యున్నతుండైన దేవుడు ఆదామును నిర్మించినప్పు డాతనిమంటిలో ఈ వెలుగు నునిచి, నన్ను ఆదాము వీపుపైన, భూమికి పంపియుండెను. పిదప నోవావీపుపైనుంచి నావలో నన్నులేపి, దేవునిస్నేహితుండైన అబ్రహాము అగ్నివైపు బడద్రోసి ఆయున వీపుపై

నన్నునిలిపి యీవిధముగా • నిర్మలులగు భక్తుల మూలమున మార్చుచు కడకు భగవత్సంకల్పిత మగు నాతలి దండ్రుల సంయుక్తమువలన నన్నవతరింపజేసెను." ముహమ్మదు యీ మాటలుకూడా పలికియుండెను. "నేను నాజనకుడగు అబ్రిహాము ప్రార్థనాఫలితము." ఈ వెలుగుయొక్క సక్రమ మగు నభివృద్ధియు, మానవకోటి నుద్ధరింపు యుదారపురుషు డుచ్చరించిన ప్రార్థనయు గలసి భూగోళము పయినింగల అధిక సంఖ్యాకులు నిర్విణ్ణులై శాంతియుతమగు మతము నాలింగనము జేయ కారణమైనది.

ఆయన వివాహము.

ఆయన పవిత్ర గుణములును నీతివర్తనమును లోకమునకు వెల్లడి యగుచుండగా కోసేవంశ సంభూతురాలును భాగ్యవంతురాలగు ఖథీజాయను నొక మక్కావర్తకురాలు లాభములో చెరిసగము నిచ్చుషరత్తుమీద సిరియాకు వర్తక వ్యాపారము నిమిత్తము ముహమ్మదునుపంపుటకు తనకొలువులోనుంచుకొనెను. ఖీథజాతన బానిసనొకనిని ఆల్ అమీన్ వెంట నుంచెను. ముహమ్మదు తనకప్పగింపఁబడిన పనిని మిక్కిలి తెలివితేటలతోను, నమ్మకముగాను నిర్వర్తించి ఖథీజా అనుకొనిన దానికంటె యెక్కువలాభమునుసంపాదించెను. ఆయన

సదయ హృదయము, సత్ప్రవర్తనము ఖదీజా బానిసనుబ్రభావింప
జేసినవి. తిరిగివచ్చిన తరువాత ఆ బానిసీడు ముహమ్మదు
యొక్క సుగుణ సంపత్తినిగూర్చి తనయజమానురాలికి ప్రాస
గూర్చినటుల వినిపించెను. ఆ బానిస మాటలకాశ్చర్యపడి ఆమె
ముహమ్మదును వివాహమాడ నిశ్చయించెను. ముహమ్మదు
అందులకు సమ్మతించెను. అప్పటికి ఖదీజాకు నలువదియేండ్ల
వయస్సు. ముహమ్మదుకు యిరువదియైదు. ఇది ఆత్మీయ
సంబంధమైన బాంధవ్యము; భార్యభర్తలన వీరెతగుదురు.
ఆయనకు ముగ్గురు కుమారులు నలువురు కుమార్తెలును కలి
గిరి, మొదటివానిపేరు ఖాసీము. అందువలన పరిశుద్ధుడై
నప్రివక్త అబ్దుల్ ఖాసీమనబడుచున్నాడు. అనగా ఖాసీము
యొక్క తండ్రి. ఏకారణముచేతనో కుమారులు బాల్యదశ
యందుండగనే వేరుకావలసివచ్చెను. తన వివాహానంతరము
ఆయన ఒకసమాజము నేర్పాటుచేసెను. దానిపేరు ఫసల్
సంఘము. ఈ సంఘముద్వారా జూహ్రిలేక ఫసల్ వంశము
నందలి పెద్దలందరును యితరులను సంరక్షించుటకు శపథము
చేసియుండిరి. మక్కావారు విదేశీయులు బానిసలు, స్వేచ్ఛాం
తరంగులు అను విచక్షణ లేక మక్కా పరిసరగ్రామ ప్రదేశ
మునందెవరిపక్షము అన్యాయము జరిగిన వారి పక్షమీ సభ
వారుసలచి న్యాయపరిశీలన జేయుచుండిరి. ముహమ్మదు దేవుని
చేతప్రవక్తయని తేల్చబడక పూర్వమే ఈవిధముగా అబ్రహాము

యొక్క ప్రార్థన ఆయనయందు ఫలించుచుండెను. నూతనోత్తేజము అప్పుడప్పుడే అంకురించుచుండెను. ఈ వెలుగే ముక్తికర్తయొక్క మూర్తీభవమని చెప్పుటయందతిశయోక్తి లేదు. ఎందుకనగా ఆయనద్వారా అసూయ, భక్తిహీనత, హింస, బానిసత్వము, భౌతికరీతినేగాక ఆత్మీయముగ కూడా నిర్మూలింపబడెను. ఆయన తర్వాత ప్రపంచమునకు గలిగిన విజ్ఞానమంతయు, యేదోయొక విధముగా ఆయన ప్రసరింపజేసిన తేజస్సుపై నాధారపడియున్నది.

బానిసల స్వాతంత్ర్యము.

ఖదీజా యను నామె మహమ్మదును వివాహమాడగనె మొట్టమొదట ఆమె బానిసలతో సహా తన ధనధాన్యములను మహమ్మదు పరము జేసెను. వెంటనే ఆయన బానిసలందరిని స్వతంత్రుల గావించెను. అన్ని సాంఘిక వ్యవహారముల కునికిపట్టైన బానిసత్వమును, కడుదీర్ఘకాలమునుంచి నిర్మూలింప దలచుచుండిన వృద్ధనాయకుల చేతగానిపని, యౌవనుడైన మహమ్మదు అవలీలగా చేయగలిగెను.

కాబా మందిర పునర్నిర్మాణము

ఆయన ముప్పది యైదేండ్ల వాడగునప్పుడు క్రీ. శ. 605వ సంవత్సరమునందు, అంతకుపూర్వము అగ్నిప్రమాద మొందిన

కాబానుమరల కట్టుటకు కొరేషువారు తీర్మానించుకొనిరి. ఈ గృహనిర్మాణ సందర్భమున పరస్పరవిభేదము లత్యధికముగా పెచ్చుపెరిగినందున, ప్రఖ్యాతి గాంచినటువంటి నల్లరాయి (శ్యామలపాషాణము) నిర్ణయస్థానమున నుంచుటకు వీలులేక పోయెను. ఆరాతిని నిర్ణయస్థానమునందుంచుటకెవరు అర్హులని కొరేషునందలి వివిధశాఖలవారు వాద ప్రతివాదములు సాగించిరి. వారిలో రెండుశాఖలవారు, తమయర్హతను ధృవపరచుచు, యితరులెవరైనను ఆరాతినిముట్టుట ధర్మముకాదనియు, అట్లుతమ తీర్మానమును కార్యసిద్ధిగాంచుటకు ప్రాణములైన త్యాగము జేసెదమంచు నెత్తుటిపాత్రలో తమచేతులను కడుగుకొనిరి. ఈ సంఘర్షణవలన కలుగనైయున్న యుద్ధమునాపు విధానములు వెదకుటకు, అప్పటికాపనినిలిపిరి. కాబాయందొక సభ సమావేశ పరుపఁబడెను. ఈవిషయముపై సలహాలొసగునట్లొక వృద్ధకొరేషీయుని వేడుకొనగా నాతడు ఈ సభావరణములోనికెవరు మొదట ప్రవేశించునో ఆతడే రాతిని యథాస్థానమునందుంచ యోగ్యుఁడని అభిప్రాయపడెను. దీనికందఱు సమ్మతించిరి. అందరిదృష్టిప్రవేశ గవినిపైపు వీక్షణదృష్టిచే ప్రసరింపఁబడెను. అప్పుడెవరులోని కేతెంచిరి? గౌరవనీయుఁడును, విశ్వాసపాత్రుఁడును, బలవంతులకు ప్రతికూలముగా దుర్బలులనాదరించువాడు, మానవకోటిసంరక్షకుడు, దేవుని యొక్క వెలుగు మొదలుగాగల బిరుదాంకితుడగు మహమ్మదు

ప్రవేశమయ్యెను. వచ్చినపిదప, ఒకదుప్పటి భూమిపైపరచి కొంతేషు నాల్గుశాఖలయందు ముఖ్యులైన నలువురి నెన్నుకొని, ఆనలువురు నాలుగుమూలలను పట్టుకొనునట్లానతిచ్చెను. దాని పై నల్లరాతిని తానెపెట్టెను, దుప్పటినివారు కొంతపైకి లేపిన పిదప, మహమ్మదుతానే స్వయముగా నారాతిని నియమిత మైన గోడరంధ్రమునందునిచెను. ఈవిధముగా, నారివాదముల నుపశాంతిజేయుచు, ఆకార్యమును తానే పరిపూర్ణముజేసెను. కాబా పునర్నిర్మాణమునందు దైవసంకల్పములేదని ముసల్మాను లైనను, తదితరులైనను చెప్పగలరా? ఆనల్లరాతిని ముద్దు పెట్టుకొనినను, వ్రేళ్లతో ముట్టుకొనినను, దూరమునందుండి దానినిచూపించినను, ముసల్మానులు దానినచట పెట్టినటువంటి పరిశుద్ధుడగు ప్రవక్తయొక్క చేతిని ముద్దిడుచున్నారు. ఇక్కాలమునందరబ్బీయుల నీతి ధర్మము లెట్లున్నవో చూచెదము. మహమ్మదు జీవించియుండిన నాటి అరబ్బీయులు నిర్దేవులును, మంచి చెడ్డలెరుగనివారైయుండిరి. వారిపరస్పర తెగలయందలి బాంధవ్యముతప్ప వేరేప్రభుత్వము వారికుండెడిదిగాదు. వారు నిరక్షరులై గర్వగుణ భూయిష్టములైన పద్యములు వల్లించు వారైయుండిరి. వారుపూజించుటకు మాత్రము అబ్రహాము ఇస్మాయేలుల వలన కట్టబడిన దేవునిమందిరమగు కాబా మాత్రము వారికి ప్రాముఖ్యమైనదిగా నుండెను. ఐతే ఈపరి శుద్ధస్థలమునందు ప్రతితెగకొక విగ్రహము చొప్పున, అరబ్బీ

విగ్రహారాధికుల విగ్రహములతో నింపబడియుండెను. దినమున కొకబొమ్మకు పూజించినను సంవత్సరమునకు సరిపోవునట్లుగా 365 విగ్రహములుండెడివి. వారి యొక్క దినములు అంతర్జాతీయ యుద్ధములతో గడచుచుండెడువి. గొఱ్ఱె గుంపులు, ఒంటెలమందలు వారి ధనసంపత్తియై యుండెను. జూదము, కోరినందఱిభార్యలతో జీవించుట, వ్యభిచారము, కక్షలుసాధించు యుద్ధములు, కరవుకాలములందు పోషింప లేక బాలికలను ప్రాణములతో పూడ్చివేయుట మొదలగు దురభ్యాసముల యందోల లాడుచుండిరి. దొమ్మిదోపిడీల యందు తీర్చులైనను పరులపట్లదయార్ద్ర హృదయముగలవారై యుండిరి. వారిభాషకఠినతరమైన నారికేళ పాకమువంటిది. వారు మిగుల మూర్ఖులై యుండిరి. సాంఘిక విషయికముగా వారు మూర్ఖత్వముకన్న దుస్థితియందధికముగా యుండిరి. ఇటువంటి మూర్ఖజనము, కాబానుకట్టుటకు దేవునిచే నేర్పాటుచేయబడిన అబ్రహాము సంతానమై యుండెను. అల్లా యీలాగు సెలవిచ్చు చున్నాడు. "ఆయనప్రభువు అబ్రహామునకు కొన్నిమాటలునేర్పిన పదప, నిన్నునేను మనుష్యులనాయకునిగాజేతును అనిచెప్పెను. అందుకు అబ్రాహాము అట్లయితే నాసంతానమును చేయు నట్లు గునా? అప్పుడుదేవుడు నానిబంధనలో అన్యాయస్థులు లేరు. అనెను."

ధ్యాన పరవశమైన యేకాంత జీవితము.

తన మాతృభూమి నావరించియున్న దుస్థితి యాతనిని చింతాక్రాంతస్వాతుని జేసెను. మక్కాపురమునకు మూడు మైళ్లదూరమందున్న హీరా యను పర్వతాగ్రమునఁగల గుహయందు తనస్వదేశ పరివర్తనమును, బహుదేవతారాధనా వ్యాపకమును గూర్చియు, జింతిలుచు “అక్షయుఁడగు నేక దైవారాధన”. విధానమును ధ్యానిచుచుండెను. ఏకదైవారాధన సందర్భమున నీశ్వరుఁడు మోషేకీరీతి సెలవిచ్చియుండెను. “దాస్యబంధనములఁదొలఁగించి, ఐగుప్తుదేశమునుంచి నిన్నురప్పించిన దేవుఁడను నేనే” నాకుపతిగా నీకువేరొక దేవుఁడుండరాదు. (నిర్గమఖాండము 20: 1, 2, 3.) ఏకదైవారాధనమున తనకుమిక్కిలి అనురాగకలిగినందున, అనేక దినములకు సరిపోవునంతటి యాహారపదార్థములు తీసుకొని పోయి, గుహాయందు దేవుని నారాధించుచు, ధ్యానించుచు, కాలముగడుపుచుండెడివాఁడు.

ప్రథమ నిరూపణము.

నలువదేండ్ల వయస్కుఁడగునప్పటికి, దైవముతనచిత్తము నాతనికిబైలుపఱిచెను, “ఆత్మీయమానసికాభివృద్ధి నిమిత్త

మును, ఇంతకుపూర్వమే మానవుని కెఱుక చేయఁబడని విజ్ఞాన మార్జించుటకును యేక దేవునినేయారాధించి, ఆయన కేప్రార్థించుము.” ఈనిరూపణమునకలరి, తనగృహమున కేగి, దేవుఁడు తన్నుశోధింప నెంచియున్నాఁడను భయమును వ్యక్తపరచుచు జరిగినవృత్తాంతమాద్యంతము తనభార్య కెఱిఁగించెను. ఆయన వ్యవహారములెల్ల దయార్ద్రహృదయయై గమనించుచుండునదగుటచే ఖదీజా ఆయననోదార్చి “దేవుఁడునిన్నుశోధింపఁడను మాటనిశ్చయము, ఎందుకందువా, బంధువులన్ననీకుప్రీతి, అసహాయులకు సహాయకుఁడవు. అతిథిసత్కార మొనర్చుచున్నావు. నిర్భాగ్యులకు జేయుతనిచ్చుచున్నావు. ఇటువంటి సుగుణసమేతుఁడవనియెను” ఈపలుకులు, ఆయనజీవితాంతర్య మెఱిఁగిన తనభార్యయొక్క సాక్ష్యము. ఆయన సత్ప్రవర్తనముద్ఘోషించుట కింతకన్న మించిన సాక్ష్యమేమన్నది? ఏవ్యక్తిగుణములైనను అనుభవమువలననే తెలియునగు. అంతటి అనుభవము భార్యకే లభించును: భార్య మాటలాతనికి నచ్చలేదు కాన ఖదీజా బైబులు పరిశోధకుఁడగు తనసోదరునికడకేగి యీ నిరూపమునందలి రహస్యార్థము నెఱుంగుసదని సలహానిచ్చెను. అదే విధముగ తనభార్య సోదరుఁడగు “వర్కాబిన్‌నౌఫల్” కడకేగి వృత్తాంతమునివేదించెను. నావుడు వార్కా యిట్లుత్తరమిచ్చెను. “భీతిల్లకు. మోషేకు గలిగిన తెరఁగున, దైవదర్శనము నీకుఁగలిగినది. నేనువృద్ధుఁడనైతినని చింతిలుచున్నాను.

మానవకోటిని సన్మార్గమున నడిపించుటకీశ్వరుఁడు నిన్నేర్పాటు చేయుదినములు నా కనులారచూచుటకు నేను యావనుఁడనై యున్న నెంత బాగు! నీవారే నిన్నునీయింటినుంచి వెడలగొట్టెదరనియు సంశయించు చున్నాను.” మహమ్మదు ప్రీతి నిత్యము, తన ప్రజలయొక్క శ్రేయోభిలాషియగుటయెగాక, తన గ్రామవాస్తవ్యు లందరికిఁ జిరపరచితుఁడగుటఁ జేసి తన జనులేల తననట్లు హింసించెదరోయని యాశ్చర్యపడఁజొచ్చెను. నీకుకలిగినట్టి యుత్కృష్టసందేశమెవరికిని కలుగలేదు. కాన ప్రజలునిన్ను హింసించుట యందెంతమాత్రమాశ్చర్యము లేదని తనధర్మపత్ని చెప్పఁదొడగెను. తనస్వజనులయందు తనకుఁగల యనురాగము, గ్రామస్థుల యెడలిప్రేమ, పేదలకొఱకొనరిం చినసేవ, మొదలగు సుకృతములను విమర్శించుచు, తనవారే యాతని నిరాకరింతురని గ్రహింపఁగా నాతని హృదయము పలుతెరంగుల కంపింపజొచ్చెను. కాలగర్భమున నింతటికన్న ఘోరమగు ప్రమాధము లాతనికొఱకు వేచియున్నవి.'

సేవకొఱకు పిలువబడుట.

ఇదిజరిగిననెలకు, మరొక నిరూపణము కలిగినది. విగ్రహారాధన మంతరించి, పాపము పరిహారమై, ప్రపంచములో నీతి న్యాయములు ప్రభలుటకు, జనసామాన్యమును దేవుని వైపు

మరల్పుమని దైవోక్తి ముహమ్మదు కానతిచ్చెను. ముహమ్మదు అబ్రిహాము కుమారుడగు ఇష్మాయేలు వంశసంభూతుడనుట జగద్విదితము. ముహమ్మదు ప్రవక్తయనుటకు, ఇస్లాము చరిత్రలయందు, చరిత్రేతర గ్రంథములందు విపులముగా దాఖ్లాణములు కలవు. నాగరక ప్రపంచముచే దైవగ్రంథముగా బరిగణింపబడుచున్న పరిశుద్ధమగు బైబులు వేధములోని ఆది ఖాండము 17 : 20 లో నిత్తెరంగున గలదు.

"ఇష్మాయేలును గూర్చి నీవుచేసిన మనవి నేనువింటిని. ఇదిగో నేనతనిని అశీర్వదించి అతనికి సంతానాభివృద్ధి కలుగ జేసి అత్యధికముగా అతని విస్తరింపజేసెదను. అతని సంతానమునుంచి పన్నెండుగురు ప్రజాపతులుద్భవించెదరు. అతని గొప్పజనముగా చేసెదను."

ఇష్మాయేలు వంశావళి అత్యధికముగా ఆశీర్వదించబడుటచే దైవొక్తి అక్షరాల పరిపూర్ణమైనది.ఏలయన భూగోళమునందలి అధికసంఖ్యాకులు ఇష్మాయేలు సంతానమువారే. బైబులు వేధమునందలి పరమగీతములు 5: 10- 16 లోనిట్లున్నది. "నాప్రియుడు ధవళ వర్ణుడు రత్నవర్ణుడు, పదివేలమంది సైన్యమున కాతడధిపతియు ముఖ్యుడు నైయున్నాడు"

ఈవచనములును, వీని తమరాతవియు ముహమ్మదు యొక్క రూపురేఖా విశేషములను వర్ణించుచుండ, బైబులు

పాఠకులు సరదాగా వానిని జారవిడువవచ్చును కాని ప్రియుడు "పది వేలలో ముఖ్యుడు" అను పదముల సూచకములవలన నీశ్వరుండొక్క మానవునినే ఏర్పాటు జేసి కొనెననియు నాతఁడు పది వేలలో ప్రధానుఁడనియు దేలుచున్నది. ఇఁక నాతని నిలుకడ నెఱుఁగవలయునన్న ద్వితీయోపదేశకాండము 33: 2 లో చూడవలయు. అందిట్లున్నది. యెహోవా సీనాయినుండి వచ్చెను. సియరులోనుండి వారికి ఉదయించెను. పరిశుద్ధుఁడగు నాతఁడు ఫారానుకొండనుండి ప్రకాశించెను. వేవేల పరిశుద్ధ సమూహముల మధ్యనుండి ఆయన వచ్చెను. ఆయనకుడి పార్శ్వమున అగ్ని జ్వాలలు మెరయుచుండెను.

హాబక్కూకు 3: 3 "దేవుడు తేమానులోనుండి బయలుదేరుచున్నాడు. పరిశుద్ధదేవుడు ఫారానులోనుండి వేంచేయుచున్నాడు, ఆయన మహిమ ఆకాశమండల మంతటను కనబడుచున్నది, భూమి ఆయన ప్రభావముతో నిండియున్నది" ఈ రెండు వచనములద్వారా, "ప్రియుఁడు, పది వేలలో ప్రాముఖ్యుఁడు" అనునాతఁడు ఫారానునుంచి రావలయునని విశదమగుచున్నది. దావీదు మహారాజ వంశముద్వారా, ఇశ్రాయేలీయులగోత్రము నుంచి, వెలువడినవారిలో యేసుక్రీస్తు కడపటి ప్రవక్త ఆయన జన్మభూమి బెత్లెహేము. కాని, అబ్రహాము కొసఁగబడిన దైవవాగ్దానము, ఇస్మాయేలియుఁడును, ఫారానువాఁడునైన మహమ్మదు ప్రవక్తయందు పరిపూర్ణమగు

చున్నది. ఎవరియందీ మూడు షరతులు వర్తించుచున్నవో యాతఁడే నిర్ణయింపఁబడిన ప్రవక్త. ప్రియుఁడను పదమునకు సరియైన హీబ్రూ ఆదిమపదము "ముహామ్మదియం" ఈహీబ్రూ భాషా పదమైన "ముహామ్మదియం" నకు అరబ్బీలో "ముహామ్మదు" అందురు. తెనుఁగు బైబులు నందలి "ప్రియుఁడను" పదమునకు హీబ్రూ బైబులు నందు ముహామ్మదీయం అనియున్నది. ఫారానునుంచి పదివేలతో వచ్చినవాఁడు ముహామ్మదు. ఫారానననఁగా "పారిపోయినటువంటి ఇద్దరని" భావము, వారిద్దరు హాగరు, ఇస్మాయేలులు. అందుచేత వారిద్దరునివాసము చేసినస్థలము ఫారాననబడుచున్నది. నేటికిని లక్షలకొలఁది విశ్వాసులీస్థలమును పుణ్యక్షేత్రముగ భావించి దర్శించుచుందురు. అదియుఁగాక ప్రచండమైన శాసనములు నిర్మించినవాఁడు ముహామ్మదు. అకాలపు గడసుటరబ్బీయుల కఠిన హృదయములందు మృదుత్వ మేర్పడుటకిట్టి ధర్మశాస్త్రమవసరమై యుండెను. మక్కాపురము నందలి నల్లరాతి మందిరమనబడిన కాబాను జయించుటకు ముహామ్మదు పదివేలతో ప్రవేశమైయుండెను. అనేక శతాబ్దముల చిత్రవిచిత్రమగు చరిత్రలకుఁ దారవమై అసంఖ్యాకులగు ముసల్మానుల దృఢతరమగు విశ్వాసమున కాదర్శప్రాయమగు ఈశ్యాముల పాషాణము సాలమన్ రాజుచే యెరూషలేము దైవాలయమున మొట్టమొదట స్థాపితమయ్యెను. తదనంతరము మక్కాలోనున్న కాబామదింరము

యుండు స్థిరీకరింబడినది. పలుతెరంగులకు దుర్భరపరిస్థితుల వెంటనంటి అంధకార బంధురమనఁబడు ప్రాచీనకాలమునాఁటి యిరులను దురుముచుండిన దేవుని వెలుఁగు కిరణములను మన మించుక యూహాపోహలచే దిలకింపనగు. ఈద్వితీయ నిరూపణము ద్వారా ఆయన ప్రవక్తయని దృఢమగుచున్నది. ద్వితీయోపదేశకాండము 18:18 లోని ప్రవచన మీద్వితీయ నిరూపణమువలన నెరవేరినది. ఎట్లన "వారిసహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను" మహమ్మదు ఇష్మాయేలు వంశస్థుఁడు· ఇశ్రాయేలీయులకు సోదరుడు. ఎట్లన; అబ్రహాము ఆదిమభక్తుఁడు, ఇష్మాయేలు, ఈసాకులకు తండ్రి. ఇష్మాయేలు సంతతివారు ఇష్మాయేలీయులనబడుచున్నారు. ఈసాకు సంతతీవారు ఇశ్రాయేలీయులన బడున్నారు. ఇష్మాయేలు వంశసంభూతుఁడు మహమ్మదు. ఇష్మాయేలీయులనియు, ఇశ్రాయేలీయులనియు రెండుశాఖలు యిక్కాలమునుండియే ప్రత్యేకింపబడినవి. మోషేవలె నూతనధర్మశాస్త్రోపదేశకుఁడు. తానుఁ ప్రవక్తయైన వెంటనే, ప్రపంచమంతయు నాయనకు నూతన రూపమవధరించినది పూర్వము ప్రేమించినవారు యిప్పుడు ద్వేషింపజొచ్చిరి. ముందుపొగిడిన వారిప్పుడు తెగడజొచ్చిరి. అప్పుడు శరణమిచ్చినవారు యిప్పుడు శ్రమలిచ్చుచుండిరి.

అబూబకర్‌తో సంభాషణము.

ఆయనతో కలసి మెలసియుండిన నలువురుమాత్రమా యనను విశ్వసించగలిగిరి. ఆనలువు రెవరన, తనభార్యయైన ఖదీజా, అబూతాలిబు కుమారుఁడగు అలి, దాస్యశృంఖలముల నుండి విముక్తుడైన బిలాలు, తనమిత్రుఁడగు అబూబకర్. ముహమ్మదు కృత్రిమ ప్రవక్తగా లెక్కించుటకు కారణములు కానరానందున వీరు ఆయనను విశ్వసించిరి. అబూబకర్ ముహమ్మదును ప్రవక్తగా యంగీకరించు విధానము విచిత్రమైనది. ముహమ్మదుకు దైవోక్తికలిగినదను ప్రబలవదంతిమారు మ్రోగినప్పుడు అబూబకర్ మక్కాపురము నందలి యొక గౌరవనీయుని గృహమున విశ్రమించుచుండెను. ఆగృహమున నొక బాలికయేతెంచి "నేడుఖదీజా కేమైనదో తోచినదికాదు. మోషే ప్రవక్తయైన తెరఁగున తన పతికూడా ప్రవక్తయైనాఁడనుచున్నది" అనెను. ఈమాటలువినిన వారందఱు పక్కున నవ్విరి. ఇది పిచ్చిగొడవ యని పరిహసించిరి. కాని ముహమ్మదు తత్వమెఱిఁగిన వాఁడగుటచే అబూబకర్ వెంటనే ముహమ్మదు గృహమునకేగి సవిస్తరమేమని విచారించఁగా దేవుఁడాతనిని సకల మానవకోటి సన్మార్గావలంబనమునకును, అద్వైతారాదనమునకు నేర్పాటిచేసికొనెనని ముహమ్మదు చెప్పగా, కానిపోని ప్రశ్నలడుగక, నా తల్లిదండ్రులసాక్షిగా

నీవెన్నడైన అబద్ధమాడలేదు, అల్లాతుమించిన దేవుడు లేడస యు తద్వ్యాఖ్యానాహుడవీవయనియు నేజెప్పగలనని అబూ బకర్ ముహమ్మదుతో శపథముచేసెను. ముహమ్మదు యందభి మానము గలయువకులను ప్రభోధింపగా వారిలో నలువురు ముహమ్మదు నామోదించిరి.

శ్రమలు

యధార్థ వర్తనము శులభసాధ్యముగాదు. విగ్రహపూ జము. నట్టిదేవ స్థలములను సర్వదాసంరక్షించుటయు ప్రధాన జీవనాధారముగా గొను మక్కాపుర వాస్తవ్యులకు, ఏకదేవుని ఆరాధన సమంజసమనుసందేశము కర్ణకఠోరముగ నుండెను. విషయము లారసిన పిదప, ముసల్మానులైన వారియొక్క బం ధువులాతనిని శ్రమ పెట్ట మొదలిడిరి. "ఉస్మానును తనపినతండ్రి త్రాళ్లతోబంధించి, గదియందుంచి నూతన మతచింతనము ను ల్లంఘించుదనుక విడుదల చేయననెను. పదునైదువత్సరముల వాడైన జుబాయిరను యువకునిని వానిబంధువులు బంధీకృతుని గావించి గృక్కదిరుగనంత పొగబెట్టి, వానివిశ్వాసములు మార్చుకొమ్మని బలవంతపెట్టిరి. ఇక్కార్యములాతని దృఢ పరచి తన నూతనవిశ్వాసములు ఫలించుట కాధారభూత ములైనవి. మరొక ముస్లిముయువకునితల్లి యింకొక కొత్త

యెత్తుయెత్తినది. పారంపర్యాచారముగా వచ్చుచున్న మతము నాచరించువరకు అన్నపానాదులగ్రోలక నిరసనవ్రతము బూనెను. భౌతికవిషయములందు తనతలిదండ్రుల కనుగుణ్యముగా నడచుటధర్మమైనను దైవదృష్టియందిట్టి కార్యములంగీకారము కాకపోయెనేని అట్లుప్రవర్తించనని వ్రాక్కుచ్చెను. ఏలయన, తనతలిదండ్రులకన్న, భగవంతునితో నెక్కుడు సంబంధభాంధవ్యమును గలిగియుండెను. పరిశుద్ధుడగుప్రవక్తనామోదించిన వారందరిలో అబూబకర్, ఖదీజాలు తప్పతక్కినవారందరు పదునైదు యిరువదివత్సరముల వయస్కులై యుండిరి. మహామ్మదు అనాధబాలుడగుట వలన తనబ్రదుకుదెరవును తానే చూచుకొనుచుండెననియు, అల్లాయాతని ప్రవక్తగాప్రతిష్టించిన పిదప నాతనినంగీకరించినది నవయువకులనియు జెప్పవలసియున్నది. ఈతని బాల్యచరిత్రా ప్రకారము ఇస్లాముమతము యువకులమతమనవచ్చును.

ఆయన ఆగమనా విధానము.

ప్రవక్త తనవిధ్యుక్తధర్మము, నియమితమగు ప్రజలకే తెలుపుప్రకారము, ముహమ్మదు ఈ దిగువరీతిని సందేశమును ప్రకటించెను. ఒక దినమాతడున్నతమగునొక నేలపైనిలచి మక్కావారిలో నుత్తములనుపిలచెను. ప్రజలాతనియందెక్కుడు భక్తిగలవారగుటచేత నాతనిపిలుపునాకర్ణించి యాతని కడకేగ

సాగిరి. రాజులనివారాతని సందేశమునువినుటకు తను ప్రతినిధులనంపిరి. "మక్కానివాసులారా మక్కానుధ్వంసముచేయునుద్దేశముతో నొక పెద్దసేన మక్కాను సమీపించుచున్నదనినచో మీరునమ్మెదరా" యనెను. ఇదిసాధ్యమయ్యెడుపని కాదు. మక్కాపుణ్యక్షేత్రముగా పరిగణింపబడుటచేత, అరబ్బీయులలోనే తెగవారుకూడా మక్కానెదురించెదరని యూహింప వీలులేదు అదియుగాక, మక్కాకదుపులగాపులు మక్కా పరిసరప్రాంతములయందెంతో దూరముదనుక, తమమందలను మేపుచుందురు వారు. మక్కాపైకేతెంచు యుద్ధసన్నద్ధులను గూర్చి వారు ప్రజలకు తెలుపగలరు. అట్లుండియు ప్రజలందరు ముహమ్మదుకిచ్చిన జవాబిదియె "ఇంతకుపూర్వమెన్నడైన నీవసత్యమాడలేదు కాన, నీమాటలుసత్యమని మేము నమ్మెదము నావుడుప్రవక్త" నేనబద్ధమాడననుచున్నారు కదా. దేవుడు"తనసందేశమును తెలుపుటకును, మీదుష్ప్రవర్తనమును మీకు చూపుటకును నన్నేర్పరచుకొనె ననెను" ఇది వినిన వెంటనే ప్రజలాతడు పిచ్చివాడో లేక కుత్రిమప్రవక్తయోయని విడచి పారిపోయిరి.

ఆయన అనుసరుల దురవస్థ.

ఈపరివర్తనమువలన మక్కాయందలజడి ప్రబలెను. ఆయనను నమ్మినవారికి పూర్వముకన్న నెక్కుడు శ్రమలా

వహించుచుండెను. అన్నదమ్ములున్నదమ్ములవలన నిరాకరింప బడిరి. తలిదండ్రులు తమపిల్లలను తరిమివేసిరి. యజమానులు తమబానిసలను శ్రమపెట్టిరి. శ్రమలనేకరూపములవధరించి నవి. అలవాటులను ఆచారములను అనుసరింపక, మతమును సకారణ విచక్షణద్వారా పరిశీలించు యానవస్తులు, ప్రవక్త యొక్క సత్యమును వెంటనే అంగీకరించుచుండిరి. అందుచేత వారిజననీ జనకులు, వారిని తమవైపు మరల్చుకొనుటకు అన్న పానమువిడక బంధించుచుండిరి. ఇట్టిక్రియలువారినేమాత్రము వశము చేసుకొనలేదు. కన్నులు తెల్లవారి. పెదవులెండిపోయి కొనయూపిరితో వారు దేవుని సంస్తుతించుట గాంచి, వారు చనిపోయెదరని భీతిల్లి తలిదండ్రులు భోజన పానాదులొసగు చుండిరి. వారిపరిస్థితి విచారణీయమైనదేగాని, బానిసలున్న పేదలును నిరాధారులైన ముస్లిములపరిస్థితి మిగులశోచనీయము ఒడలుకమలి పోవుదనుక తీక్ష్ణమగు నరేబియా యెండలో బా నిసలు నిలువబెట్టబడుచుండిరి. కొందరిని కాళ్లకు తాళ్లుకట్టి ఇలమల మాడుచున్న యిసుకపైని లాగుచుండిరి. కొందరి దేహములెఱ్ఱగా కాలిన యినుపకడ్డీలచే వాతలు పెట్టబడెను. వాదులతో ముస్లీముల దేహములు చిల్లులుబడబొడచుటయు నొక విధమగు శ్రమయైయుండెను. వీనినన్నిటిని ముస్లిములు నూరుపలుకక సహించి, యెంతశ్రమ పెట్టినను అద్వైత పూజావిధానమును విడువ జాలకుండిరి, పరిశుద్ధుడగు ప్రవక్త

కూడా యీ శ్రమలను భవింప వలసివచ్చెను కాని, యాతని కుటుంబము ను మక్కా వారందఱు గౌరవించుటచేత వారిని మాత్రమేలాటి బాధితులను గానియ్యలేదు. ఆయన ప్రార్థన యందుండగా చెత్తచెదారము బూడిదఅతనిపై వేసిరి ఒకమా రాతనివిరోధి. మహామ్మదు సాష్టాంగపడియుండగా. మెడపైని కాలుబెట్టి ఒక గంటసేపటి దనుక నటులనే అణచి యుండెను. మరొకమారాతడు మసీదునకు పోవునప్పుడు ఆయెన మెడచుట్టు బట్టచుట్టి మెలవేసియూపిరి తిరుగక చచ్చునట్లు ప్రయత్నించిరి.

ఆయన ప్రబోధములు.

ఇట్లు ప్రతికూలమగు పరిస్థితుల నెదురాడుచు, ప్రవక్త తన సేవ జేయుచుండెను. ఎక్కుడిద్దఱు ముగ్గురు కూర్చొనియున్న నచటికాతడేతెంచి యిత్తెరంగున బోధించుచుండెను" ఒకడే దేవుడున్నాడు. భూనభములయందెందైనను ఆయనగాక వేరొకడు లేడు. ఆయనకుసంతానదోషములేదు, ఆయనయెవరికిని జన్మించినవాడుకాడు. ఆయన నేనమ్మవలెను. ఆయననే ప్రూజింపవలెను. ఆయనకే ప్రార్థించవలెను. ఆయన అకళంకుడగుట చేత, మనస్థూలదృష్టికాయన కానరాడు. ప్రపంచనిర్మాతయగు మహా పురుషుడాయనే. మరణించినఆత్మలాయన కడకేగి నూతనజీవమునందును, ప్రజలాయనను ప్రేమింపవలెను.

ఆయన సామీప్యమునుగోరవలెను, తమ మనోవాక్క్రియలను శుద్ధీకరించుకొనవలెను, అబద్ధము, హత్యజేయుట, దుండగము, చౌర్యము, దోపిడి, అపనింద, తప్పులెన్నుట, తిట్టుట, పాపము పగమొదలగువానిని, నిర్మూలించు కొనవలెను. సుఖజీవనము నకు, తమ మనోభీష్టములీడేర్చుకొనుటకు కాక, ప్రజలు తమ కాలమును మానవకోటి శ్రేయోభిష్టులై పరులసహాయార్థమై వ్యయపరచవలెను. ఈరీతి ప్రేమను సమాధానమును లోకము నందు వెల్లడిచేయవలయును".

తన దేశజనుల మూఢ భక్తి.

ఆయన చెప్పినప్రబోధమిదియె, కాని ప్రజలాతని నవ హాసించిరి. మక్కావాసులు దిట్టపడిన విగ్రహారాధికులు, వారి గుడులలో నూరులకొలది విగ్రహములుండెను. వానికనుదినము అర్పణలుఅర్పించుచు పూజించుచుండిరి. అనేకులీవృత్తి ద్వారా బ్రదుకుచుండిరి. అద్వైతమువారికి వెఱ్ఱితనముగా యుండినది. భగవంతుడు బొమ్మయందైనను, నరునియందైనను, యేల అవ తరింపలేడో గ్రహింపలేకపోయిరి. నిరంజయుడగు దేవుడన వారికినచ్చలేదు. అందుచేసి పరిశుద్ధుడగు ప్రవక్తనుజూచి నవ్వుచుండిరి "ఈతడు భగవానులనందఱి నొక్కదేవుని యందుబంధించినాడని" హీనపరచుచుండిరి. ఏలయన, అనేక

మైన దేవుండ్లులేకపోవుట అసాధ్యమగు పనియనియు, మహమ్మదు దేవుఁడొక్కఁడే యనుచుండ, నా దేవుండ్లనందఱినే కీభవింపజేసి ఒక్కనిగా మూర్తీభవింపఁజేయుచున్నాడనియు వారుయూహించుచుండిరి. వారు తన అజ్ఞానపు చేతలు పరిశుద్ధుఁడగు ప్రవక్త కన్వయింపఁజేసి, వానిమూఢత్వమునుగాంచి పకపకనవ్వుచుండిరి. మరణాపుటావలి జీవిత సిద్ధాంతమువారిని భ్రమింపజేసెను. మృతులు పునరజీవితులయ్యెదరనగా వారికి హేళనగాయుండెను. మక్కాలో, ముస్లిములకు శ్రమలధికమైనపుడు, అక్కాలము వరకు క్రైస్తవభూపతిచే పరిపాలింప బడుచుండిన అబిసీనియాలో శ్రీమదీర్చుకొనుటకు, ప్రవక్త తనస్నేహితవర్గమునకు అనుమతియొసఁగను. అందుచేత అధికసంఖ్యాకులగు ముస్లిములు మక్కానువిడచి అబ్బీసీనియాకు పైనమైరి. శ్రమలింతైనను వారిని విడువలేదు వారుఅబీసీనియా రాజునకు తమ ప్రతినిధినంపి శరణుజొచ్చినముస్లిములనుతమకప్పగింపవలసినదిగా వేడుకొనిరి. ఐతే, యీక్రైస్తవరాజు ధర్మప్రియుఁడగు చక్రవర్తి. వెంటనే రాజు, ముస్లిములసమాదానము వినగోరి వారినిరాఁబిలిపెను. వారిరాక మిగుల దుఃఖకరమగు దర్శనము. శ్రీమలకోర్వలేక తమనిలయములను విడచివచ్చినముస్లిములు, రాజువారినిమరల మక్కావారి చేతికిచ్చునేమో యనియుఁ వట్లుచేసిన ద్విగుణీకృతమగుశ్రీమల ననుభవింపవలసి వచ్చుననియు, పంచప్రాణము లరచేతబట్టుకొని రాజునెదుటనిలచిరి. ఈ యూరికిరాబనేమని

రాజు వారినడిగెను. వారిపెద్దలిట్లుత్తర మిచ్చిరి" మహాప్రభూ! మేముమూఢులము మంచిచెడ్డ లారయలేము. మేమువిగ్రహాములను పూజించితిమి. అద్వైతము నెఱుంగకుంటిమి అన్నివిధములగు దుష్టత్వము మాయందుండినది. అజ్ఞాతిక్రమము, దోపిడి హత్య, వ్యభిచారము దోషములుగా భావించలేదు. అప్పుడు దేవుఁడు, మహమ్మదుని మాకు ప్రవక్తగాయుద్భవింపఁజేసెను. ఆయనఒక్క దేవునిని పూజింపనేర్పించెను, దుష్క్రియలనుండి మమ్మును దూరపరచెను, నీతిన్యాయములను మాకు కనపరచెను. ఒకరి నొకరు ప్రేమించునట్లు ప్రోత్సహించెను, పునీతమును, పరిశుద్ధమగు మార్గమున మమ్మును నడిపించెను. అందుచేత, మేముమాస్వగృహములు విడచిపారిపోవువరకు, మా సహోదరులు మమ్మును చెప్పరాని శ్రమలపాల్జేసిరి. వారిచ్చటికి కూడా వచ్చి మమ్మునియ్యమని కోరుచున్నారు. నిత్యుఁడగు దేవుని ప్రార్థించుటయే మా దోషము". రాజునకీప్రత్యుత్తరము సంతృప్తికరముగా నున్నందున మక్కావారికి ముస్లీములనియ్యలేకపోయెను. మక్కావారు మరునాడు రాజసభికులనుమంచి చేసుకొని, ముస్లీములు యేసును దూషించుచుందురనియు, వారిని వెడలగొట్టుడని మరలవేడుకొనిరి. రాజు మరలముస్లీములను పిలువనంపెను. ఏసు, దేవునియొక్క ప్రియమగు సేవకుఁడును ప్రవక్తయునని ఇస్లాము చెప్పుచున్నదనియు, దేవుఁడు ఒక్కఁడే కాని ఏసును దేవునిగా నంగీకరింపమనియు, వారునుడివిరి. అంత

టు రాజసభికులుద్రేకులై, ముస్లిములను శిక్షించ వలసినదని రాజును వేడుకొనిరి. ఏసువిషయము ముస్లీములకెట్టియభిప్రాయమున్నదో, తనకు నట్టి యభిప్రాయమే యున్నందున, వారిని వారివిరోధుల చేతికప్పగింపజాలనని రాజుపలికెను. సభికులు నిరుత్సాహకులైనను బాధలేదనియు, తన రాజ్యాధికారమునకన్న నీశ్వరుని సంతృప్తిపరచుటయే తనకిష్టమగు కార్యమని సభయందుడివెను.

మక్కా యొక్క కష్ట కాలము.

మక్కాలో ప్రవక్తయొక్క శ్రమలు పెచ్చు పెరిగి పోవుచుండెను. ప్రధానులలో నొకఁడైన ముహమ్మదు చిన్నాయన యగు అబూతాలిబు యొక్క భీతిచేత, ముహమ్మదును అత్యధికముగాశిక్షింప వెరచుచుండిన మక్కావారు అబూతాలిబును సమీపించి, తదితర ప్రధానులలో నెవరికొడుకునైనదాను పెంచుకొని ముహమ్మదును వారి పగదీర్చుకొనుట కొసగుమని విన్నవించుకొనగా అబుతాలిబు "ఇది చిత్రమగు మనవి. మీవారిలో నొకని కుఱ్ఱవానికి, నాస్వాస్థ్యమిచ్చివేసి, నాయన్నకొమారుడు హింసింపఁబడి చంపఁబడుటకు మీకియ్యమనుచున్నారా. మృగమైనను తనస్వంతరక్తమునుచంపి, యితరులను ప్రేమించునా". అనెను. ఈ ప్రత్యుత్తరముచేత

నిరుత్సాహకులై ముహమ్మదు, అద్వైతము బోధించకుండునట్లును విగ్రహారాధన తప్పని చెప్పకుండునట్లును చేయవలసిదిగా అబూతాలిబును వేడుకొనిరి. అంతట అబూ తాలిబు, ముహమ్మదును పిలువనంపి, మక్కా ప్రధానుల కోర్కెలీడేర్ప గలవాయని సంబోధించగా ముహమ్మదు "చిన్నాయనా, నీయందు తీరని కృతజ్ఞతాబద్ధుడనై యున్నాను. అట్లయ్యు, నీ కాజ్ఞయైనను, నేను దేవుని నిషేధించలేను. ప్రజల దౌర్జన్యమునకు భీతిల్లితివేని, నన్ను నేను చూచుకొనునట్లు విడిచిపెట్టుము. దేవుడు నాకు చూపని సత్యమును నేను ప్రకటింప వలయును. నా ప్రజల నాశనముచూచుచు నేనూరక కూర్చొనజాలననెను.

శోధించునట్టి బహూకరింపులు.

అటువిమ్మట మక్కావారు, వేడుకొనుటకును, మెత్తని మాటలకును దిగిరి. మక్కాయొక్క శాంతిని భంగము జేయవలదని వేడుటకొరకు ప్రధానిని ముహమ్మను కడకంపిరి. ముహమ్మదు గౌరవముకొరకు ప్రయాస పడుచున్నచో మక్కాలో మిక్కిలి గౌరవనీయునిగా నెన్నుకొనెదమనిరి, ధనాపేక్ష గలవాడైనచో, చందావేసి, మక్కాయందధిక ధనవంతుని జేతుమనిరి. రాజ్యమేలదలంచిన రాజగా నెన్నుకొందుమనిరి; భార్యకావలసియున్న మక్కాలోని స్త్రీలందరిలో కోరినవనిత

నెన్నుకొనవచ్చునసరి. కాని, దేవుఁడొక్కఁడే యనుమాటమాత్రము మరునమనిరి. నాపుడు ప్రవక్త " నాకుడి యెడమలను సూర్యచంద్రులను దాండవింపజేసినను నాసిద్ధాంతమును విడువ ననెను " ఇంతవరకు అద్వైతారాధన నంగీకరించి, ముహమ్మదును వెంబడించినవారు యెనుబదిమైయుండిరి.

బంధీకృతము-బహిష్కారము.

మక్కాయందలి అలజడి పరిసర గ్రామములకు మాదుర్మోగఁగా ప్రజలు విషయమునారయ ముమ్మరముగా వచ్చుచుండిరి. మక్కావారికిది నిరుత్సాహకరముగా యుండెను. కాన, ప్రవక్తను చూడకుండునట్లు వీధులలో జనమూక నాపి వేసిరి. ఇదేసందర్భములో ఆయనను చంపవలయుననికూడా తీర్మానించుకొనిరి. ఈసంగతి గ్రహించి, ఆయన చిన్నాయనయు, బంధువులును, ఆయనతో కలసి, దాపుననున్న లోయలోనికి తమ ప్రాణసంరక్షణార్థము పోయియుండరి.

వారియుపాయములు కుదురనందున ప్రవక్తను, అతని చుట్టములను, ముస్లిములనందరిని, బహిష్కరించుటకు మక్కావారలొక సంఘముగా నేర్పడిరి. ముహమ్మదును తమకిచ్ఛవచ్చిన తెరఁగున జేయుట కాతనిని వారికప్పగించెదమను వరకు, వారికి బట్టలు భోజనపదార్థములు అమ్మనొల్లకుండిరి.

పరస్పర వివాహములు బహిష్కరింపబడెను. ప్రతివిధమగు సంబంధ బాంధవ్యము తెగగొట్టబడెను. ఎడారిలోనే కాగ్రిముగ నుండు పట్టణము మక్కాపట్టణము. నలువది మైళ్ళవరకే పట్టణములులేవు. అందువలన, ప్రవక్తయొక్క బంధువులు, ముస్లిములు, బహిష్కరణానంతర మెన్నియిక్కట్టుల పాలైరో యూహింపజనును. మూడు సంవత్సరములవరకు అన్నపానాదులను వారికేవరొసంగకుండునట్లు గూఢచారులు నియమింపఁడిరి. భోజన సామాగ్రి దెచ్చుకొనుటకు రాత్రులయందనుకూలమగు సమయము కొరకు వారు వేచియుండవలసియుండెను ఆసామాగ్రిత్వరలో అంతరించుచుండెను. కొన్నిదినములవరకు ఆకులలములను దిని బ్రతుకుచుండిరి. ముస్లిములు బక్క చిక్కి తెల్లబారి, దుర్బలులై యుండిరని పరిశుద్ధుడగు ప్రవక్త స్నేహితుడొకఁడు చెప్పుచున్నాడు. దినములుకాదు, వారములుకాదు, మూడుసంవత్సరములవరకు ప్రపంచమునందలి మహాధర్మధాత, అద్వైతమును గూర్చిబోధించి. ఉత్కృష్టాదర్శప్రాయులగునట్లు చేయప్రయత్నించుట వలన పలుతెరంగుల శిక్షింపఁబడెను. మూడు సంవత్సరములైన పిదప, మక్కా ప్రధానుల యొక్క మందమతులగు జనులుకొందఱు బహిష్కార ప్రమాదమునకు ప్రతికూలముగా సంఘర్షనసాగించి పూర్వముతా మొప్పుకొనిన ప్రమాణమును పటాపంచలు గావించిరి. అంతట ప్రవక్తయు తన సహోదరులును యిన్నినాళ్లు దాగుకొని యున్నలోయను

విడచిరి కాని, యీదీర్ఘకాల నిర్బంధనమువలన, తనప్రియ పత్నియు, చిన్నాయనయున చిరకాలమునందే మరణించిరి.

ఆయన తాయిఫ్ ప్రయాణము.

ప్రేమగ్రుడ్డిదట. సుఖదుఃఖములే వైపున నున్నది యునది తెలుఁగదు. ముహమ్మదు మానవులను ప్రేమించువాఁడు. మక్కా పెద్దలాతని, నిరాకరించిరి. దౌర్జన్యముచేసి తన అనుచరులను హింసించిరి, ఆయన కుమారులు చనిపోయినారు; భార్య మరణించినది, చిన్నాయన యగు అబుతాలిబ్ గతించినాఁడు. ఇప్పుడేమి చేయఁగలఁడు? సచ్చిదానందసన్మార్గమున వెంబడించుఁడని ప్రజలను పిలుచుటకాతఁడిపుడు తాయిఫ్‌కు పోవుచున్నాఁడు. తనజీవిత మిత్రుడఁగు జైద్ ఆతనివెంబడించుచున్నాఁడు. తాయిఫ్‌లోని గాలిద్రిమ్మరులు మృగములవలె నాతనిపై బడుచున్నారు. వారుపరిషవాక్కులచేత నాతని మృదువగు హృదయమును గోయుచున్నారు. ఆయన పాదరక్షలు రక్తసిక్తములగుదనుక నాతనిపై రాళ్లురువ్వుచున్నారు, అంధకారమగు వరకాతని తమయూరియావలి యెడారిలోనికి తరిమివేయుచున్నారు. అక్కడ మరణించిన మరణించనిమ్ము, జీవించిన జీవింపనిమ్ము సామాన్యజనులిట్టియెడ సాధారణముగా వర్తించువిధముగా ఆయన వారిని శపించుచున్నాఁడా దూషించుచున్నాఁడా? లే

దుసుమీ? సర్వశక్తునితో యెంతో సేపు ముఖా ముఖిగా మాట్లా డుచున్నాఁడు. ఆయన వెలుగు మనచుట్టు ప్రక్కలనున్నది తానిట్లు ప్రార్థించుచున్నాఁడు. "ఓ ప్రభువా? నేను సత్యము చెప్పుచున్నానని యీ ప్రజలెఱుఁగకున్నారు. వారు తాము చేయునది న్యాయమనితలచి, తప్పుమార్గమున నడచుచున్నారు. కాన వారిపై నాగ్రహపడకుము. వారిని శిక్షింపక వారి కనులను తెరచి, వారుసత్యము నామోదించినట్లుచేయుము. నాబలహీనతనుబట్టియు, నారిత్త కోరికలవలనను' నేనిట్లునిన్ను బ్రతిమాలుకొనుచున్నాను. మానవులదృష్టిలో నేను కించిత్తయిన వాఁడను కరుణాంతరంగుఁడా, అబలులదక్షకా, నీవు నా ప్రభువవు. నన్ను విడనాడకుము. నావిరోధులకైనను, అపరిచితులకైనను, నన్ను యెరగా నప్పగింపకుము. నీకంగీకారమైనచో నేను సురక్షితముగా యున్నాను. చీకటిని వెడలనడచి, సమాధానము నిప్పటికి నెల్లప్పటికి నెలకొల్పునట్టి నీ ముఖప్రసన్నతా ప్రకాశమునందు నేను నేదగొనుచున్నాను. నీకోపము నాపైకి రానియ్యకుము. ౹కిష్టమువచ్చిన తెరఁగున నాకష్టములను సాధించుము. నీయందుగాక, యేలాటి శక్తియైనను, సహాయమైనను కానరాదు."

ఆయన ప్రార్థన మెల్లప్పుడంగీకరింపబడును. అల్లా ఆయనతో మాట్లాడియే యుండెను. ఎట్లన "మధ్యాహ్నమున సూర్యుఁ డంతరిక్షమునందున్నపుడు, రాత్రులయందు క్రుంకిపోయినపుడు, ఓ ముహమ్మదు' నీప్రభువు నిన్నువిడనాడలేదు' నీపైని నిరాశ

కలుగలేదు. నీకుసంతృప్తికలుగునట్లు దేవుడుతనదీవెనలను నీపై క్రుమ్మరించును." ఇది నెరవేరిన విధాన మాత జీవిత చర్యల లో కనబడుచున్నది. మక్కావారి వలన తృణీకరింపబడి, తాయిఫ్‌యొక్క దుండగీడులవలన రాళ్లతో శిక్షించబడి, ముహమ్మదు మదీనానుదర్శించువారివలన నామోదింపబడుచున్నాఁడు.

మదీనాకాతని పలాయనము.

తన సేవయందలి పదిరెండవ సంవత్సరము క్రీ. శ: 22 వ యేట, ప్రస్తుతము మదీనా యనబడు ఏత్రాబుయొక్క డెబ్బది యైదుగురు ప్రతినిధులు, ముహమ్మదు తమయూరి కేగవలసినదని యాహ్వానించిరి. ముహమ్మదు వారి పిలుపు నంగీకరించిపోవ దృఢనిశ్చయము చేసుకొనెను. ఆయన సిద్ధాంతములు యితర ప్రదేశములకు ప్రాకిపోవుచున్న సంగతి మక్కా పౌరులెఱింగి, ఆయననెట్లయిన చంప వలయునని నూతనమగు నుపాయము పన్నిరి, ప్రతిగోత్రమునుండి ఒక్కొక్కని నేర్పాటు చేసి, వారందరు నేకీభవించి రాత్రి కాలమున ఆయనను చంపవలయునని తీర్మానించుకొనిరి. ఇత్తెరంగున, గోత్రములన్నియు నీహత్యయందు జేరునట్లును, ముహమ్మదు వంశస్థులీప్రయత్నము దిక్కరించినను, అశక్తులగు నట్లునేర్పాటుచేసియుండిరి. పరిశుద్ధుఁడగు ప్రవక్త దేవప్రేరితుఁడై, మక్కానువిడచి

అదే రాత్రి తన పడకపై తన అల్లుఁడగు అలీని విడచి కిటికీ నుండి తప్పించుకొని జూను మాసము 622 నాఁడు ఏతాంబు నకు చేరెను. (ఇది ప్రవక్త పట్టణము.) ఇది హెజీరా యన బడిన పలాయనము. ఇప్పటినుండి నూతనయుగము ప్రారంభ మగుచున్నది. ఈ యుగముయొక్క ప్రస్తుత సంవత్సరము 1350. మదీనా వారాతని ప్రబోధము నంతలో యంగీకరించి, అందరు ముస్లీములైరి. వారుఆయనను తమకురాజుగా నేర్పాటుగావించుకొనిరి. ఇత్తెరంగున స్వంతవారి వలన నిషేదింప బడిన రాయి, మదీనా ప్రభుత్వమునకు కిరీటమయ్యెను.

మదీనాయొక్క రాజుగా నెన్నుకొనబడుట.

మదీనాకు రాజైనను, తనపూర్వపు నిరాడంబర జీవితము నుల్లంఘింపక, ప్రజలకు నీతిగరువుటమె యాతని కార్యక్రమమైయుండెను. అద్వైతారాధనకు ప్రజలను బిలచుటయు, యిస్లాము యొక్క నీతి ధర్మములను, సాంఘిక ధర్మములను నేర్పుటయు ఆయనవిధియై యుండెను. పంచప్రార్థనా పఠనము తానే స్వయముగా మసీదులో జరుపుచుండెను. స్వజాతీయుల లోని తగవులను తీర్చుచుండెను. జాతీయ సౌకర్యార్థము తన

కాలమంతయు వినియోగించుచుండెను. విద్యా, వాణిజ్య, పారిశుద్ధ ప్రవృత్తుల నభివృద్ధి పరచుచుండెను. పేదసాదల కష్ట నిష్ఠురముల పరిశీలించుచు, వాని, నిర్మూలింప బ్రయత్నించు చుండెను. పేదలకొఱకే చిన్నపనియైనను జేయుచుండెను ఎన్ని పనులున్నను, ఆట పాటల యందు యువకులతో నేకీ భవించి-భావ్యమగు జాతీయ అన్యోన్యము నుద్భీజము గావించుచుండెను. ఇంటికడ, తనభార్యలకు యింటిపనులయందు తోడ్పడు చుండెను, మధ్య రాత్రియందు, యితరులు నిద్ర గొనుచుండ నాతఁడు, తన పడకవిడచి, సృష్టికర్తను పూజించుట యందెంతో కాలముగడుపుచుండెను. అందువలన కొన్నిమారులాతని కాళ్లుబ్బుచుండెను.

ఆయన సందేశము ఈ దిగువరీతి సంక్షిప్త పరచవచ్చును.

1. ఆయన దేవుఁడొక్కడే యనియు, తక్కినవారు, దూతలైనను, మనుష్యులైనను, ఆయనచే సృష్టింప బడినవారనియెను. మనుష్య రూపమందైనను, విగ్రహముల యందైన ఆయన అవతరింపగలఁడనియు ఆయనద్వారా సంతానము లుగుచున్నదనియు, లేక ఆయన ఒకవ్యక్తికి జన్మించిన వాఁడనియు తలంచుట, ఆయనను హీన పరచుటయై యున్నదనియు,

ఆయన మాత్రమే జీవములు పోయగలఁడు, తీయగలఁడనియు, సంస్కార కర్తలు, ప్రవక్తలు ఆయన యొక్క సేవకులనియు, వారిలో నెవరికి దేవ శక్తి లేదనియు, ప్రజలందరు అయననే ప్రార్థించ వలయుననియు, ఆయనయందే తమ విశ్వాసముంచ వలయుననియు ప్రబోధించెను.

మానవ జన్మయందలి యుద్దేశ్యము.

2. సాంఘిక, వైధిక, ఆత్మీయాది ప్రవృత్తుల నభివృద్ధి చేసుకొనుటకు దేవుడు మానవుని జన్మింప జేసినాఁడనియు, నిట్టి యుద్ధేశము పరిపూర్ణమగుటకు, నా నా జాతుల యందు ప్రవక్తలను లేపుచున్నాఁడని బోధించెను. ప్రవక్త లొక్కజాతి యందే కలరనుట సరి కాదనిచెప్పెను. ఏలయన, అట్లుతలంచిన చో. దేవు డన్యా యస్తుడని తేలు చున్నది. ప్రతి ప్రవక్త సత్యవర్తనుఁడని నిరూపించెను.

3. కాలమున కనుగుణ్యాము గా, దేవవాక్కు ప్రతి యుగమునందు ప్రత్యక్షమయ్యెననియు, నీకాలమునకు తా నేర్పాటు చేయ బడెననియు దెలిపెను. అక్కారణాము చేత ఖురాను పూర్వము మానవులకొసఁగ బడిననానికన్న సక్రమ మైన ధర్మశాస్త్రమనియు, మానవులు దానినంగీకరింప వలయు ననియు చెప్పెను.

శాశ్వత మగు వాక్యము.

4. భగవంతుండు, తానుజీవించియున్న వాడనియు ప్రేమ కలవాడనియు తెలుపుటకు తన సేవకులతో నెల్లయెడల మాట్లాడుచున్నాండనియు ఆయన నారాధించినవారలు దానియందలి రహస్యమును గ్రహింప గలరనియు గదపెను.

సమాధాన కరమగు జీవితము.

5. వివిధ మతభేదములున్నను, ప్రజలు సమాధానముగా నుండి, మతవిషయములయం దొకరితో నొకరు తగవులాడరాదని బోధించెను. సత్యమెవరికడనైన గలదేని, యతండు తగవులాడ బనిలేదు కాని, అసత్యము నితరుల కందియ్యవలయును, అంతట నది ప్రజలను వశీకరించును. అందుచేసి, క్రైస్తవులుకూడా తమ మసీదులో ఆరాధించుట కిచ్చగించెను. ఇది గభీరమగు నాతని హృదయ యౌదార్యము. ఈయిరువది యవశతాబ్దము నందైన నిట్టి ఘనకార్యము చూడలేము.

ఆత్మీయబౌతిక అంతర్బాంధవ్యము.

6. ఆత్మీయము, బౌతికమని మానవ జీవితమునందు రెండు విభాగములు కలవు. వానిని వేరుపరచ నలవికానంత

దట్టముగా నొకనియందొకటి బంధింప బడియుండి, ఒకదాని క్రియ లింకొకదానిపై ప్రతిబింబించు చుండునని నిరూఢ పర చెను. ఆత్మశుద్ధిలేని మతాచారము లెన్నియున్న నేమిలేదనియు, జడప్రకృతి అన్యోన్యములేక మనోభావము కుదుటబడదనియు చెప్పజొచ్చెను. మానవుడన్నివిధముల పరిపూర్ణుఁడు కావలయు నన్న యీరెండుప్రవృత్తులను పరిగణించుట సమంజసము.

నీతి.

7. నీతి విషయములో, మానవులందరు పరిశుద్ధముగను, అకళంకముగను జన్మించియున్నారని, తదుపరి కానవచ్చు చెడు గుణములన్నియు, అక్రమ విద్యచేతనూ లేక, పెంచుటయందలి లోటుపాటుల చేతనో కలుగుచున్నవని తెలిపెను. అందుచేత, ఆయన యెల్లప్పుడు, ప్రౌఢవిద్య, సరియైన క్రమశిక్షను గూర్చి వ్యవహరించుచుండెడు వాఁడు.

ఆత్మశుద్ధి.

8. తనయందును, అఖిలభూతములందు సరియగు మా ర్పుకలుగుటయే మంచినీతి ధర్మములయొక్క యుద్దేశమనుచుం డెను. ఏవిషయమైనను ఒకవైపుననేచూచెడువాడు కాడు. అన్ని

దిశలయందు దిలకించుచుండెను. పశ్చాత్తాపము, మమకారము అన్ని సమయములయందవసరమను మాటనాయన యంగీకరింపడు. ఎవఁడైన నింకొకనిచే బాధి పబడిన, బాధించువాని గుణము నెట్లుబాగుపరచ వలయునా యని తలంచ వలయుననుచుండెను. వాఁడు గౌరవనీయుఁడయ్యేనేని, తరుణమిచ్చినచో భావి కాలమున నాతఁడు తన గుణమును చక్క బెట్టుకొన గలఁడు. ఇటువంటి వాఁడు పశ్చాత్తాప మునకు, దయకును పాత్రుఁడనుచుండెను. అట్లుగాక నీయొక్క క్షమాపణము, నీపట్లదౌర్బల్య సూచకమనియు లేక భీతచిత్త చిహ్నమనియుతలంచి తనదుర్మార్గమున నెక్కుడు సాహసముపహించినచో తీక్ష్ణమగు చర్యలు వానిపై జరుపుట ధర్మములేకున్న నిన్నేగాక, యితరుల సహిత మాతఁడు బాధింప గలఁడు, వాని దుష్క్రియల పరిమాణము ప్రతికారమాత్రని శిక్షించవలయును, కాకున్న, నిరవంద్యులును, పేదలును అకారణముగా బాధింపబడెదరు.

యుద్ధముల యెడల నాతనిబోధ.

9. పగసాధించు యుద్ధములు చేయరాదని చెప్పెను. యుద్ధము ప్రాణరక్షణార్థమేర్పరుపబడినది, అట్లయ్యు, శత్రువులు, పశ్చాత్తాపమునంది, సందిజరుప నిశ్చయించుకొనిన మీరు వెంటనే సమాధానపడవలయుననెను.

10. మానవుని ఆత్మ శాశ్వతమైనదిగా సృష్టింపబడినం దున, శారీర మరణముతో, ఆత్మకు మరణము లేదని తెలిపెను, వివిధపదార్థములలో సమ్మిళితముకాక, నభివృద్ధిపొందుచు పెం పొందుచుండును, ఇవ్విధముగా, పాపులు, దురాత్ములుకూడా, శుద్ధీకరణశిక్ష ననుభవించి వారిపాపేచ్ఛలు పోయినపిదప, అల్లాయొక్క శాశ్వతకృప ననుభవించి అక్షయ మార్గమునం దడుగిడగలరు.

మక్కావారుల దుండగము.

తనసిద్ధాంతములను మదీనాలో ప్రబలజేయుటకు సదు పాయము లేర్పడినవనియు, అనేకులాతని నంగీకరించిరనియు మక్కావారు గ్రహించి ఆయనపై నెన్నియో దోపిడీలను గా ంచిరి, కాని ప్రతిప్రయత్నము విచ్ఛిన్నమయ్యెను. ఈ సంద మునందుకూడా ఆయన వారికన్న నధికుడను మాటతేట య్యెను. వారు ముస్లీములకన్న ముప్పాలు అధికులైనను, ధికసంఖ్యాకులు వారిపక్షమునయున్నను, వారుపటుతరమగు రేర్పాటుల చేసుకొనియున్నను, వారల్లప్పుడపజయము నందు చుండిరి. ఇదిచిత్రమైన సంగతి. ముస్లీములు విజయముగాం చగా మక్కావారు మిగుల నిరుత్సాహ పడుచుండిరి. కొన్ని మారులుముస్లీములు అటకపరుపబడిరిగాని వాస్తవముగానది

అపజయముకాక తుదకు శత్రువులపట్ల భయంకరమగు నపజయ మగుచుండెను.

శత్రువుల ప్రతిదాడియు ప్రత్యక్షమగు ప్రాయశ్చిత్త మున నపజయ మగుచుండెను. వీనియందులి ప్రాముఖ్యమగు విజయము, తాన రేబియాకు రాజగుటయే. మరొక విషయమే మన, యుద్ధసమయాన నిరూపించగల నీతిక్రియలు తనజీవితము నందలి సంఘర్షణములయందు చూపగలిగెను దీనిద్వారా నాతని నీతిన్యాయ పరిపాలన స్థిరీకరింపబడెను. ఈసంఘర్షణలవలన, తనఅనుసరుల యందెట్టి ఆత్మత్యాగము భయభక్తికలుగజేసెనో ప్రపంచము గుర్తెఱిగెను.

మచ్చునకు, బదర్, ఒహద్, హూనేయిన్,

యుద్ధముల నీక్రింద వర్ణించుచున్నాము.

పరిశుద్ధుడగు ప్రవక్త, సంఘసంస్కరణ కొడంబడి, యూదులు క్రైస్తవులు దేవదృష్టియందు న్యాయబద్ధులై జీవించునట్లును, ఉభయులు మదీనాను సంరక్షించుటయందేకీభవించునట్లు, వారికిసరిసమాన హక్కులనొసంగి వారికొక నిబంధననొసంగెను. ఇప్పటినుండి ఆయన దేవప్రవక్త, దేవాజ్ఞానుసారముగ నాతడు మదీనాయందును, పరిసరములయందును గల

ముస్లీము, యూదా, క్రైస్తవుల జన్మహక్కుల సంరక్షణకర్త. ఆయన దేవప్రవక్తయగాక రాజ్యాంగనమునకు ప్రధానామాత్యుఁడు. ముహమ్మదుప్రవక్తగా పరిగణింపఁబడుటకు యూదులియ్యకొనకున్నారు. మక్కాయొక్క ఖురేషీయులతో వారు సంధిచేసుకొని, పరిశుద్ధుడగు ప్రవక్త మదీనాలో ఒకసంవత్సరముండు నప్పటికి ఒకవేయికన్న నెక్కుడు మక్కావారలు, అజ్ఞానులకు తండ్రియనబడు, అబూజహీల్ ఆధిపత్యముక్రింద ఆయన ప్రదేశముపై దాడివెడలి బదర్ కు సమీపమున మున్నూరుగురు ముస్లిములతో సంఘర్షించిరి. మున్నూరుగురగు విశ్వాసులు వేయిమందిని జయించిరి అబూజహీల్ యుద్ధములో చంపబడెను, అతని యనుచరులలో కొందరు చంపబడిరి కొందరు చెఱపట్టబడిరి.

మక్కా నుండి వెడలిపోయిన మూడు సంవత్సరముల పిదప మక్కానుండి మూడువేల శత్రుబలము మదీనాపైకి వెడలిరి. మదీనానుండి మక్కాకు రెండువందల మైళ్లదూరమైనను విజయమునందెదరను సంపూర్ణ నమ్మకముండుటచే, శత్రువులు మదీనా సరిహద్దుల పరాక్రమించిరి. మదీనానుండి యెనిమిది మైళ్లదూరమందున్న ఒహూదునకు, ప్రవక్త వేయిమందితో వారి నెదుర్కొన బోయెను ఆయన శిబిరములలో నొక శిబిరము వారు, ఆయన నియమములను గ్రహింపకపోవుటచే, పరిపూర్ణవిజయ మపజయముగా మారిపోయినది, ముస్లిములే

యొడలదిగ్విజయముగాంచుచుండినను, యీచిన్న పొరబాటుచేత శత్రువులు వారిపైదారుణముగ యుద్ధము జేయుచుండిరి. అందుకై జేసి ఒకమారు ముస్లిములు చాలాదూరము తరుమబడిరి. మహమ్మదొక్కడు మాత్రము శత్రువుల మధ్యచిక్కుబడెను. ఈసందర్భమున, తనవారు పారిపోయినను, మహమ్మదుమాత్ర మొక్కయడుగైన వెనుకదీయలేదు. ముస్లిములీదృఢనిశ్చయుత నెఱింగి. ఆయనకుతోడ్పడ ప్రబలప్రయత్నముజేసి పదునలువు లురు మాత్రము శత్రుభళము భేదించుకొని యాతనికడకేగఁ గలిగిరి. ఇంతలో ప్రవక్తరాతిదెబ్బతగిలిస్మృతిదప్పి నేలగూలెను ఆయనను కాపాడ ప్రయత్నించుచున్న ముస్లీముల శవములాత నిపై మున్మురముగా కూలెను. ఆయన హతసాక్షియయ్యెనని ప్రజలు తలచుచుండిరి. ఈవార్తవిని, తనశాత్రవులొక్కపెట్టున నిరాసజెందిన వలపుకాండ్రవలె తమ ఆయుధములను నేలవైచి యేడ్చుచుండిరి. ఈవదంతి నెఱుగని ముస్లిము యోధుఁడొకడు, మార్గమున బోవుచు నిరాశాకారణ మెఱుఁగగోరెను, ప్రవక్త చనిపోయెనను వార్తదెలిసి, దారుణయుద్ధమునకదియె యదనయని వారి ప్రియనాయకునివెంట చనిపోయెదమనియు వాఁడుడివెను. అంతట కరవాలముచేబూని శత్రువులపైలంఘించెను కాని చనిపోయెను. అతనిదేహమున డెబ్బది గాయములు కానవచ్చెను.

పరిశుద్ధుఁడగు ప్రవక్త, శవములక్రింద్రబడి జీవములతో

యుంటబయల్పడెను. ఈవార్త కార్చిచ్చువలె ప్రభలగా, ముస్లి
ము యోధులు పునరుజ్జీవముగలిగి, శత్రులను ధ్వంసము జేసిరి.
ఒకముస్లిము యోధుడు తనబాంధవునొకని వెదకుచు, నాతడు
దెబ్బలుతిని కొనయూపిరితోనున్నట్లు కనుగొనెను. గాయముల
తో పడియున్నవాడాతని మిత్రునిజూచి, ప్రవక్తక్షేమవార్తనారసి.
ప్రజ్వలిత ముఖారవిందముగలవాడై "సంతోషముతోనేని
ప్పుడు చనిపోయెద" ననియెను. తనయూపిరి విడచుచు, తన
చుట్టములతోనిట్లు చెప్పదొడగెను, "దేవప్రవక్తయగు ము
హమ్మదు మనమధ్యనున్నాడు. ఈవిషయము దేవునికి మనము
ఉత్తరవాదుత్వమును గలిగియున్నాము. ఈదైవతత్వమును
సమర్థించుట మీపని. మీవ్యక్తి ధర్మమును నిర్వర్తించుట
మీపని" ఈవిధముగా ముస్లిములు ప్రవక్తను విశ్వసించుచుం
డిరి. ముస్లిమువనిత లేమి పురుషులకన్న తీసిపోలేదు. ప్రవక్త
చనిపోయినాడనువార్త మదీనాకుచేరినప్పుడు, మదీనావారందరు
నగరమువిడచి దుఃఖితహృదయులై యుద్ధరంగమున ప్రవేశిం
చిరి. సజీవుడగు ప్రవక్తనుగలిగి యుద్ధరంగమునుండి మరలి
వచ్చుచుండిన ముస్లిము సిబ్బందివీరికి కనబడెను. ఒకవనితప్రవక్త
యెట్లున్నాడని యోధులలో నొకనినడిగెను, ప్రవక్త క్షేమము
గానున్నాడని తెలిసియు "అమ్మా. మీతండ్రిచనిపోయినా"
డనెను. "నాతండ్రి సంగతిగాదుకాని, ప్రవక్త యెట్లున్నాడని,
కంగారుతోనడిగెను. మరల నాతడు. నాయమహృదయాందో

ళనము నిర్మూలింపజేయక "సోదరీ నీయిరువురు సోదరులు మర ణించి" నారనెను. నాయమచరబురలాడి నా సోదరులగతి నేన డుగుటలేదు పరిశుద్ధుడగు ప్రవక్తయెట్లున్న సంగతి మాత్రము చెప్పెదవా లేదా యనెను. ప్రవక్త క్షేమముగా యున్నాడని తెలిసికొని "దేవునికి స్తోత్రములు దేవప్రవక్త జీవించియున్న లోకమంతయు జీవించుచున్నది. ఇతరులతో నాకుబనిలేదు అనెను. ప్రజలపట్ల ప్రవక్త పరిపూర్ణపరిశుద్ధమగు మూర్తిభవమును, నిజమగు బాంధవ్యమును లేనిపక్షమున ప్రవక్తపైజనులకింతటి, నిష్కళంకమగు భక్తియుసంబంధము ఏలాగునకలుగగలవు?

హొనెయను యుద్ధము ప్రోక్తయాజ్ఞ.

హొనెయను స్థలమున యిరువైపుల విలుకాండ్రచే నావరింపబడిన పర్వతమార్గమున నొకమూరు ముస్లిమయోధులుపోవసందర్భించెను. అంబులను వేయుచున్న శత్రుల యునికిపట్టు ముస్లిములెరుగకుండిరి. ఈయాకస్మికమగు సంఘర్షణమువలన ముస్లిములగుఱ్ఱములు, ఒంటెలు, బెదిరిపోవుటచేత స్వారిచేయువారు సమర్థింపలేకపోయిరి. పదియూరుగురితో ప్రవక్తనాలుగు వేలవిలుకాండ్రమధ్య చిక్కుబడెను. తక్కినముస్లిమయోధులు పరాజితులైరి. ప్రవక్త నిర్భీతుడై శత్రువులపైకి గుఱ్ఱమును నడిపించెను. ఇదికాంచి, తనకొలది మిత్రులు తమ గుఱ్ఱములను

దిగి, ప్రవక్త గుఱ్ఱపు కళ్లెమును పట్టుకొని, భీతచిత్తులై యిట్లుడి
విరి " శత్రువులు జయశీలురై పైకివచ్చుచున్నారు, ముస్లిము
దళము హతమైనది, యిస్లాము మతసంరక్షణ మీసుఖసౌఖ్య
ములనపై నాధారపడి యున్నది, అనుగ్రహ ముంచి, చెదరిన
ముస్లిములు యేకమగునట్లు నీవు వెనుకకురమ్ము " నాపుడు
ప్రవక్త " నా గుఱ్ఱముకళ్లెమును విడచిపెట్టుము, నేను దేవప్రవ
క్తను, అబద్ధికుడనుగాను నన్ను హానిజేయగలవాడు చేయ
నిమ్ము " అనిపలికి తనతో మిగిలియున్న పదియారుగురు సహ
చరులతో శత్రువులపైకదిసెను. మానవహస్తమాతనికి హాని
చేయులేదు. అంతట ప్రవక్త తనయను చరులలో నొకని నిట్లు
ప్రకటించుమని యాజ్ఞనిచ్చెను "ఓ, మదీనావారలారా, దేవ
ప్రవక్త మిమ్ముమపిలుచుచున్నాడు" పరిశుద్ధుడగు ప్రవక్తయొక్క
స్నేహితుడిట్లు యుద్ధమునుగూర్చి వర్ణించుచున్నాడు. మా ఒం
టెలు గుఱ్ఱములు అత్యధికముగా భయపడి యుద్ధరంగమునుండి
రిపోవుచుండెను, వానిని ఆపి వెనుకకు మరల్చుట సాధ్యపడ
దు. ఈపిలుపువిసినప్పుడు వారుమృతులైనట్లును దేవుడేవారిని
లచుచున్నట్లుగా నుండెను వెనుకకుపోవుటకు కొంతశకించితిని.
నాఒంటెను మరల్ప ప్రయత్నించితిగాని వీలుపడలేదు. దేవుని
ప్రవక్తమమ్మును పిలచుచున్నాడను శబ్దమునాకర్ణరంధ్రములలో
ప్రతిధ్వనించుచుండెను. నాఒంటెనన్ను యుద్ధరంగమునుండికొం
పోవుచున్నదని గ్రహించినప్పుడు, కత్తిదూసి ఒంటెనుచంపి పి

చ్చినవానివలె ఆశోద్వము వచ్చిన వైపునకుపరుగెత్తితిని.” యోధులందరికీయనుభవమే కలిగినదని యాతడు వ్రాయుచున్నాడు. తిమ ఒంటెలను మరల్పగలవారు, మరల్చుచు, మరల్పలేనివారు వానినివిడచి ప్రవక్త వైపునకు పరుగిడిరి. దిగలేనివాడు తనగుఱ్ఱమునో ఒంటెనో నరికి, తన నాయకుని వైపు పరుగిడెను. ఇస్లామేలు బూరధ్వనివిని సమాధులనుండి మృతులు లేచు తెరగున. కొలది నిముషములలో నాతనినందరు ఆవరించిరి. ఇవ్విధముగా హొనెయను యుద్ధమున, అధమసంఖ్యాకులగు ముస్లిములు విజయముగాంచిరి.

ఆయన ధర్మ చట్టము.

ముస్లిములు తమ ప్రాణసంరక్షణార్థమే తప్ప, తామె మొదట యుద్ధముచేయరాదని ఆయన తెలిపెను. స్త్రీలను, పిల్లలను, మతబోధకులను, వృద్ధులను యుద్ధముచేయజాలనివారిని, యుద్ధరంగమున చంపవలదని ప్రోత్సహించెను. తమ ఆయుధములను క్రిందనేయువారిని చంపవలదనెను. చెట్లునరుకుటయు, ఇండ్లుకూలగొట్టుటయు, పట్టణములు, లోయలునాశనముచేయుటయు తగనిపనులనియు, ఎవడేని యట్లుచేసెనని తానువినినచో, వానిపై నాతడాగ్రహించుననియు దెలిపెను.

మక్కాపౌరులపట్ల ఆయనకు గలదయ.

ఆయనమక్కాను జయించి, దానికిరాజైనవెంటనే, ప్రజలు తమకెట్టియిక్కట్టు లాతనివలన చేకూరునోయని భీతిల్లుచుండిరి. ముస్లిములహింసలను కనులారచూడకపోయినను, వినియున్నవారగుటవలన, మదీనాపురవాస్తవ్యులు అమితాగ్రహపూర్ణులైరి. కాని, ఆయనమక్కాపురమున ప్రవేశించిన పిదప ప్రజలందరినిజేరబిలచి "ఓ ప్రజలారా, నాకు మీరొనర్చిన దుష్కృత్యములనెల్ల నేడుమన్నించుచున్నాను. మీకు ప్రతిశిక్ష విధింపక విడచిపెట్టుచున్నాను" అనియెను. ఆయన యుద్ధము చేసి, రాజుగా నెన్నుకొనబడకపోయినచో, నకళంకమగు మానవస్వరూపమును వహించియుండడు, యుద్ధానంతరము చూపవలసినటువంటి ధర్మమును చూపలేకపోయెడివాడు.

ఆయనయొక్క ఆంతరంగికస్వరూపము?

యుద్ధములవలన, ఆయన హృదాంతరాళమున నిబిడీకృతమైయున్న, నీతిధర్మములు, సమాధానాకాంక్ష, క్షమాపణము; ప్రేమమొదలగు సులక్షణములు బహిర్గతములైనవి. ఏలయన, దయజూపుటకు శక్తిగలవానినేవాస్తవముగా దయార్ద్రహృదయుడనవలె; ధనికుడై, తనవిత్తమునుత్తమరీతి వ్యయపరచువానినే

ధార్మికుఁడనవలె. తనశత్రువులపై నాతనికి దేవుడువిజయము నొసగినాఁడు. ఆయనయు దానికనుగుణ్యముగా ప్రజలనుక్షమించినాఁడు. ముహమ్మదుని రాడంబర జీవితమునుబట్టియు, తనకుగలిగినకలిమిని, నిరుపేదలకు పంచిపెట్టుటనుబట్టియు, దేవుఁడాతనికి రాజ్యాధికారము నొసగినాఁడు.

ఆయనయొక్క అంతిమ హెచ్చరికలు.

క్రీ.శ. ఆ630 వ, సంవత్సరమందు, తానరువదియేండ్ల వాఁడైనప్పుడు, పరిశుద్ధుఁడగు ప్రవక్త రెండువేలమందిముస్లిములనుసేనగాఁగొని, సిరియా దేశమునుండి దండెత్తి వచ్చుచున్నటువంటి క్రైస్తవులనెదుర్కొనుటకు టాబుక్ అను ప్రదేశమునకు బయలుదేరియుండెను. కాని యుద్ధముమాత్రము జరుగలేదు. ఆయన మదీనాకు మరలివచ్చినపిదప, అరబ్బియులు గుంపులు గుంపులుగా ఆయనకడకేగి, ఆయననుగౌరవించి, అంగీకరించుచు, తమకు తెలివితేటలను గరపునదిగా వేడుకొనిరి. ఈమరుసటి రెండుసంవత్సరములు, అనగా క్రీ.శ. ఆ631, ఆ 632 సంవత్సరము లిట్టి బహూకరింపులలోనే గడచిపోయినవి. మఃప్రాతిక ముఃప్వీస మాతనిపనియిప్పటికి పరిపూర్ణమైనది. ఖురానుగ్రంథమీవిషయము తేటగా ప్రకటించుచున్నది. ఆయనకీసంగతి తెలిసియే యున్నది. జూర్ కాడానెల 25 వ తారీకునకు (సరియైన

ఫెబ్రివరి 23 వ తేది, ఆ 632 వ సంవత్సరమున) ప్రవక్త అసంఖ్యాకులగు ముస్లిములతో మదీనానువిడచిపోవుచున్నాడు. తాను మక్కాలోప్రవేశించి, పుణ్యక్షేత్రయాత్ర కనుగుణ్యమగు ధర్మచట్టములను నివర్తి చేయుకపూర్వమే, ప్రవక్త, ప్రజలనందరి నొకచోజేరగూర్చి, యీదిగువరీతి ప్రసంగించుచున్నాడు. ఆ మాటలు నేటికి ముస్లిముల హృదయక్షేత్రములయందు నూతన మొలకలెత్తుచున్నవి. "ప్రజలారా, నేజెప్పునదాలకించుడి. మీతో మరొకయేడు నేనుందునో లేదో నాకు తెలియదు. దినములలో, ఈదినమెట్లుపునీతమైనదో, అట్లే మీజీవితములు, మీ ధనధాన్యాదులు, మీరు దేవునిసముఖమున, నగుపడువరకు మీ స్వాస్థ్యములును పునీతములునైయున్నవి. మీరు ప్రభువునెదుట నిలచుకాలమున్నదనియు, ప్రభువు మీరుచేసిన ప్రతిచిన్నకార్యమునుగూర్చి లెక్కయడుగుననియు మరువకండి. మీకు మీ భార్యలపైనధికారముకలదు. మీభార్యలకు మీపై నధికారము లదు మీభార్యలయెడల కరుణాంతరంగులైయుండుడి. దేవుని గ్రాచీద్వారామీరువారిని స్వీకరించియున్నారు. దేవునియానతి చొప్పున వారిదేహములను మీరు స్వాదీన పరచుకొనియున్నారు"

"మీబానిసలవిషయమొక మాట చెప్పుచున్నాను. మీరేమితినెదరో అట్టిభోజనమునే వారికిడుడి; అట్టివస్త్రములనే వారి ధరింపనిడుడి. మీరు క్షమింపలేనిపాపము వారుచేసిన

యెడల వారిని వెడలగొట్టుడి. వారు దేవునిసేవకులగుటవలన, వారిని కష్టపెట్టదగదు."

" మానవులారా, నామాటలాలకించి, విషయములను చక్కగా గ్రహించుడి. ముస్లీములందఱు అన్నదమ్ములనుమాట గట్టిగా నెఱుగుడి. మీరందఱొక్కటే సోదరత్వమున బంధింపబడినవారు. చట్టము ప్రకారమొకనికి స్వాస్థ్యమైన దేదైనను, వాని యిష్టపూర్వకముగా నొసగినతప్ప, నింకొకనిభుక్తము కాజాలదు· అన్యాయము చేయకుండునట్లు జాగ్రతపడుడి.

" ఇప్పుడిచ్చట నున్నవారు, లేనివారికీ విషయములను జెప్పవలయును. సాక్షాత్కారముగా వినినవానికన్న, నితరులు చెప్పగావినినవాడు విషయములను జ్ఞాపకముంచుకొనగలఁడు"

— అమీర్ అలీ.

హాజ్జతుల్ ఇస్లాము అనునదొక పుణ్యక్షేత్రయా దీనికి సందేశయాత్రయని యర్థము' దీనినే హాజ్జతుల్ బాల ని చెప్పుదురు.

" ప్రజలు జాగ్రత పడుటకును, దేవుడొక్కడే యని జ్ఞానముగలవారు జ్ఞాపకముంచుకొనుటకును, నిది సకలమానవకోటికి సందేశమై యున్నది" (పరిశుద్ధమగు ఖురాను 14వ· అద్యాయము, కడపటి వచనము.

రబ్బియల్ అవ్వల్ యొక్క 12వ. దినము (జూను 8వ. తేది, క్రీ.శ. 632 వ సంవత్సరము) సోమవారమునాడు, మధ్యాహ్నము ఆయన మదీనాకు మరలివచ్చుచున్నాఁడు అప్పుడు, మానవదేహ పంజరమున నియమితప్రకారము నిలచియుండిన దేవుని వెలుగు, దానినివిడచి, అమృతపదవి నలంకరించుచున్నది. ఆయన దివమందెనుగాని ప్రజలకొఱకు, నూతనమును, పరిపూర్ణమునగు పరిశుద్ధ ఖురానునబడిన సమాదాన కరమగు మతమునుకూడా విడచి వెళ్లెను.

రెండవ అధ్యాయము.

తక్కిన ప్రవక్తలకన్న నుత్తమఁడనుటకు, యిస్లాము మతప్రవక్తయైన ముహమ్మదు యందుగల నుత్కృష్టా దర్శములు.

1. ప్రపంచమంతటికి ప్రవక్త.

ముహమ్మదు ప్రపంచమంతటికొఱకు ప్రవక్తగానుద్భవించెను. తక్కినవారు, తమతమ ప్రత్యేక మతముల కొఱకే జన్మించియుండిరి.

2. పరిపూర్ణమగు మతము.

సంపూర్ణమును, అనుదినజీవితమునకనుకూలమును, గ్రాహ్యమును, ఎల్లప్పుడుండునదియునగు ధర్మశాస్త్రమాతని కొస

గబడెను. తక్కినపత్రికల మతనిబంధనలు ఆయా కాలములకు మాత్రమనుకూలమై, సర్వప్రపంచమునకు సమ్మతమైనవి కాను యున్నవి.

3. బహిర్గతమైన గ్రంథము. పరిపూర్ణమగు వేదము

మానవప్రవృత్తుల కనుగుణ్యమును నీతిధర్మసంయుక్తము నగు గ్రంథమానవునికి మాత్రమే యొసంగబడినది. ఇస్లాముమతము నిరసించువారుకూడా దీనియొక్క యకళంకితమునుగూర్చి కొనియాడుచున్నారు. మచ్చునకొక యుదాహరణమువ్రాయుచున్నాను. క్రైస్తవగ్రంథకర్తయగు సర్ విల్లియంమ్యూర్ యిట్లనుచున్నాడు "పన్నెండు శతాబ్దములు పర లిపిసమ్మిళితము కాక, పరిశుభ్రముగానున్న గ్రంథము ప్రపంచమునందు యింకొకటి లేదనుకొనుచున్నాను."

4. ఉద్రేకపూరితులగు సంస్కారకర్తలు.

ఇస్లామనబడునట్టి, ముహమ్మదు ప్రవక్త యొక్క మతమునకు మాత్రము దేవుడు, ప్రతియుగాదియందు, సంస్కారకర్తనుద్భవింపజేతుననియు, నట్టిప్రవక్త పరిశుద్ధమగు ఖురాక

యొక్క నిజస్వరూపమును ప్రజలకు వెల్లడిచేయుననియు సెలవిచ్చియున్నాడు. ఇతర మతప్రచారకులిట్టి వాగ్దత్తము వారికిని గలదనిచెప్పలేరు.

5. ఈనూతన గ్రంథముయొక్క సజీవముగుభాష.

సజీవమగు భాషయగు నరబ్బీ భాషలో వ్రాయబడిన గ్రంథమొసంగబడిన ప్రవక్త ముహమ్మదుతప్ప వేరెవరుగాదు తక్కిన ప్రవక్తల గ్రంథముల భాషలన్నియు మృతమై వాడుకలో లేవు.

6. సజీవుండగు దేవుండు.

పూర్వకాలము ప్రజలతో మాట్లాడిన విధముగా నేడు గాడా దేవుండుతనవారితో మాట్లాడుచున్నటువంటి దేవునిని చూపినప్రవక్త యీయనయే, తక్కిన ప్రవక్తల అనుసరులు, దేవుడిప్పుడు ప్రజలతో మాట్లాడడని తలంచుచున్నారు.

7. మతగురువులు.

సాధారణముగా, పూజారులను మత గురువులను దైవములుగా పరిగణించు నభిప్రాయమును భిన్నపరచి నిజమగు గురువుకుండవలసిన లక్షణములను ఆయన కనపరచినాడు, అం

తియొకాక, వర్ణభేదములను, జాతిభేదములను నిర్మూలించి, మతాచారములయందు జరుగు వ్యర్థమగు వ్యయములను ఖండించి వేసెను.

8. విద్యా విషయము.

స్త్రీపురుషులకు, సామాన్యవిద్యయేగాక, తదితరశాస్త్ర సమ్మతమగువిద్యల నొసగుటయందితని దీసిపోయినమానవుడింకొకడు లేడు.

9. కార్మిక, వ్యాపార సమస్య.

ధనికులగు ముస్లిము పెట్టుబడి దారుల వలన నూటికి రెండున్నర వంతున ధనము బలవంతముగ సేకరించి, పేదసాదలకు పంచిపెట్టుచుండెను. ఈ ధర్మమునకు జకత్ అనిపేరు. ఈ విధముగా రషియాదేశములో భయంకరమగు వైషమ్యమునకు కారణభూతమగు బోల్షెవిజమును ప్రచారమునకు అరేబియాలో చోటులేకుండ జేసెను. ఈ విధముగా మత గురువులందరిలో తడగ్రగణ్యుడగు చున్నాడు,

10. స్త్రీల హక్కులను సేకరించిన నిపుణుడు.

స్త్రీల హక్కులను, వారిగౌరవమును, స్థిరీకరించిన పురు

పో త్తముఁడీతఁడు. తల్లిపాదములకడ స్వర్గముకలదనియు, పురుషులకువలె స్త్రీలకు సర్వహక్కులు గలవనియు, నీతనిద్వారా, ప్రపంచము ప్రిప్రిథమమున గ్రిహించినది.

11. బానిసత్వము.

బానిసలకు స్వేచ్ఛనొసగ సమకట్టినవాడు యీాయనకు ప్వయుంకొకప్రివక్తకానరాఁడు ముస్లీమ: మతము నవలంబి.ప ని ప్రిపంచమంతయు, బానిసత్వపు బంధనలదగుల్కొని యున్న నాడు, ముస్లీములగు బానిసలు హిందూదేశము నేలుచుండిరి.

12. ఔదార్యమగు నాతనిమనస్సు.

తన్నుహింసించుచున్న విరోధులయెడల నిసుమంతసీర్షమైన, పగయైననుజూపక, వారి యెడల నెంతయూనుదార భావముగనపరచెను. ఆయనవారియొక్క సుఖజీవనముకొఱకు దేవునికిప్రార్థించుటయే, యింతటికి దార్కాణము. గొప్పప్రివక్తలని పేరుపొందిననోవా, మోషేలుఅటుచేయక వారిశత్రువుల ను సంహారించవలసినదని దేవునిని వేడుకొనిరి.

3. క్షమాపణము

తదితర ప్రవక్తల జీవితములయందైనను, లేక ప్రిపంచ

చరిత్రలయందైనను మచ్చునకైన గానరానంత క్షమావణ, యీ పవిత్రమాత్రమే తనశత్రువులపట్ల చూపినట్లు తేలుచున్నది. ఆయన మక్కాకువచ్చినతరువాత, అరేబియాకు రాజుగా నెన్నబడుసందర్భమున, తనరక్తముకొరకు తృష్ణగొనుచుండినయాతని, భయంకరమగుశత్రువులు తనకనులయెదుట నిలచియుండిరి. వారు 13 సంవత్సరములాతనిపై సాగించిన, పలు తెరంగులగుహింసల కనుబంధముగా వారుమరణశిక్ష కర్హులై యుండిరి. ఐతే, వారి నొక్కమాటయనక, వారిపై నేమాత్రము కోపములేదనియు, వారికి స్వేచ్ఛనొసగుచు, గౌరవనీయులగు పౌరులుగా భావించు చున్నా ననియు బ్రకటించెను. ఇట్టిసందర్భమెందైన జరిగియుండెనాయని ప్రపంచచరిత్రల నాద్యంతము పరిశీలించువాడు నిరాశతోయూరుకొనవలసినదే,

మూడవ అధ్యాయము.

ముహమ్మదునుగూర్చి పరిశుద్ధమగుఖురాను గ్రంథమిట్లుడువుచున్నది.

"ముహమ్మదు దేవునియొక్క ప్రతినిధియైయున్నాడు. ఆయనను నమ్మువారు, నమ్మనివారికన్న స్థిరమనసు గలవారై ఒండొరులయెడల దయగలిగియుందురు. ఓ, ముహమ్మద్, వారు వంగి సాష్టాంగపడుట నీవుచూచెదవు." పరిశుద్ధమగు ఖురాను 49 వ, అధ్యాయము, 29 వ, వచనము. ఈవిధముగా, దేవు

డు, తన తేజస్సునీతనిద్వారా, మనప్రార్థనల గూర్చియు, మన కుటుంబీకులయెడలగల ప్రేమానుబంధములను గూర్చియు, సాక్షమిచ్చునట్లు మనపైని నియమించియున్నాడు. ఈ వెలుగును వెంబడించువారికి నిత్యానందమిచ్చెదననియు నొప్పందము జేయుచున్నాడు.

"నమ్మినసత్కార్యములను జేయుచు, మహమ్మదుపైకి పంపబడినవరములు నమ్మువారిపాపములు పరిహారమగుచున్నవి, వారివర్తన బాగుపడుచున్నది. ఏలయన, ఆయనకులభించినది దేవునిగూర్చినసత్యము"

౪౭ వ అధ్యాయము మొదటి వచనము.

ఆయనచెప్పుచొప్పున ప్రజలునడచుకొనుటకు, ఆయన రాజగుటయులేక, నొకకుటుంబమునకు దండ్రియగుటయు కారణములు కావుగాని, యాతనిని బంపిన, దేవుని ప్రేరేపణవలన ఆయనచేయనున్న ఘనకార్యములను బట్టియు, వారాతనికి విధేయులగుచున్నారు.

మహమ్మదుమీలో నెవరికినితండ్రికాడు. ఆయన దేవునియొక్క రాయభారి ప్రవక్తలందరికితనివలన నిశ్చయింపబడుచున్నారు. దేవునికి ప్రతివిషయము తెలిసియేయున్నది"

౩౩ వ అధ్యాయము, ౪౦ వ వచనము.

ఆయననేల యనుసరించవలయును? కారణములు పెక్కులుగలవు. తన జీవితరంగమునందెన్నిపాత్రలను ధరించెనో

అన్నిటియందద్వితీయమగు శక్తిని జూపియున్నాడు. బాలుడై, యువకుడై, భర్తయై, జనకుడై, ప్రజలనేలు భూపాలకుడై, కార్మికుడై, వ్యాపారియై, దేవుని సేవకుడై, తన స్నేహితులకు కడుగూర్చుమిత్రుడై, తనశత్రువుల నన్నివిధముల మన్నించు ధాత్రయై, అల్లాకుభక్తుడై, పేదసాదల కలుములనుద్ధరించు సహాయకుడై. యితరులు తన్ను ఘోరతరమగు శిక్షకులోంగదీసి నను, సర్వము ఓర్చుకొనిపోవువాడై, రాజ్యాంగధనముపై తన యధికారము చలామణిగాగలిగిన ధనికుడై, భగవంతుని ప్రకాశమును గుర్తెఱుంగదిరుగుచున్న నిరుపేదయై, న్యాయమూర్తియై, సమాధానకర్తయై, ప్రజలందరినొక్క విధముగా ప్రేమించు ప్రాణదాత్రప్రధాత్రయై లోకమునవిజృంబించిన. మహమ్మదుకు చాటియైనవ్యక్తి భూలోకచరిత్రయందెందైన గానరాడు.

"నిశ్చయముగా దేవునియొక్క రాయభారిమీకు సరియైనమార్గదర్శకుడైయున్నాడు. దేవునియందును, రాబోవుప్రళయకాలము నందును విశ్వసించువాడు, దేవునిని విశేషముగా స్మరించుచుండును."

33 వ. అధ్యాయము. ౨౧ వ, వచనమ.

ఈ కారణముచేత రాజులు గౌరవనీయులగుచున్నారు.

"ఓమానవులారా. మీలోమీరు మాట్లాడుతెరగున, ప్రవక్తకు ప్రతికూలముగా మీనోరు తెరువకండి. అట్లుచేసిన యెడల మీరెరుగకయే కళంకితులయ్యెదరు."

" ప్రివర్తకు ప్రతికూలముగా బలుక వెరచెడివారు దేవునివలన మర్యాదస్తులుగా పరిగణింపబడుచున్నారు. వారికి క్షమాపణయు. బహుమానములుగలవు"

౪౯ వ, అధ్యాయము, ౨, ౩, వచనములు.

తనశత్రువులాతనిని దూషించి, కడకు, యేమిచేతగాని స్త్రీయనిపలికి కష్టములపాల్గావించినను మిన్నకుండి తన దయార్ద్రహృదయమును గనుపరచినాఁడు. తనతోడివారలయెడల నీతనికుండినంతటిప్రేమ, ప్రపంచమునందేతల్లికైనను తనబిడ్డలపై లేదనిచెప్పిన నతిశయోక్తి కాదు. ఈతని కీతడే సమానుఁడు.

" ఓముహమ్మద్, నీవు వారియెడల నింతటియోర్పుగలిగియుండుట దేవుని కృపయైయున్నది. నీవు వారియెడల కఠినమనస్కుఁడవై యున్నచో, వారు నిన్నువిడచిపోయి యుండెడివారు." ముహమ్మదు యుదారహృదయుడు, దేవుఁడుకరుణాంతరంగుఁడు. దేవునియానతి యీదిగువ వచనమునందేమనుచున్నదో చూతము.

" కాబట్టి, (ఓముహమ్మదూ) వారిని క్షమించుము. వారినిక్షమించుమని దేవునికి ప్రార్థించుము. ఈ విషయములు వారితో ముచ్చటించుము. నీవు నీమనస్సును స్థిరపరచుకొనిన పిదప, దేవునిపై నాధారపడియుండుము. తనపై నాధారపడిన

వారిని దేవుఁడు ప్రేమించుచున్నాఁడు."

3 వ, అధ్యాయము, ౧౫౯, వ, వ శ్లోకము.

ఇంతప్రేమపూరితుఁడగు రాయభారి నెందేని జూచియుంటిమా? అల్లాకూడా, ఆయనను వెదకువారికొఱకు కృపా పరిపూర్ణుఁడై యున్నాఁడు. ప్రతి నరునకు మానవ స్వభావమే నైసర్గికగుణమై యున్నది, గాని భగవంతుఁడు తన యపారకృపచే మనహృదంతరాళములలో దయకనికరముల నిముడ్చి, అందరికంటెమిన్నగా ముహమ్మదును సుగుణ, కృపాసంపన్నునిగా సృజించెను.

" నిజముగా నొకరాయభారి మీకడకువచ్చెను, మీరు భిన్నముల ననుభవించుట కాయనకిష్టములేదు. ఆయన మీమంచినే యెన్నడును కోరుచుండును. నమ్మువారికిని రక్షణయు కృపనై యున్నాఁడు,

౯. వ, అధ్యాయము. ౧౨౮ వ, వచనము.

ఈ ప్రవక్త, యీదైవవెలుఁగు తనమేలుకై పరిశ్రమించఁడు ఎందుకంటె దేవుఁడే తనకుతృప్తిగల్గునట్లు వాగ్దానము చేసెను. తనఋణము భగవంతుడేతీర్చి తనకార్యముల పావనపర్చెను.

" ఓ ముహమ్మదూ! రూఢిగా మేమొక తీర్మానము చేసితిమి అందునీవొనరించునవియు, వొనరింపబోవునవియు అల్లా క్షమిఁ

చి, తనదయ నీపై పూర్తి గావించి నినుమంచిమార్గమున నడుపును, (అ· ౪౭. ౪) రాయభారి మనదగ్గర యేమి యు వేతనము పుచ్చుకొనడు తనజీతము తనప్రభుకడ కలదు. " నేనీపని నిమిత్తమై జీతమునాశింపననుము వెొడియు అందరి వలె డాంభికుడగానను ము"
" ఈఖురానుపరిశిమానవజాతిని పునర్వమర్పించునదై యున్నది. తప్పక దీనిసంగతుల మీరు కొలదికాలములో గ్రహింతురు,,

అ, ౩౮: ౮౬, ౮౭, ౮౮, వచనములు.

" సువార్తా వాహకుని గాను, ప్రజలందరిని హెచ్చరించుటకు మాత్రమే నిన్ను పంపుచున్నాము· ఐతే అనేకులకిది యెఱుక లేదు.

౩౪ వ, అధ్యాయము, ౨౮ వ, వచనము.

మరొకమారు, దేవుడు, ముహమ్మదు నీవిధముగా ప్రకటింప నాజ్ఞాపించు చున్నాడు:—

" ఓ ప్రజలారా, భూనభంబుల కధికారియగు దేవుని రాయభారిని నేనని మీరందరు చెప్పుడి. ఆయనగాక వేరొక పాలకుడు లేదు. ఆయన జీవమిచ్చుచున్నాడు· చంపువాడు నాయనే. కాన ప్రజలారా మీరందరును, దేవునిని, నిరక్షకుడగు దేవునియొక్క ప్రవక్తయగు ముహమ్మదును నమ్మి, మీరు రక్షింపబడునట్లు ఆయన చెప్పినచొప్పున నడచుకొనుడి."

౭ వ, అధ్యాయము, ౧౫౮ వ, వచనము.

ఈజ్యోతి నేలననుసరింపవలయునో, యీరాయభారి కేల లోబడవలయునో మీరెఱుఁగుదురా? జీవముపైని, మరణముపైని యధికారముగలిగి, సర్వలోకమును స్వాధీనముగా గలిగిన భగవంతునికడనుండి ఆయనవచ్చియున్నాఁడు. మహమ్మదు మనవంటివాడే కాని దైవోద్రేక మాతనిని చుట్టుకొని యున్నది. సర్వశక్తుఁడైన భగవంతునియ్యాజ్ఞ నౌదలవహించియున్నాఁడు ఆయన మనమేలుకొఱకు మనయొద్దకు వచ్చుచున్నాఁడు. మన స్వాంతరక్షణకొఱకు మన మాయనకు లోబడుచున్నాము.”

“ నేనునీవలె మనుజమాత్రుఁడ ననుము. నా దేవుఁడు ఒక్కఁడైనవాఁడను సందేశమునాకు కలిగినదనుము.

౧౮ వ, అధ్యాయము. ౧౧౦ వ, వచనము.

సోదరులారా, మీరు ప్రభువునుచూడ నిచ్ఛగించుచున్నారా? అటులైన, దేవుని వార్తా వాహుని వెంబడించుడీ, ఆయనమిమ్మును నిత్యానందమునకునడుపును. హజ్జతుల్ బాలాగ్ యనుప్రదేశమున యాతడొసగిన ప్రసంగమును మీరువిని యున్నారు. మక్కాపురమునకు సమీపముననుండు, మదీనా లోని అకాబాయను స్థలమున ఆయన యనుచరులచేత గావించిన యొప్పుదల మీరెఱిఁగియే యున్నారు. ఆయనమిమ్ము నిప్పుడు

పిలుచుచున్నాఁడు. ఆయనపిలుపువిని రక్షింపబడుడి. అవిధేయులైనచో మిమ్మును మీరే పాడుచేసుకొందురు. ఆయన తన కార్యమునిర్వర్తించినాడు.

" ఆయనవార్తావాహుని ననుసరించుసారు, దేవునికి విధేయులగుచున్నారు. ఓ ముహమ్మద్, నిన్నుల్లంఘించు వారిపై నిన్ను నియమించుటలేదు."

౪ వ, అధ్యాయము. ౮౦ వ, వచనము.

ముహమ్మద్ విషయమే కాక, ప్రతి ప్రవక్త విషయమిట్లే చెప్పబడియున్నది.

" పంపబడిన ప్రతి ప్రవక్త దేవునియాజ్ఞకు లోబడినవాఁడాయెను."

౪ వ, అధ్యాయము. ౬౪ వ, వచనము.

హా దేవుఁడు యేకదేవుఁడు. ఆయన మహాకనికరసముద్రుఁడు. నక్కృపాసముద్రమువైపు మనలను తన వార్తావాహుల మూలమున పిలుచుచున్నాఁడు. ఆత్మీయాకసమునందు కడపటినక్షత్రముగా ప్రజ్వలించునట్లు ముహమ్మదును పంపినాఁడు. దేవుఁడు తనప్రకాశముద్వారా ఆయనను పవిత్రపరచెను, అదే వెలుగు మనలనిప్పుడు పవిత్రపరచుచున్నది. దేవుఁడాతనిని ద్విగుణీకృతముగా నాశీర్వదించుగాత, మనలనుకూడా దీవించుత!

"విశ్వసించు వారలారా, దేవునిని జ్ఞాపకము దుంచుకొనుడి. ఉదయ సాయంతనములాయనను స్తుతించుడి. చీకటి నుంచిమీరు వెలుగున కేతెంచునట్లు దేవుడు తన దీవనలను మీపైకిపంపుచున్నాడు. దూతలుకూడా పంపుచున్నారు, ఏల యన, దేవుడువిశ్వసించువారి యెడల చాలా దయగలవాడై యున్నాడు.

విశ్వాసులు అంత్యకాలమున, నాయనను చూచునప్పుడు వారి కొసగబడుశుభము "సమాధాన" మై యున్నది.

ఓ ప్రవక్తా, ఆయన వారికొఱకున్నతమగు పారితోషకమును సిద్ధముచేసియున్నాడు. నిన్నుసాక్షిగాను, మంచివార్తను గొని తెచ్చువానిగను, ప్రజలను హెచ్చరించునట్లును, దేవుని వైపు ప్రజలను మరల్చువానిగను, ఆయనసహాయముచేత, ప్రజ్వలితమగు సూర్యునిగను, విశ్వాసులకు శుభవార్తా వాహునిగను నుండునట్లు నిన్ను పంపియున్నాము. ప్రభువు వారియెడల మహా కనికరముగలవాడై యున్నాడు."

33 వ, అధ్యాయము, ౪౧ - ౪౩ వచనములు.

ఈవిపత్రమగు జీవితచరిత్రము నీప్రార్థనతో ముగించుచున్నాను.

ప్రతివిధమగు పరిశుద్ధతయు, ప్రపంచమునందలి ప్రార్థనలన్నియు దేవునికే చెల్లునుగాక! ఓప్రవక్తా, నీపైని సమాదానము దేవునికృపయు ఆశీర్వాదములు సర్వదా ప్రజ్వలించు

గాక! నీతిపవిత్రతలగు దేవునియొక్క సేవకు లందరిపై నిసమాదాన ముండునుగాక! వారు దేవుడుతప్ప ఆరాధింప దగినవారు వేరెవరు లేరని సాక్ష్యమిచ్చెదరు గాక! ముహమ్మదు యొక్క దేవుని సేవకులందరు కూడా దేవుడే ఆరాధింప దగినవాఁడని ప్రకటింతురుగాక! ముహమ్మదు దేవునియొక్క రాయభారియనియు, సేవకుడనియు సాక్ష్యమిచ్చుచున్నాను.

4 వ, అధ్యాయము.

కట్టుకడపటి ధర్మశాస్త్రోపదేశకునిగూర్చి యితరుల అభిప్రాయములు.

నెపోలియను బోనెపార్టు.

దేవునిని స్తుతించుఁడి. పరిశుద్ధ పవిత్ర యగు ముహమ్మదును పరిశుద్ధ గ్రంథమగు ఖురానును గౌరవించుడి.

జార్జిబెర్నార్డు షాయను నాంగ్లకవి కుంజరుండు.

ముహమ్మదుయొక్క మతమును నే నెల్లప్పుడు నధికముగా గౌరవించుచున్నాను. ఏలయన, దానియందద్భుతమైన శక్తి కలదు. అన్ని కాలములయందు, జరుగుచున్నవివిధమగు మార్పు

లకనుకూలమగు లక్షణములనుగలిగిన మతము యిదియే యన వలసియున్నది. మహా పురుషులను గూర్చి చెప్పబడిన ప్రవచనముల యందెంతో యర్థమున్నది. ప్రకృతము యేవిధముగా యైరోపాఖండమీమతము నామోదించుచున్నదో, అట్లే, భావి కాలమందుకూడా యంగీకృతమగునని నేను ప్రవచించు చున్నాను. మధ్యకాలమునాటి మతశాఖవారు, మూఢత్వముచేతనో, లేక పారంపర్యాచారబంధనమువలననో, ముహమ్మదీయ మతమునకు కృత్రిమ రూపమును గల్పించినారు. ముహమ్మదును, యాతనిమతమును తృణీకరించునట్లువారు ప్రజలకునేర్పుచుండిరి. వారికి ముహమ్మదు, క్రీస్తువలె నటించుచున్న మోసగాని వలె కాన్పించు చుండెను. నేనాతనిహృదయము నెఱింగితిని. అయన ఆశ్చకరుఁడు. ఆయన దొంగక్రీస్తుకాడుగాని ప్రజలయొక్క రక్షకుఁడని నేనూహించు చున్నాను. ఇటువంటి, మానవుఁడు ప్రకృతపునాగరకత ప్రపంచమంతటికి నియంతయైనచో, మనము పరికించు చున్న క్లిష్టసమస్య లవలీలగా మాటువడి సమాదాన సంతోషములు ప్రఫుల్లముగా ప్రభలగలవని నమ్ముచున్నాను.

గాందీమహాత్ముని అభిమానము

ఇస్లాము మతము ఔన్నత్య దశయందుండినప్పుడితరుల మతములపట్ల మౌదార్యముగలిగి యుండినది. అది ప్రపంచ

గౌరవము నాకర్షించినది. పశ్చిమదేశము భయంకరమగు నంధకారమున గూలియున్నప్పుడు, పూర్వదిక్ర్కాంతమందొక చుక్కబొడిచి, వేధనచే మూల్గుచున్న లోకమునకు, వెలుగును యాధరణమును కలుగజేసెను. ఇస్లాము తప్పుడుమతముకాదు. హిందువులీమతమును భక్తిపూర్వకముగజదివిన, నావలె వారును దానిని గౌరవించెదరు.

నేను నాముస్లిముమిత్రులతో కలసిమెలసి కడకు ప్రివక్తనుకూడా కలసికొనినాను. నేను రెండవ ఖాండము ముగించితిని. చదువజదువ రుచులుకలుగుట వలన, నింకయూ నా మహా పురుషుని చరిత్రజదువ గోరిక కలిగెను గాని, ముగియుట వలన చింతించితిని. ఖడ్గమువలన, నీమతము ఆదికాలమున ప్రబలినదనుమాట నాకునచ్చలేదు.

స్పెయినుదేశమును యిస్లామమతమే నాగరికతకు మార్చినది. మొరాకో అను దేశమునకు యిస్లాము ప్రజ్వలితమైన వెలుగును గొంపోయినది. ప్రపంచమునకు సౌభ్రాతృత్వమును నేర్పినదీయిస్లాము మతమే, అట్లుండియు, యిస్లామమతమన్న దక్షిణ ఆఫ్రికాలోని ఐరోపియులకు తగనిభయమని వినుచునాను. వారిభయమునకు కారణములేకపోలేదు. ఆఫ్రికనులు యిస్లాముమతము నవలంభించిన యెడల ఐరోపియనులతో సరిసమానముగా నిలచెదరేమో యని వారిభయము. సకలలోక

సామ్రాజ్యత్వమే దోషపూరితమైనదైతే, నల్లనిజాతులు తమతో సమానముగా నిలచుట భయంకరాస్పదమైతే, వాస్తవముగా వారిభయము సహేతుకమైనదే, ఆఫ్రికావాస్తవ్యుడగు జూలు అనువాడు క్రైస్తవుడైనచో యితర క్రైస్తవులతో సమానముగా నెంచబడడు. కాని యిస్లాము మతమున జేరినదినమందే, యాతడు యితరముస్లీముల గిన్నెలో తినితాగ గలడు. ఐరోపియనుల భయమిదియే.

హెచ్. ఇ. సర్. కిషన్ ప్రసాద్.

హెచ్, ఈ, హెచ్. నైజాము సర్కారువారి ఎక్సెక్యూటివు కౌన్సిల్ యొక్క ప్రిసిడెంటుగానైన, హెచ్, ఇ. మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దరు యామిన్ సల్తనత్, కే. సి. ఐ. ఇ. జి. సి. ఐ. గారి అభిప్రాయము

ఏర్పరచుకొనబడిన అహమదుకు నీ జీవములర్పించు చున్నాను. ఆయన నన్ను నడిపించువాడనుటయందు సంశయము లేదు. అధముడనగునన్ను ఆయన ఔన్నత్య దశకు దెచ్చియున్నాడు. ఈ ఘన ప్రభావముగల దేవునియొక్క మహిమ నైయున్నాడు.

సిక్కు మతోద్ధారకుఁడగు బాబానానకు మహాశయుఁడు.

ఏస్. ప్యారాస్ సింగ్ యిట్లువ్రాయుచున్నాఁడు.

సిక్కు మతోద్ధారకుఁడగు నానక్ గురువుగారు, ప్రపంచ విఖ్యాతిగాంచిన, భక్తుఁడు, పరిశుద్ధుఁడు. పంజాబుదేశమునందు, షేక్‌పూరా జిల్లాలోని, నాక్ కానాసాహెబు గ్రామమున నీతడు 500. సంవత్సరము లకు పూర్వము జన్మించెను. బేడీఖాత్రి వంశసంభూతుఁడును, కులీనుఁడునై జన్మించినను, తన జీవితాంతమువరకు యిస్లాము మతమును యిస్లాము ప్రవక్తను వేనోళ్లబొగడియుండెను. ప్రవక్తపై నాతనికిగల్గిన మమకారము వలన, నాతడు అరేబియాకు కూడా వెళ్లియుండెను. ఆయన రెండుమారులు మక్కాయాత్రజేసి, మదీనాలోని ప్రవక్త సమాధిని దర్శించివచ్చెను.

సిర్సా, ముల్తాన్ అను పురములయందాయన తదేక ధ్యానమవలంభించెను. పంజాసాహెబు గ్రామమున (యాఅల్లా) ఎఅల్లా అను బదములు చిత్రింపబడి యుండుట నేటికిని జూడగలము. ఆయన బ్రదికియుండగా, దైవవాక్యములను చదివి వినిపించుచుండిన ఖురాను గ్రంధమును నేటికిని, ఫెరోజీపూర్ జిల్లాలోని గురుహార్ సాహై గ్రామమునచూడగలము. ఆయన

హాజ్ యాత్రకు పోవునపుడు తీసిన ఛాయాపటము పిషావరులో జాగ్రత చేయబడినది. నానకు గురువుధరించుచుండిన అంగీ(షర్టు) డేరా బాబా నానకు గ్రామమున ఆయన జ్ఞాపకార్థమై భక్తి పూర్వకముగా దాచబడియున్నది. జీర్ణించియున్న యీ అంగీపై వ్రాయబడియున్న ఖురానువచనములు నేటికి చూడవచ్చును. దీనివలన గురువుగారికి, ప్రవక్తయెడలను యిస్లాముమతము నెడలనుగల భక్తిప్రేమలు వెల్లడియగుచున్నవి. ఈ మహాగురువు యొక్క హితవచనములు యిస్లాముమతావేశ సన్నిహితములై యున్నవి. గరంత్ సాహెబుగారు పరిపూర్ణముగా యిస్లాము మతసిద్ధాంతి యనవచ్చును, వారి హితవు లీదిగువను వ్రాయుచున్నాను.

“ దేవుడు ఒక్కడే. ఆయనసత్యమును సత్యవంతుడై యున్నాడు. ప్రపంచము శూన్యరూపమున నుండగా ఆయన భూమ్యాకాశములను సృష్టించెను. ఆయన నిత్యుఁడు, నిర్భయుఁడు, కీడుచేయనివాడు. ఆయనకు చావులేదు. ఆయన యొ రికి జన్మించినవాడు కాడు; ఆయనవలన యెవరు జన్మింప లేదు. ఒకరికి పోల్చుదమన్న ఆయనకు రూపరేఖలులేవు. మానవస్వరూప మందాయన అవతరించలేదు. ఆయన (రహమాన్) యుదార హృదయుఁడు. (రహీం) దయగలవాఁడు నిత్యుడునై యున్నాడు. ఇది వేదపురాణేతి హాసములకాలము

కాదు. ప్రపంచమును నడుపునది ఖురానుమాత్రమే యైయు న్నది.భక్తులు, సంస్కారకర్తలు, హతసాక్షులు, ప్రవక్తకొరకు ఆశీర్వచనములు గోరువారు, విశేషమగుఫలమనుభవించెదరు. ప్రవక్తపైనిభక్తి లేకపోవుటచే, మానవుఁడు నెమ్మది ననుభ వింపలేక నరకమునకు బోవుటకు ముఖ్యకారణమై యున్నది."

టి. ఎల్. వాస్వానిసాధు.

కారుఁడగుప్రవక్త — మహమ్మదు ప్రపంచము నందలి మహా వీరులలో నొకనిగాభావించి నమస్కరించు చున్నాను. ఆనే కుల నున్నతపదవికి దెచ్చుటకు మహమ్మదొక మహాశక్తియు ప్రపంచ పరిభ్రమణమునై యున్నాడు. ఆయన జీవితమునం దలి నమ్రత, అంగీకారము, పాత్రగ్రంథముల జదివిన దెలి యగలదు. ఆయన భూపాలకుడై ఆత్మల సంరక్షణాధి పతి యునై యుండియు, తనబట్టలు తానే కుట్టుకొనుచున్నాఁడు. ప్పటిగవ్వు కొనినవాఁడా లెమ్ము, బోధించుము అనునొక బ్దము వినవచ్చెను. దానిబలికిన వ్యక్తి గోచరించకున్నను యన నెరవేర్చు చున్నాడు. వారాయనను హింసించు మన్నారు. ఆత్మభీతి ఆయన నావరించియున్నది. ఐనను, ఆపి లువును శిరస్సా వహించుచున్నాడు. సమాధాన మార్గమును గూర్చి ఆయన ప్రకటించుచు తిరుగుచున్నాడు. మహమ్మదు ఏరుడును ప్రవక్తయునై యుండెను. ఆయన మరణశయ్యపై

నుండి తనజీవములను వ్రాయునపుడుడివిన వచనములను నే ననేకమారులు స్మరించుచుంటిని. అవేవన " ప్రభువా! నా పాపములను క్షమించి ఉపరివాసుల సహవాసచెలిమినాకను గ్రహింపుము " ఇటువంటి మానవుని జీవితము చక్కనిజీవిత మనియు, మరణము చక్కని మరణమనియుజెప్ప వెరచువా రెవరు? ఆయన బోధించిన నీతివలన కలిగిన పర్యవసాన మెట్టిదో విచారింప జెల్లును. మతగురువులు లేని మతము ప్రపంచమున యిస్లాముమతమే. ఇస్లాముమతమువలన, అరేబి యాలోని శిశుహత్య మొదలంట దెగటార్చ బడినది, మధు పానము నిషేధింపబడినది, విశ్వాసము ధైర్యము ఓపిక ఆత్మ త్యాగము, మున్నగు సుగుణములు పాదుకొల్పబడినవి.

శుద్ధికరణాచారము— ఇస్లాముమతము, ఐరోప ఆసియా ఖండములందు దీపమై శుద్ధీ కరణాచారమును ప్రవేశ పెట్టి నది. నాట్యము' పేకాటకూడా దోష భూయిష్టముగా బరిగ ణింపబడినవి. చక్కనిమార్గమును వెంబడించువాడు ముస్లిము మతస్థుడని ఖురాను చెప్పుచున్నది. అల్లాను గూర్చిన మహో త్తరమగు సందేశముతో (దయాదాక్షిణ్య భావముతో) యిస్లాముమతము బయలువెడలి, ఆఫ్రికా, చైనా, మాధ్య మిక ఆసియా, యూరపు. పర్షియా, ఇండియా, దేశము లందు విద్యావివేక నాగరికతల విద్యుచ్ఛక్తియై ప్రబలినది

బగ్దాదుకిలాఫత్ సంస్థ సందర్భములో జరిగిన విషయములను బట్టి ప్రతిముస్లీము మతస్తుఁడు గర్వాభిప్రాయము గలవాఁడై యుండజెల్లు. మీదుమిక్కిలిగా సింధీవారు గర్వించవలయును ఏలయన, బగ్దాదు న్యాయస్థానమున గల విజ్ఞానవిషయము లందు సింధీవారు కీర్తిగాంచిరి. యూరపునందు ఇస్లాము వలన నేర్పడిన మార్పులు, సింధిలోని ముస్లిములకు విశేషముగా తెలియదు. ఆలోచించి చూచిన మాధ్యమిక కాలమున యిస్లాము వలన, యూరపుకు యెంతమేలు కలిగినదో తెలియ గలదు. ఇస్లాముమతము కార్డొవా విశ్వ విద్యాలయమును నిర్మించినది. యూరపు యొక్క అన్ని భాగములనుండి క్రైస్తవ విద్యార్థులచటి కేగుచుండిరి. వీరిలోనొకఁడు, కొంత కాలమునకు రోమునగరమున పోపుపదవి నొందెను.

ముస్లిములు ఐరోపా ఖండము. ఐరోపాఖండము అంధకార మునయున్న దినములలో స్పెయిను దేశములోని విద్యాధికులు సకలశాస్త్రముల యందారితేరినవారై యుండిరి. వైద్యగణిత రసాయన నైసర్గిక చారిత్రికలలిత కళా శాస్త్రములు వారు నేర్పుచుండిరి. ఇదేవిధముగ హిందుదేశము యొక్క జీవన యాత్రయందు ఆలోచనా ప్రపంచము నందు యెంతయో జేయాతనొసఁగినదనిన నతిశయోక్తిగాదు. హిందూదేశమునం దలి జాతీయోద్యమములలో యిస్లాము మతమొకటై యున్నది

యీమతమువలన, చిత్రలేఖనము, శిల్పిశాస్త్రము, కవిత్వము, విజ్ఞానము పలువిధముల ప్రభల గలిగినవి. ప్రపంచమంతటిలో తాజ్ మహాలు విచారింపవలసిన మహాభవనమన వలసినదే.

శ్రీమతి సరోజినీదేవి.

ప్రజాపాలనము సాబ్రాతృత్వము.

ప్రజాపాలనమును గూర్చి ప్రకటించిన మొదటి మతము యిస్లాముమతము. ప్రజలు మసీదునందే కీభవించి దేవుడే గొప్పవాడని రాజులు పేదలు మోకరించి ప్రార్థించుచుండగా దినమునకు ఐదుమార్లు ప్రజాపాలనా విధానము సాక్షాత్కారముగా ప్రతిభింబించు చుండును. సోదరభావమును దిట్టపరచుచుండి నటువంటి యీ బేధింపనలవికాని ఐకమత్యమును గూర్చి నేను పలుమారు తలంచు చుండగా నాకాశ్చర్యమైనది. లండను నందు ఐగుప్తు ఆల్గేరియా ఇండియా టర్కీ దేశస్తులను నీవు చూడవచ్చును గాని వారి వివిధ మాతృబూమి అచట వారిహెచ్చుతగ్గులకు కారణభూతము కానేరదు.

లాలా లజపతిరాయి.

ఇస్లాముమత ప్రవక్తను నే నత్యధికముగా గౌరవించుటకు వెనుకాడుట లేదని ప్రకటించు చున్నాను. మత బోధకులును మతసంస్కారకర్త లందరిలో నీతడగ్రగణ్యుడని నేను భావించుచున్నాను.

మేజరు ఆర్థర్ గ్లిన్ లియోనార్డు దొరగారు

ఇస్లాము, హార్ మారల్ అండ్ స్పిరిచు అల్ వాల్యు

అనుదానినుండి తీసుకొనబడినది.

మహాపురుషుడు. వాస్తవానికి, ముహమ్మదు, మహాపురుషులకన్న నగ్రగణ్యుఁడు. ఇతరులకును యితనికిని మధ్యగల భేదము యపారముగానున్నది. మచ్చునకు జాన్ నాక్సు అను నాతఁడు మహాపురుషుడే. కానిఅతడు దేశాభిమాని. మొదట ఆయన దృష్టిదేశముపై నుండును, పిదప, దేవుడు, మానవ కోటి కానవచ్చుచుండెను. అయితె ముహమ్మదు అట్లుగాదు జన్మమువలన నరబ్బీయుఁడై, దేవునిని ప్రకృతిని ప్రాధాన్యముగానెంచియుండెను. ఈ ఒక్క విషయమే అతనిని మహాపురుషునిగా జేసినది. ఇదియే అతనికి తనకాలమునకు తరువాత పుట్టిన వారి కుండగలిగిన అభిప్రాయములను కలుగజేసినది.

మహానిర్మాత. మహాపురుషుడేకాదు, యీతడు పురుషోత్తముడు, సూనృతవ్రతుఁడు ప్రవచన వరములగల్గిన వాఁడేకాదు దేశభక్తుడును రాచకీయ వ్యవహార సమస్యా ధురంధరుఁడను ఐహికాముష్మిక కామితార్థ నిర్మాతయు నగుటవలన నీతఁడు

పురుషోత్తముఁడగు చున్నాఁడు. ఈతఁడు నిర్మాణము గావించి నది గొప్పజనాంగము అంతకుమించిన సామ్రాజ్యము వీటిన న్నిటిని నిరసించునట్టి దృఢమగు విశ్వాసము.

తన పనిపాటలయందు పట్టుదల గలవాని కాటంకములు కలిగిన నాగ్రహమగును. ముహమ్మదు దేవునిని సంస్తుతించు నపుడు అడ్డంకులు కలిగినను లోకమును తనవైపునకు త్రిప్పు కొన గలిగిన శక్తిగల వాఁడాయెను. ఈ విషయమునమాత్ర మీతడెవ్వరికిని దీసిపోడు. అరేబియా యొక్క ఐక్యమత్యము నిమిత్తమై కావలసిన సుగుణములు అట్టి సంధర్భమున దేవుని యెడల యుండవలసిన భక్తియు నీతనియందు నిలయమైయుం డెను. తన కేదియవసరమై యుండెనో దానినే యాతడు వెద కెను. తనదేశమును దైవ చింతనమున బడగొట్టి దేవునితో నేకీభవింప జేయుటయే నాతనిపనియై యుఁడెను. ఈ గమ్యమ్ము తానెట్లు సాధించినదియు చరిత్ర ప్రకటించు చున్నది.

ముహమ్మదు తనకొరకును ప్రపంచమంతటి కొఱకు దలంచువాడును, వ్యయప్రయాస లనక సేవజేయువాఁడు యున్నాఁడు. దైవ సృష్టియంతటిలో మానవుఁడు మాత్రమే మతవైరాగియై యుండియు జాతీయోద్యమములయందు నిపుణుఁడై యుండువాడని తాను గ్రహించెను. మానవుని యొక్క భౌతీక దేహ తత్వమునకును నైసర్గిక జీవనమునకును

ప్రతికూలమగు నదియు వర్ణనాతీత మగునదియు నగునాత్మ మానవునియందు కలదనిగ్రహించెను.

ముహమ్మదు యొక్క భక్తియు సత్యమును.

దేవుడు ముహమ్మదునకు అన్నికాలముల యందు సంచలితపు నక్షత్రమును ప్రతివిషయమును దిలకించు నేత్రము నై యుండెను. గఱికపోచయందు దేవుడాతని కగుపడుచుండెను. ప్రతిజలధారయందు దేవుడుప్రత్యక్ష మగుచుండెను.

ముహమ్మదుకన్న భక్తిగలపురుషుడు భూమిపై జన్మించలేదు. ఆయన యెంతభక్తిపరుడో అంత తెలివి పరుడు నై యుండెను. తనపరిపూర్ణ జ్ఞానము తనజీవిత యాత్రలో వినియోగించెను. తన నమ్మకమును తీక్ష్ణముగా పరీక్షించి చూచి భక్తినిదానిపై బదిలపరచెను. వ్యాపారమాయన కవలీలగా యుండినది, దానిలో దీర్ఘదృష్టిగలిగి యుండెను. ప్రవక్త ధర్మములను గలిగినవాడే గాక రాజ్యాంగవిషయ దురంధరుడునై యుండెను సనాతన ధర్మములవలన లాభములను పొందియుండెను ప్రకృతి విషయములను చలామణి గావించెను, భావికాల పర్యవసానమునకు దగిన కట్టుదిట్టముల నేర్పాటు జేసిన మహాపురుషు డీతడే. తనచిన్నాయనయె తనకుతండ్రిగా నెంచి వినయ విధేయతలు గలవాడై యుండెను. ఆయన నమ్మకో

మైన సేవకుడును, ఆదర్శప్రియుడగు భర్తయు దయగల తండ్రియు మంచియజమానుఁడునై వెలసెను. ఆయన [అమిర్] అని పిలువబడు చుండెను. దీనికి విశ్వాసుడని అర్థము దీని వలన యీాయన యెంతటి సుగుణ సంపన్నుడో గ్రహింప వీలున్నది

ప్రకృతిమాత యాతనికి చిత్రరూపిణిగా యుండినది. ప్రతిదానిని పరీక్షించు గుణముగల వాడగుటవలన తనయింద్రియ శక్తులు చురుకగుచుండెను. ప్రతిచలనము నందాతనికి ప్రదమమున జన్మించిన మాతయొక్క ఆత్మయె కనబడినట్లుండినది. పరుగులిడుచున్న మేఘములలో దాటిపోవుచున్న ఆలోచనలలో అపరూపమగు నొకశక్తి అతనికి గోచరించు చుండెను. ఆయన ప్రవక్త మాత్రమేకాదు, ప్రతివిషయములను పరీక్షించు మహాపురుషుడు. ఈ విధముగా ప్రతి విషయమును వితర్కించి తుదకు దేవుని గ్రహింప గలిగినాడు.

<u>అభ్యాసము చేయుపద్ధతి.</u> ముహమ్మదు నిష్కళంకుడును పట్టిన పట్టువదలని వాడునై యున్నాడు. ఈపట్టుదల వలననే తనయనుచరులందరిని బంధించివేసెను. ఇస్లాముమతము అనుదినక్రియా సాధనము. ఊహా ప్రపంచముగాదు. సాధనాభ్యాసము వలన నిది యేర్పడినది. దానిపైననే అదినిలచియున్నది. ముహమ్మదు తానేమి చెప్పుచుండెనో అట్లే చేయుచుండెను. తానుమొదట

నాటిని యీచిన్న విత్తనము పెరిగి పెద్దదై తూర్పుదేశమున మహా వటవృక్షమైనది.

(ఇస్లాముయొక్క జీవము మహమ్మదు యొక్క ఆవేశమైయున్నది)

ఆయనకు దేవునియందుగల నమ్మికము, పరిశుద్ధాత్మ వలన కన్యక కుమారుని కనెనను మూఢభక్తి విషయ మాత్ర నికున్న నిరసనభావము, క్రీస్తుదేవుడు కాడని వాదించుటయు నాతనిని, యీ యిరువదియవ శతాబ్దివానిగా జేయుచున్నది. ఈ సరియగు నభిప్రాయములే, ఇస్లాము మతము ఆవేశ పూరితమగునదిగా జేసినవి. తనశక్తికొలది మహమ్మదుపోరాడెను తానుపడిన పాటునకు తగినంతటి ఫలమనుభవించి లోకమునే కాదు మరణమును జయించినాడు. మరణమున కాతడు వెరువ లేదు. జీవనమనగా దైవభీతియని మాత్రమాతడు తలంచు చుండెను. మరణ మాయనకు బాధకరముగా కనబడలేదు మాదియందు విజయమను నదిలేదు. మరణము తన మర్త్య దేహమునకు సంబంధించినదిగా యుండెను. ఆత్మమాత్రము అన్నివిధముల అభివృద్ధి నొందియుండెను. మహమ్మదు యొక్క ఆవేశమే ప్రస్తుతము యిస్లాము మతముయొక్క జీవమైయు న్నది. ఇదెప్పుడు అంతరించునో అప్పుడే యిస్లాముమతము జీర్ణించి శూన్యమగును. ఈ దినమువరకు ఆయన జీవించియు న్నాడు. ఎన్నోయేడ్లపరకు ఆయన ప్రదికియే యుండును. ఆ

యన ఇస్లాము మతమునకు పాలకుడును న్యాయమూర్తియునై యున్నాడు. వివిధ శాఖలు ప్రభలినను, మతసిద్ధాంతికుల ప్రచారములు వేరువేరైనను ఆయనఆత్మ యిస్లామువుతము అంతరించువరకుండి దాని స్థితిగతులను చక్కబెట్టు చుండును. ఆయనయొక్క శక్తి శాశ్వతమగు నాత్మ ధనమువలె తానేర్పాటుచేసిన మతమునందు సర్వదా జీవములతో యుండును. ఆయన దేహరూపమున మరణించినను ఆత్మయందు ఆయన జీవములతో యున్నాడు, వేళ్లతో ఆయనమనలను హెచ్చరించు చున్నాడు.

<u>మహత్తరమగు విజ్ఞానముగలవాడు</u> మానవ జీవితాంతరీయములయందును, జడప్రకృతి యందునుగల సూక్ష్మవిషయములను గ్రహింపగలిగిన మానసిక దీర్ఘదృష్టియు, అపరిమితమగుశక్తియు, యెంతకఠినమైన పనిచేయుటకైన దగినఓర్పుయు బలము మొదలగు శక్తులు గలిగి యుండిన వాడు విజ్ఞానపరుడందుమేని, నిశ్చయముగానివి యన్నియు మహమ్మదుయం అక్షరాల వర్తించుచున్నవి.

" ఓర్పు గలిగియుండుట కిచ్ఛగించుట " విజ్ఞానమని బఫ్ఫాన్ దొరగారనుచున్నాడు. అట్లైన, మహమ్మదు విజ్ఞానాగ్రగణ్యుడని తీరవలెను. ప్రపంచము నందలి మతము లన్నిటికంటె నుత్కృష్టమగు మతము నుత్పాదించినాడు. యేతద్

మతమును విశ్వసించువారి ఆత్మల కధిపతియై యున్నాడు, అట్టి యెడ ఆయన విజ్ఞానము నీతిసంయుక్తమైనది, మతావేశపూరితమైనదియునైయున్నది. తననియమితాశయమునుసీకరించుట యందాతని జీవితమంతయు భక్తి అనురాగములకొరకై కష్టపడుటయందే గడచిపోయినది. జనాంగములకు భగవంతుని సందేశము ఘోషించుటయే, యాతని యాశయమై యున్నది.

దేవునిపై నాతని విశ్వాసము, ఆయనను బిగియబట్టిన ఆకర్షణ శక్తి దేవుడై యున్నాడు. ఈ ఆకర్షణవలన, నాతని గుణములు కుదురుబడినవి, కష్టములయందు, క్లిష్టకాలమందు ఓర్పుకలిగినది; తనయనుదినచర్యల యందాతనికీ యాకర్షణమే దారిచూపి, హితవులొసగినది. ఈ శక్తివలననే యాతనికి, గౌరవము కలిగినది. ప్రజలాతనిని నమ్ముటకిదియే కారణము.

అరబ్బీయులును నాగరికతయు. అరబ్బీయులకు కలిగిన నాకరికత జ్ఞానాభివృద్ధి, సాంఘిక విజ్ఞాన పరిజ్ఞానము, వారియొక్క క్రిమశిక్షు మొదలగు ప్రవృత్తులతో సమానమగు సాంఘిక మానసిక, వైదికవిజ్ఞానము మనకు కలిగినట్లు దార్కాణము మైనది గలవా? ఐరోపాదేశము నేటివరకు, అంధకారమున బడికృతమై యున్నది. "మతాచార సిద్ధాంతములకన్న మానవునియొక్కవిద్య సముదాయముపై ప్రజలందరికి సహాయకరమైనదైతే, అట్టివిద్యనే యభ్యసింప వచ్చును" అనునది ముస్లిముల మూలవాఖ్యమైయున్నది.

విజ్ఞాన పరిశోధకులగు మస్లీములు.

సకలశాస్త్ర సారమూరసిన మహా విద్యావంతులైన ముస్లీములపట్ల, యూరపు కీషన్మాత్రమయిన కృతజ్ఞత లేకపో వచ్చును. లేకమరచియే యుండవచ్చును. అసం, అబుఅత్మర్, అబ్బేరుని ఆల్బేతర్, అనువారును వైద్య చింతామణియు, తత్త్వజ్ఞాన విశారదుండునగు అబుఅలి ఇబ్నెసినా అనబడిన అవిసెన్నా అనునాతడును, అరిస్టోటల్ అనబడిన మహా గ్రంథకర్తయొక్క విమర్శకుడగు కార్డొవా వాసుడగు అవరోస్ అనబడిన ఇబ్నెరుషాద్, అవర్ లేసనబడు ఇబ్నెబజ్జా మొదలు గాంగల వారి పేరులన్నియు వ్యర్థమై పోయినవా వీరందరు విజ్ఞానమండలము నందలి ప్రజ్వలితమగు నక్షత్రములు కారా? ఇంతలో మరపునకు వచ్చుచున్నదా? ఏమి, వారు చేసిన శ్రేష్టమగుపనులు వ్రాసిన పవిత్రమగు గ్రంథములు, వారినిగూర్చిన గౌరవము మాట తేటలక్రింద మాయమైపోవుచున్నా వా? కరుణా కటాక్షములేని కఠినమయిన యూరపునకీ విషయము లు జ్ఞాపకమునకురావు కాబోలును. గాలితూనికపరిమాణము ను గ్రహించినటువంటి వాడును, నేత్రచికిత్స గ్రంథకర్తయు గ్రీకు దేశస్తుల దృష్టిసిద్ధాంతము యందలి దోషములను చక్కజేసి నేత్రశక్తిని కనిపెట్టిన అల్ హెజ్జ్ అనునాతనిచరిత్ర అడు గంటినదా? ఘజాలియనబడిన యాలోచనపరుడు జ్ఞాపకము

రాదా? తన బాల్యావస్థ యందుండినపుడాతడిట్లుడివెను "నా యొక్క విద్యుక్తధర్మము, ప్రతి విషయమున సత్యము నెరుంగుటయే యని నాలోనేననుకొంటిని. అందువలన జ్ఞానమనగా నేమిటో నేను కనుగొనవలసి యున్నది."

నాయొక్క అనుభవమును బట్టియు, పైనుదహరింపబడిన కారణములవలనను, ఇస్లాము మతమువలన ప్రపంచమునకు గలిగిన ఉపకారములను మరచిపోలేను. విజ్ఞానరణరంగమున, సత్యము కొరకు యుద్ధము చేసి యుగముల పర్యంతము ప్రపంచమును నడిపించి కథనమున ధైర్య సాహసములను చూపి యోధులై నిలచిన వీరులందరిలో యిస్లాము మతస్థులు అగ్రగణ్యులగుచున్నారు. ప్రపంచమింకా అభివృద్ధి నందుచు విజ్ఞాన కౌముదియందు దాండవించుకొలంది, వీరుకూడా దానికను గుణ్యముగా ప్రాముఖ్యులగుచుందురను మాటవాస్తవము.

రెవరెండు బాస్వర్తు స్మిత్ పాదిరిగారిట్లు వ్రాయుచున్నారు.
[illegible] మహమ్మద్ అండ్ మహమ్మదానిసం నుంచితీసుకొనబడినది.
ఇస్లాముమతము అధములను అధిపులను జేయుచున్నది,

క్రైస్తవమత మవలంభించిన నీగ్రోజాతి వారికి కలిగను గౌరవముకన్న, ఇస్లాముమతము స్వీకరించెడు నీగ్రోవారి కధిక గౌరవము కలుగుచున్నదని, క్రైస్తవ సంచారులు,

చెప్పుచున్నారు. అట్లుచ్చరించుటకు వారికిష్టములేదు గాని సత్యమునెంత కాలము దాచగలరు?

కరకు మోటగు అఫ్రికా దేశమునందు, ప్రజలు నాగరకమగు బట్టలు ధరించుచున్నారు. విద్యా వ్యవసాయ సాకర్యములు మొదలగు ప్రజాసహాయ సంస్థలు విపులముగా ప్రభలుచున్నవి. ఇవియన్నియు ముస్లీము మతమువలననే కలిగినవి.

<u>ఇస్లాము మతము యొక్క విజయ.</u> ఏ మతమువలన మానవమాంసభక్షణము నిరోధింపబడి నరబలి యంతరించినదో, యే మతమువలన చదువుట, వ్రాయుట ప్రవేశమయ్యెనో యే మతము ప్రేమానురాగములకు కారణభూతమయ్యెనో యే మతమువలన, తాగుబోతుతనము, జూదము, అసహ్యమగు నాట్యములవలన నుద్భవముగుచున్న దుర్నీతి తొలగిపోయి సద్గుణములు ప్రభలుచున్నవో, నిరాడంబర జీవితమునకు ప్రశాంతి చేకూరుటకు; అసూయ; యీర్ష్య పగ మొదలగు దూరమగుటకే మతము సామర్థ్యమైనదో, యే మత యొక్క పత్రికా వైఖరి, యితరమతముల యెడల కరుణాపూరితమై యున్నదో అట్టిమతము శ్రేష్టమగు మతము.

అఫ్రికా దేశమునకు అధికముగా మేలుచేసినది యిస్లాముమతమా, లేక క్రైస్తవ మతమా, అని విచారించి చూచిన

యిస్లాము జనాంగమేయని తేలుచున్నది పరిశుద్ధమైనదియు, ఆదర్శప్రాయమైనదియు నగుమతమేదని విచారించిన యిస్లాము మతమే గోచరించుచుండును. చారిత్రికాంశముగా నైనను, నైసర్గికముగా నైనను, వివిధజాతి భేదములను బట్టిచూచినను, స్వజాతీయాభిమానములను గలిగి, యమానుష్యమగు దుర్బుద్ధులను దొలగదీయు మతమేదై యుండునాయని విచారించిన, ముమ్మాటికి యిస్లాము మతమేయని చెప్పవలసి యున్నది.

ముహమ్మదు చేసిన ఘనకార్యములు. మధుపాన నిషేదము జ్యూదనిర్బంధమువలన, యీపందొమ్మిది యవశతాబ్దియందలి క్రైస్తవ రాజ్యాంగములు చేయతల పెట్టుకొనిన క్రియలు ముహమ్మదు యెంతో కాలము క్రిందట నిర్వర్తించి ప్రపంచమునకాదర్శ పురుషుడగుచున్నాడు. ఈరెండు భయంకరమగు పాపములు యూరోపియనుల సంఘములందు పెరుగుచున్నవి

ఆపద్బాంధవుడు. అన్యోన్యాను రాగముయొక్క పరిమితిని గొలతవేసి కనుగొన వీలున్నచో, వాస్తవముగా; ముహమ్మదు సహోదరప్రేమగలిగిన స్నేహితుడని చెప్పినదప్పుగాదు. అయన హీనుడై యుండినప్పుడే, మక్కాపురమునందలి ప్రముఖులందరాతనిని చుట్టు తిరుగుచుండిరి ఆవయసున కలిగిన స్నేహబాంధవ్యము అతడుచనిపోవువరకు చెడిపోలేదు. ముహమ్మదు ఆవలీలగా ప్రజల నాకర్షించుచుండెను. తన స్వాగారమును కా

పాడుకొనుచుండెను. తనయొక్క భార్యాగుణలక్షణము లన్నిటిలోని విముఖ్యమైనవిగా కనబడుచుండెను. వీనివలన, ప్రజలు తెలియకయే ముహమ్మదు వైపునకు లాగబడుచుండిరి. తమకు అవమానములు కలుగునపుడీ గుణములే యాతనికి కొంతలో గొంత ప్రోత్సాహము కలుగజేసినవి.

ఇస్లాముమత వీర్యము, చాంచల్యమున, నశించనైయున్న యాత్మలను స్థిరీకరించు మతమిదియే. నాశనకరమగు ప్రపంచ వైషమ్యమునందు ప్రాముఖ్యముగా నిలువబడు శక్తియిదియే. జగదైకసోదర భావమున, ప్రతివిధమగు రంగు బేదములను, యెక్కువ తక్కువలను, జాతులను, మిశ్రమపరచు మతమిదియే. అశాశ్వతమునుండి శాశ్వతపదవికి గొంపోయి, మనోదృష్టి నున్నతపదవికి చేర్చునదియు, తగినభుక్తి దొరుకక కష్టముల, పాలైయున్న కర్షకులకు యిబ్బందుల యందు ధైర్యమును, లోకము తారుమారగు చుండగా నెమ్మదియు, క్లిష్టకాలాన మనో నిశ్చలతయు నొసగునట్టి మతము యిస్లాము మతము ఇవి మరేమతమున గానకావు.

ముహమ్మదు మానవహృదయములనేలినవాడు. రాజ్యాంగమును దైవాలయమును, తనయుర చేతగలిగిన భూపాలకుడునుమహా మతగురువునైయున్నాడు. ఆయన మహామతగురువైననుసామా

న్యముగా మతగురువులకుండు ఆడంబరములు లేవు. భూపాలకుం డైనను, రాజులకుండవలసిన సేనలాతనికి లేవు. సేనలు కాదుగదా తన దేహసంరక్షక భటులుకూడ లేరు. నివసించుటకు స్థలము లేదు. ఆదాయమింతయని నిలుకడలేదు. దైవశక్తి వలన రాజ్య మేలిన మహాపురుషుఁ డెండైన గలఁడాయని చూచిన, మహా మ్మదు మాత్రము కానవచ్చుచున్నాఁడు. ఆయన సర్వశక్తి గలవాఁడు. ఆయన మానవ నిర్మితమగు బిరుదములకన్న గొప్ప వాఁడు, ఆచారములకన్న నెక్కుడగు వాఁడు, న్యాయస్థాన ములయందు గోచరించు, నధికారమున కన్నను, శాంతియు తమగు నానతులకన్న నధికుఁడు. ఈ ఆడంబరము లన్నియు, వంశ పారంపర్యముగా రాజ్యమేలు రాజులకు, సుఖభోగ ముల యందలరారు, భూపాలకుల కంగీకారముగా యుండవ చ్చును. కాని స్వయంకృషి వలన రాజ్యమేలగలిగిన, సీజరు, క్రాంవెల్ నెపోలియను రాజుల కీవిషయములు చాలవు. వారు ఇట్టి పై వేషముల పై నాధారపడక, తమ జీవితముల ద్వారా ప్రజల నాకర్షించి యుండిరి. మహమ్మదు సత్యమున కై పోరాడు చుండెను. అధికార వైభవము కొఱకాతడెన్న డైన ప్రయాస పడలేదు.

<u>మహమ్మదు యొక్క అద్భుతము</u>, ఒక జనాంగమును, ఒక సామ్రాజ్యమును, ఒక మతమును, నిర్మించినవాఁడు మహమ్మదు

కాక మరెవరులేరు. ఇదిచరిత్రలో నాశ్చర్యాద్భుత కరమగు విషయము. తాను విద్యా విహీనుఁడై వ్రాయను చదువను కొద్దిగొప్ప తెలిసినవాఁడై, గ్రంథకర్తగా లెక్కింప బడుచున్నాడు. ఆగ్రంథము మహాకావ్యము, ధర్మశాస్త్రము, అనుదినప్రార్థనాగ్రంథము, వేదమునై యున్నది. సత్యమునందును, విజ్ఞానమునందును, శైలియందును, అన్ని గ్రంథములను మించిన గ్రంథమను యద్భుతపదవి నలంకరించు చున్నదని, ప్రపంచములో ని ప్రజలయం దాఱవ భాగముకొని యాడుచున్నది. తానుచేసిన యద్భుత మిదియేయని ముహమ్మద దనుచుచున్నాఁడు ఇదిశాశ్వతముగా నిలచునట్టి అద్భుతము. వాస్తవముగా యిదిఅద్భుతమే. తాను జీవించియున్న కాల పరిస్థితులను బట్టియు, తన శిష్యుల కాతనియందు గలభక్తి మర్యాదలను బట్టియు. దేవాలయ ధర్మకర్తల యొక్క చర్యలను బట్టియు. మధ్యకాలము నాటి భక్తుల యునికని బట్టియు విచారించి చూడగా, ముహమ్మదు అద్భుతములను చేయక యుంటయే మహాద్భుతము వలెనాకు తోచుచున్నది. ఆయన చెప్పినదెల్లయు చేయఁగలిగి యుండెను తనశిష్యు లాతడట్లు చేయుట సాక్షాత్కారముగా చూడగల్గిరి. ఆయన అద్భుతములు చేయుచున్నాడని తనశిష్యు లను చుండిరికాని, ఆయన కాదనుచు అద్భుతములు తాను చేయలేనని తెల్పుచుండెను. ఆయన నిష్కళంకతను నిరూపించుట కింతకన్న వేరేయేమి

సాక్ష్యము కావలయును. ముహమ్మదు తన మరణపర్యంతము స్వీకరించి నటువంటి బిరుదము "ప్రవక్త" మాత్రమే. ప్రపంచవిజ్ఞానులును సత్ప్రవర్తకులగు క్రైస్తవులును, మొన్న టికైన నాతడు వాస్తవముగా దేవునిచేత పంపబడిన ప్రవక్త యని ఒప్పుకొని తీరెదరని చెప్పుటకు సాహసించుచున్నాను.

రెవరెండు. జాన్ డేవెన్‌పోర్టుగారు.

(అపాలజీ ఫార్ ఖురాన్ అండ్ ముహమ్మదునుంచి వ్రాయబడినది)

ఆదర్శనీయమగువ్యక్తి గొప్పవారి పట్లనాతనికి గలమర్యాద పేదలయెడలి ప్రేమ, డాంబికులయెడల నాతని విచక్షణా ప్రవర్తనలవలన, నాతనికి, కీర్తి గౌరవములు కలిగినవి. అతడు తనయభిప్రాయములను చలామణి గావించగలుగుట కాతని కిగల వరములు కూడా సహాను కూలముగా నుండినవి. నిరక్ష రుడైననీతఁడు ప్రకృతియను గ్రంధము స్వభావసిద్ధముగా చది విన వాడగుటవలన తనశత్రువులు పన్నుచుండిన వివిధ యుపా యములకు తగిన యాలోచనలు చేయునంతటి దీర్ఘదృష్టియు సంకుచితమగు దృష్టిగలతనపేదశిష్యు లభిన్నాభి ప్రాయములు గ్రహించునట్లు సూక్ష్మదృష్టియు నాతని కుండెను. అతని సా మాన్యమగు వాఙ్మయగోష్టి అంగీకారమగు చిహ్నములును

ప్రేమాతిశయముల నుద్రేకింపజేయు నావేశములును, గల్గిన యాతని ముఖకమలము వలన, పటుతరముగ బలవత్తరమగుచున్నది. విజ్ఞానులను వశపరచుకొని విద్యావిహీనులను నడిపింపగల నధికారశక్తి యాతనికి నైసర్గికముగా లభించినది. స్నేహితునివలె నైనను, తండ్రివలె నైనను, యాతడు మనపట్లనడచుకొను చున్నప్పుడు, తనమెత్తని హృదయమును దాచుకొనలేకపోయినాడు. గృహస్థమున, సాంఘికమునయగు సమస్యలు పరిష్కరించునపుడు తనసహజ కరుణాకణాక్ష పూరితమగు హృదయమున కనుకూలముగా ప్రవర్తించుచు, ప్రవక్త నిర్వర్తింప వలసిన ధర్మములలో నించుకైన నోరబోనీయలేదు. విజ్ఞానులు నిరాడంభరముగా జీవించుట సహజమైనను, యీతడు మాత్రము, యింటియందలి సామాన్యమగు పనులుకూడ చేయ వెనుకాడలేదు. అరేబియా దేశమునకు ఏలికయై తన పాదరక్షలను, కరకుమోటగు ఉన్ని బట్టలను తానే బాగుచేసుకొనెను. పాలుపిదికెను, ఇల్లువాకిలిఊడ్చెను. పొయ్యిరాచబెట్టెను. అనుదినహారము, కర్జూరఫలములు మంచినీళ్లునై యుండెను. పాలుతేనెలాతనికి పరమాన్నము తాను ప్రయాణము చేయునపుడు తనసేవకులకు తన భోజనముపెట్టుచుండెను. దాతృత్వమును గూర్చి తాను పలుమారు మాట్లాడుచుండిన హెచ్చరిక హితవుల యందలి సత్యము ఆతని మరణానంతర మాతని బొక్కసమునందొక్క నాణ్యముకూడలేకపోవుట ద్వారా బలపడినది.

పట్టుదల. సత్యము. ఈ నిజమగు ప్రవక్త విషయము, తామస్ కార్లైల్ చెప్పినమాటలు, అమూల్యమై, మూలమును గ్రహింప గలుగునవియు నైయున్నవి. అవేవన :— "దీర్ఘదృష్టిగల్గి శ్యామలమగు విశాల నయనములు గల్గిన యీవన్యకుమారుఁడు, ఆశాభ్యుదయమే కాక నితరములగు సభిప్రాయములను కూడా కలిగియున్నాఁడు. ప్రకృతిచే, నిష్కళంకముగానుండు నట్లేర్పాటు చేసుకొనబడిన నీతఁడు నిష్కళంకులగు మహాపురుషుల నొకఁడును, నెమ్మదిగలిగిన మహాత్ముఁడునై యున్నాఁడు. సామాన్యముగా ప్రజలు సిద్ధాంతములను, కింవదంతులను ఆధారముగా గలిగి పనులుకొనసాగించు చుందురు. ఈతడట్లుగాదు, నిజానిజములతో తనఆత్మను సంధింప జేయుచుండెను. జన్మరహస్య మాతని దృష్టిని మిఱుమిట్లు గావించినది. దానియొక్క భయంకరత్వము, దాని హడావిడి, జన్మయను నేనుఉన్నాను ఉన్నాను అను వాక్యమాతని మాటుపర్చలేక పోయినవి. ఇటువంటి సత్యమాతని యందున్నది. ఇదియే కొంతవరకు దేవత్వము. ఇటువంటి మానవుని పలుకు, ప్రకృతి మాతయొక్క పిలుపైయున్నది. ప్రజలీ పలుకు వినవలెను. ఇదివినకున్న నేదియు వినరాదు. ఇదికానిదంతయు వ్యర్థము. నేనేమై యున్నాను అనుప్రశ్న అతని హృదయములో యెల్లపుడుండెడిది. ప్రపంచమని ప్రజలనుచున్నటువంటిదియు, నేను జీవించుచున్నటువంటిదియునగు నీని రామయమగు వస్తువే

మిటి? మరణమన నేమిటి నేను దేనినిమాత్రము నమ్మవలయు? నేను చేయవసిన దేమిటి? అని ప్రశ్నించు చున్నాఁడు. సీనాయి పర్వతములైనను, హోరాకొండలైనను; నిచ్చేష్టితమగు నాపరి సరి ప్రాంతములైనను ప్రత్యుత్తర మీయలేదు. ప్రతిబిం బించు చుండిన నక్షత్ర మండలంబును గల్గిన, వైశాల్యమగు నంబుదవీథి ప్రత్యుత్తర మీయలేదు. దేవుని ఆత్మావేశము గల్గిన మానవుని ఆత్మ యింతటికి ప్రతి జెప్పవలయును.

మానవ సేవపరిశుద్ధతసహోద్ధాతము

పరిశుద్ధత కొఱకు మీరు మీముఖమును తూర్పు పడమటకు త్రిప్పుటలేదు. కాని యే మానవుఁడు దేవునిని అంత్యదినమును, దేవదూతలను, వేద గ్రంథమును, ప్రవక్తలను, నమ్ముచు, దైవము నభిలషించుటకై ధనమును వ్యయము జేయుచు, బంధువులకు, అనాథులకు, నిరాధారులకు, సన్మార్గ ప్రవర్తకులకు, ధనసహాయ మొసగు చుండునో యట్టిమానవుని హృదయమునందు గల పరిశుద్ధ కొఱకు మీరు మీముఖములు త్రిప్పుచున్నారు. ఎడతెగ ప్రార్థన చేయువారు' ధార్మికులు, ధర్మశాస్త్రము నామోదించువారు, కష్టములయందు, క్లిష్టకాలమందు, విపత్కాలమందు, శాంతత వహించువారు, వాస్తవముగా సత్ప్రవర్తకులు. వారేదైవభీతి గలవారు.

యుద్ధములయెడల ముహమ్మదు హితవు.

గ్రీకు సామ్రాజ్యపు చక్రవర్తియగు హెరెక్లియసు పరిపాలనమున, షేర్ హీల్ అను నొకడు, దమస్కసుపురమునకు సమీపమునయున్న బోస్రా ప్రదేశముయొక్క గవర్నరు యొద్దకు ముహమ్మదుచేత పంపబడిన రాయభారిని చెరసాలలో బంధించి చంపించెను. మూడువేల సైన్యము, గ్రీకుదేశముపై దండెత్తి, అత్యున్నతుండగు అల్లా నామము పేరట యుద్ధమునకు సిద్ధముగా నున్నప్పుడు ముహమ్మదు వారికీహితవులొసంగెను.

" నాకు శత్రువులు చేసిన ద్రోహమునకు ప్రతికూలముగా పగదీర్చుకొనునప్పుడు, యిండ్లలోనుండు సేవకులను హింసించవలదు, స్త్రీలకెట్టిహాని చేయవద్దు. పసికందులను, యుద్ధమునకు వెరసి పరుగిడు పిటికిపందలను చంపరాదు. యుద్ధమునకాలిడని, కాపురస్థుల గృహములను ధ్వంసము చేయరాదు. వారిజీవనోపాదికి కారణభూతమగు దేనినిఅటంకపరచవద్దు. వారిఫలతరులను నరికివేయకుండి, వానివలన, శిరియాకు మంచినీడ కలుగుచున్నది. చూచుటకందముగా నున్నవి. "

ప్రవక్తయు। జాతీయోద్ధారకుండును,

ప్రత్యేకమగు మానవుండను, ముహమ్మదు తనకుటుంబమునకు ప్రవక్తగా మారునట్లు తానే సాధించెను. సామాన్యమగునొక అరబ్బీయుడై యుండియు, ముహమ్మదు చెదిరినటువంటిన్ని, నిరుపేదలైనటువంటి,

కట్టబట్టలులేక, తినతిండిలేక పరితపించుచున్న తనదేశజనులను, సమకూర్చి, విధేయులగునట్లుచేసి, వారికినూతనాభిప్రాయములు, నూతన ప్రవర్తనలనుగరపి, ప్రపంచమందు వన్నెకెక్క జేసెను. ఒకముప్పది యేండ్లలోపల యీ నూతన విధానము, కాన్స్టాంటినోపిలు చక్రవర్తినోడించి, పర్షియాదేశపురాజులను పటాపంచలు గావించినది. సిరియా, మెసపోటేమియా, ఐగుప్తుదేశములను లోంగదీసి, తనపరిపాలనము, అట్లాంటికు మహాసముద్రమాదిగ, కాస్పియను సముద్రము ఓక్సనువరకు ప్రభలజేసినది. ఇవ్విధముగ పన్నెండు శతాబ్దములవరకీ యెల్లవలవ రకు తనదిగ్విజయమును పెంపొందింప జేసినది. స్పెయినుతప్ప, నేటివరకు, ఉత్తరఆసియా, మాధ్యమిక ఆఫ్రికా, కాస్పియన్ సముద్రపుటద్దరి ప్రదేశముకూడా, ముస్లిము ప్రభావము క్రిందనే యున్నవి.

వీరుడును ప్రవక్తయునగు మహమ్మదు ప్రభావమిటువంటిదైయున్నది. ఆయనతనజ్ఞానమువలనను ఉద్రేకమువలనను ఒకమతమును ఏర్పాటుజేసెను. అదిపారసీక మతము జీర్ణించి యేనలుపురో దానినామోదించునట్లును, భారతదేశముపై దండెత్తి, పూర్వపు బ్రాహ్మణ్యమును, బౌద్ధమత సిద్ధాంతమును, గంగానది కావలివరకు దరిమివేయగలిగినది. అంతేకాదు, క్రైస్తవులచేత నాక్రమింపబడిన, తనమొదటి పరగణాలను స్వీక చుకొని, దినప్రవర్ధమానముగా, తూర్పు దేశములను, ఐగ

నుండి, జిబ్రాల్టరు వరకుండిన రోమనువారి యనధీమందున్న ఆఫ్రికాను స్వాధీనపరుచుకొని, స్పెయినుదేశము నందలి అధిక భాగము నావరించుకొని, రోముపట్టణమునకు భీతిగొల్పునదైన లోయరు యొక్క సరిహద్దులవరకు ప్రభలి, కడకు దిగ్విజయముతో, కాన్‌స్టాంటినోపిలు యొక్క రోము నగరమున స్థిరపడగలిగినది.

అతని పుత్రుని మరణము తనయద్వితీయ కుమారుడగు ఇబ్రాహీము చనిపోవుచు మరణ శయ్యపైనున్నప్పుడు, సూర్య గ్రహణము కలిగినది. వైకుంఠముకూడా, దుఃఖమునందు పాల్గొనుచున్నదను విషయము ప్రజలందరు గ్రహింప గలిగిరి. తనమూఢజనులకు కలిగిన యీమూఢ విశ్వాసమును, బలపరచక, తనకు కలుగుచున్న కీర్తికిజేయూతనీయక, వారిపామర భక్తిని బదిలపరచక, వారితో నిట్లనుచున్నాడు, "పుర జనులారా ! ఆలకించుడి, సూర్యచంద్రాదులు దేవుని హస్తకృత్యములు, మర్త్యుల పుట్టుచావులను ఘోషించుటకవిమాటు వడవు, గ్రహణమొందవు."

ఖురాను గ్రంథము యొక్క రామణీయము. పూర్వదేశమునందలి సారస్వతమునందు ఖురాను గ్రంధముచక్కని కావ్యగ్రంథము. అరబ్బీభాషయందలి గ్రంథములన్నిటికిది, ప్రాముఖ్యమైన గ్రంథము. దానియందు, చక్కని శైలి, దీర్ఘమగు నూహాభిప్రాయ

ములుగలవు. అంతియగాక, సాహసమును విజృంభించునదై, చదువ జదువ రుచులనీనుచు గొంయతు, అనుమహా పురుషుని సహా ఆకర్షింప గలిగిన దైయున్నది.

అరబ్బీయులు, ప్రపంచగురువులు. అదునాతన, సనాతనకాలములకు సంభంధము గల్పించువారు, అరబ్బీయులగు శాస్త్రవేత్తలైయున్నారు, ఏషియాలో సరాసీనులును, స్పెయినులో మూరులును, సారస్వత పాండితియందు ప్రముఖులై ప్రభలియుండిరి.

మోషేము అనునాతడిట్లనుచున్నాడు "పదియవశతాబ్దియందు, ఐరోపాఖండము, దుర్భరమగు నందకారమున మునిగి తేలుచుండెననియు, నట్టికాలమున, లాటెనుభాషకు ప్రాముఖ్యతయుండెననియు, నాకాలము కఠినమగుకాలమని పరిగణింపబడుచుండెననియు, సముదాయముపై ప్రజలభిప్రాయపడుచున్నారు. ఆకాలపు విజ్ఞానము, సామాన్యమగు తర్కవాదమునను, భాషాఉచ్చారణముననను కలసిపోయి విశేషమగు తెలివి తేటలనుకనపరచకుండెను. మానవజ్ఞానమంతయు నింతియేయని వారనుకొనుచుండిరి, ఇదియిట్లుండగా. అరబ్బీయులగు విజ్ఞానులు, స్పెయిను, ఇటలీ. దేశములయందు, యెన్నియో పాఠశాలలకు విద్యాన్వేషణమై వేంచేసి, నేర్చుకొని, క్రైస్తవ బడులయందావిద్యను ప్రవేశపెట్టుచుండిరి. గణిత, మానసిక, జోతి

ష్య, వాస్తుశాస్త్రములు, పదియవశతాబ్దినుండి యూరపున ప్రబలుచుండెను గాని, అవియన్నియు అరేబియా బదులనుండి, స్వీకరించినవేయని చెప్పవలసియున్నది. స్పేనుయిదేశము, మీాదుమిక్కిలిగా, నీవిద్యలకు నిలయమై యుండెను. "ప్రస్తుతపు యూరపు, తనయందు మొదట విజృంభించిన, కవిత్వాంకురము, రసపోషణము, అరేబియా వారిదనిగ్రహించి, కృతజ్ఞత గలిగియుండ జెల్లును.

స్పెయిను దేశమునందలి ముస్లీములు. ముస్లీము సామ్రాజ్య మహాభవనముయొక్క కడపటి శిథిలావస్తను విచారించిన వారెవరు కన్నీరు గార్చకుందురు? వారేలిన యెనమిది శతాబ్దములయందు, దుండగములులేక, కారణరాహిత్యముగా రక్తముచిందించక, చరిత్రకారులు వ్రాసినతెరంగున, ధైర్యసాహసములగల్గి, న్యాయపరిపాలనజేసిన విధానముల దలపోసిన నెవరిగుండెలవిసిపోవు? శాస్త్రవేత్తలను గ్రంథ బాండాగారములను, గణితశాస్త్ర గ్రంథములను, మహాకవిత్వములను, యేడునూరుల సంవత్సరములు వ్యయప్రయాసల కోర్చివ్రాసిన పవిత్రమగు పుస్తకములను, అగ్నికాహుతిగావించి భస్మీకృతముగావించి, తమపట్ల దయారసములను జూపించినవారి యెడల నధికమగు క్రౌర్యమునుజూపి, జాతీయాధికారమును నాల్గుపాదముల నడిపించుచుండిన క్రైస్తవమతగురువుల చర్యలదిలకించిన, నెవరికన్ను లెఱ్ఱబారవు?

సరుతామస్ కారులైల్.

[హీరో అండ్ హీరో వర్షిప్] నుండి వ్రాయబడినది.

1. మహమ్మదు యొక్క ప్రవర్తన. సాధారణముగా బాలకులు నేర్చుకొనునట్టి పాఠశాలశిక్ష మహమ్మదుకు లేనేలేదు. మహమ్మదుకు బొత్తిగా వ్రాయుటయే తెలియదఁట. కాని, బాల్యమునుండి యీతఁడు ఆలోచనపరుఁడని పేరుబొందినవాఁడు. అతనిస్నేహితులాతనిని (అల్లమీన్) విశ్వాసముగలవాడనుచుండిరి. మనోవాక్క్రియలయందు త్రికరణశుద్ధిగా సత్యవంతుఁడును నమ్మకస్తుడు నైయుండెను. ఆయనకు ప్రతిదానియందు సత్యమున్నట్లు తనపరిచరులు గ్రహించుచుండిరి. కారణములేక మాట్లాడు వాడుకాడు. పలికిన, సత్యము పలికెడువాఁడు, వివేకముతో మెలిగెఁడువాఁడు. చర్చించు విషయమును చక్కగా విమర్శించువాఁడు, అతని జీవితమువలన నాతఁడు దృఢమైన వాఁడును, సోదర ప్రేమగలవాఁడును, కలసిమెలసి తిరుగుచనుండువాఁడు నైయుండునట్లు తేలెను.

2. అతని నిరాడంబర జీవితము. అతని యింటిలోని వ్యవహారములన్నియు నిరాడంబరముగా జరిగిపోవుచుండెను. అతని అనుదిన ఆహారము రొట్టెయు నీళ్లునైయుండెను. కొన్నిసారులు, నెలలకొలది, యింటవంటయే లేకుండెడిది. తనవస్త్రములు తానే

కుట్టుకొనుచు, తనపాదరక్షలు తానె సవరించు కొనుచుండెనని ప్రజలనుచున్నారు. పేదవాడు, కష్టజీవి, సరియైనభోజన సామాగ్రిలేనివాడు. అతడు దుష్టుడుకాడు. అతనియందు సుగుణములున్నవి. ఇరువదిమూడు సంవత్సరములాతనితో కలసి మెలసి తగవులాడుచుండిన అనాగరికులగు నరబ్బియు లాతనియందు సుగుణములులేకున్న మర్యాదచేసియుండరు. వారు మోటువారు. ఎల్లప్పుడు తగవులాడువారు. ఉత్తమగుణములు లేనివాడెవడు, వారినిస్వాధీన పరచుకొనలేడు వారాతనిని పవిత్రునిగా నేలపరిగణించిరని మీరు సన్నడుగవచ్చును. ఆయన, వారి యెదుట ముఖాముఖిగా నిలువబడి, తనవస్త్రములను దానేకుట్టుకొనెను తన చెప్పులు తానె సవరించుకొనెను, జగడములయందు ముందంజవేసెను, న్యాయతీర్పు తానేగావించెను, ప్రజలను ప్రచండముగా సాగించెను కానిచాటున దాగుకొని రహస్యముగా నేదియుజేయలేదు, యివియన్నియు వారుచూచియుండవచ్చును. అందుచేత వారికిష్టమున్న పేరుచేత నాతనిపిలువనిండు. ఇతనికి తనప్రజలు విధేయులైనట్లు, సర్వాధికారమును గలిగిన యేభూపాలకునికైన నాతనిప్రజలు లోబడియుండలేదు. ఇరువదిమూడు సంవత్సరముల కఠినజీవితకాలమున దిగ్విజయముగాంచి వీరుడైనట్లు నేనుగ్రహించుచున్నాను.

3. సూత్రనోధయమై మహిమ ప్రవేశమైనది. అరబ్బీ జనాంగమునకిది, చీకటినుంచి వెలుగున జన్మించిన దినమైయున్నది. దీని

వలననే అరేబియా జీవించగలిగినది. వారు నిరుపేదలుగా నై లకాపరులు, ఆ కొత్త త్రినుండి బహిరంగపడక, యెడారిలో సంచరించుచుండిరి. వారికొక అకాశ పీఠము జన్మించెను. తృణీకరింపబడినవాడు సిప్రుడాయెను, తృణమాత్రునిగా నెన్నబడినవాఁడు ప్రపంచమునకగ్రగణ్యుఁడాయెను. ఒకశతాబ్దిలోపల, గ్రెనాడానుంచి ఢిల్లీవరకు, అరేబియా పెరిగిపోయినది. సాహసమును, శౌర్యమును, మేధచ్ఛక్తిని, పరాక్రమమును గూర్చి విచారించిచూచిన అరేబియాయందే కడుదీర్ఘకాలము నుండి యునికి పట్టియున్నట్లు గ్రహింపగలము. విశ్వాసము జీవనోత్పదిరైయున్నది. విశ్వాసము దృఢపడినవెంటనే, యేజనాంగమైననూ ఫలదాయకమగు చరిత్రముగల్గి, ఆత్మావేశముగల్గి, ఔన్నత్యపదవి నందుచున్నది. అరబ్బీయులకొకవైపు మానవుఁడగు ముహమ్మదు అభివృద్ధినందిన నూరేండ్లనొకవైపు పెట్టి చూచిన నేమి గోచరించుచున్నది? చూరరాని మహాంధకారమున నొక్కయగ్నియణువు పడినట్లుతోచదా? కాని, ఆ బయమదాంధకారము అగ్నికాహుతియై, జ్వాలలవీచికలు, గగననై శాల్యము నావరించి ఢిల్లీనుంచి గ్రెనాడా వరకు నావరించుటలేదా? ఉత్తమపురుషులు, గగనమును జీల్చుకొనివచ్చు మెరపు తీగవలె నుందురు. తక్కినవారు, బొగ్గువలె సిద్ధముగా నుండి, మెఱుపుతీగవలన కాల్చబడి, వారుకూడా ప్రజ్వలించుచుందురు.

4. ఖురానుయొక్క నిజత్వము. అన్నిటికి పైగా నిష్కాపట్య మున్నతమగు లక్షణమై ఖురానుయందు తాండవించుచున్నట్లు నేను గ్రహించుచున్నాను. ఈకారణమువలననే, కరకుమోటగు అరబ్బీయులు దానినామోదింప గలిగిరి. ఏగ్రంథమునకైనను యీగుణలక్షణము మిగుల వన్నెదెచ్చునదైయున్నది. ఖురాను నందనేక సుగుణములున్నవి. నిజమునకేమిగాని, సరియైన లక్షణము యీగ్రంథముననే గలదు.

సరు విల్లియం మ్యూరుగారు.

(లైఫ్ ఆఫ్ ముహమ్మదు) నుంచి

ముహమ్మదుయొక్క నిష్కాపట్యమునకు సాక్ష్యము.

మొదటి యిద్దరు కలిఫాలగు, అబుబకర్, ఉమ్మర్ అనువారలకు ముహమ్మదుపైగల విశ్వాసము, పట్టుదల, అనురాగములే, ముహమ్మదుయొక్క నిష్కాపట్యమును నిరూపింపలవు. వారు తమకీతనిపై గలవిశ్వాసము, సహేతుకమైనదా దాయని, పలుతెరంగులవిమర్శించి, పరీక్షించి, యెంతోకాల మాలోచించి, కడకాతనిని వెంబడించిన కారణమున, వీరివిశ్వాసమున నెట్టిలోపముండ జాలదని దృఢముగా జెప్పవచ్చును ముహమ్మదు నడవడికను నేనెల్లప్పుడామోదించుచుందును. కలీఫాలనమ్మకము నానమ్మకమును బదిలపరచుచున్నది.

తనగర్భశత్రువులను మన్నించిన విధము. తన నిరంకుశాధికారమును విచ్చలవిడి సాగించినను, న్యాయమును మాత్రము తప్పలేదు. తనకు లొంగిపోయిన శత్రులయెడలకూడ దయగలిగియుండెను. దేవునిచేత పంపబడిన ప్రవక్తనని చెప్పుచుండగా దానికి ప్రతికూలముగా మక్కావారు యెన్నియో విధములదుండగములు చేసి యెడతెగక నాతనికి విరోధముగా పోరాడినను వారాతనికి స్వాధీనులైనపిదప, తనపగదీర్చుకొనుటకు వారికేలాటిహింసగావించలేదు, వారిరక్తము చిందించలేదు, వారియిండ్లుకాల్చలేదు. కొందరు, నరహంతకులనుదప్ప, తక్కిన శత్రువులనందరిని క్షమించి, వారుచేసిన క్రియలు, దోపిడీలు, హత్యలుమొదలగు హింసలనన్నిటిని జ్ఞాపకమునకు దెచ్చుకొనక, తన గర్భశత్రువులను సహితము, స్నేహితులవలె భావించెను. తనకు ప్రతికూలముగా యుండిన మదీనా వాస్తవ్యులైనను, అబ్దుల్లానైనను, నిరసించలేదు, వీరనేక సంవత్సరము లానికెదురాడిరి. దానినిజ్ఞాపకము చేసుకొనలేదు. పలుతెరంగులగు గోత్రముల వారు, పూర్వమాతనికి చెప్పరాని శత్రువులై మెలగినను, వారి స్వాధీనులైనపిదప, దయాపరుఁడై మెలగెను.

చరిత్రలో ముహమ్మదుకు సమానులు లేరు. గురుదైవమును నిరసించు జనాంగమునకు పశ్చాత్తాపమునునేర్పి, నిరుత్సాహముకలుగునపుడుత్సాహపూరితుఁడై పదమూడుయేండ్లు హింసలకోర్చి తిట్లకు వెరువక, తనస్థిరమైన భక్తినిబదిల పరచుకొనినటువంటి

అరేబియా ప్రవక్తకు, చాటెయగు మహాపురుషుఁడు ప్రపంచ చరిత్రయందెం దైనను గానరాఁడు. విశ్వసించిన, యేపదుగురు స్త్రీపురుషులనో కలిగి, భావికాలమున కలుగబోవు విజయమును గూర్చి దృఢనమ్మకముకలిగి, అవమానములను, భయోత్పాత ములను, క్లిష్టపరిస్థితులను నెమ్మదిగా సందించెను, దూర దేశము నదనకు శరణ్యమున్నదను వార్తవినినపుడు, తనయనుచరులంద రచ్చటికి సురక్షితముగా చేరువరకుండి, పిదప, కృతజ్ఞతలేని జగడగొండి ప్రజలమధ్యనుండి మాయమైపోయెను.

ఇస్లాము మతమువలన లాభములు. మహమ్మదు, మానవకోటికి, యిటువంటి దుర్భరపరిస్థిల సహించి, జయించి, పోవుచు, విడ చినలాభము లేమైయున్నవి? అరేబియాను, యేండ్లకాలది ఆవ రించియుండిన, పూర్వాచారములగు మూఢభక్తి యంతరించి పోవుట, 'ఇస్లాము మతయుద్ధదుందుభీ మ్రోతకు తాళలేక విగ్రహారాధన దిక్కులకెక్కినది. దేవుఁడు ఒకడేయనియు, ఆయన సర్వదాపవిత్రుఁడనియు, సర్వలోకములయందు సంచ రపగలభగవానుఁడనియు, అరబ్బీయులు నమ్మగలిగిరి. మహమ్మదుకుండిన నమ్మకమిదియె, ఇస్లాము అనగా, దేవుని యిష్టమునకు సంపూర్ణముగా సమర్పించుకొనుటయై యున్నది. ఇస్లామును నమ్మువారు యీసత్యము నామోదింప వలయును. సాంఘికముగా నాతనియందు సుగుణములు లేకపోలేదు. సో దరప్రేమ విశ్వాసులయందుద్భిజమైనది శిశుహత్యని షేదింప

బడినది. అనాదబాలకులు సంరక్షింపబడిరి. బానిసలు న్యాయమునకు పాత్రులగుచుండిరి, మధుపానము నిషేధింపబడినది. ఇతర జాతులవారినిమించిన, మధుపాననిషేధము, మాయందు కలదని ఇస్లాము మతమువారు గర్వించవచ్చును.

మీత్ యొక్క బిషపుగారగు రిచ్చరుపోకోక్

[డిస్క్రిప్షన్ ఆఫ్ ఈస్ట్ అండ్ అదర్ కంట్రీసు మొదటి వాల్యూము]

నుండి వ్రాయబడినది.

మహమ్మదు యొక్క సహనభావము. (పరిశుద్ధుడగు ప్రవక్త సీనాయి పర్వతములపై నివసించు, సన్యాసులకును, క్రైస్తవులందరికి నొసగిన పత్రమువలన, నాతని సహనభావము నిరూపింపబడుచున్నది.) అది యీదిగువ నుదహరింప బడివది.

దేవుడుసర్వోన్నతుడు. సర్వమునేలుచున్నాడు. ఆయన ద్వారా ప్రవక్తలందరు జన్మించినారు. దేవుడన్యాయస్థుడని చెప్పుటకాధారమేమియులేదు. అబ్దుల్లా కుమారుడును, దేవుని పంపున వచ్చినవాడును, ప్రపంచముయొక్క సంరక్షకుడును, మానవుడనగు ముహమ్మదు తనకొసంగబడిన బహుమానములవలన, యీ పత్రికను, తన స్వంతజనులకును, తన మతము

వారికిని వ్రాయుచూ, క్రైస్తవ జనాంగములకొఱకును. క్రీస్తు జనాంగమగు నజోరియులకొఱకును, వారు పేదలై, ఘనులైన, గౌరవనీయులైనకాకున్నను, న్యాయముజరుగునని వ్రాసినాడు.

1. నాజనులలో నెవడేని, యీ పత్రికనందలియే యొప్పందమునైనను ఉల్లంఘించ దలంచిన యెడల దేవుని ఒప్పందమునకు ప్రతికూలముగా నడచుచున్నాఁడు, విశ్వాసమును పాడుజేయుచున్నాఁడు, అట్టివాఁడు రాజైనను, నిరుపేదయైనను, శాపగ్రస్తుఁడగుచున్నాడు.

2. క్రైస్తవ సన్యాసులు, పర్వతములయందైనను, తిప్పలయందైనను, గ్రామములయందైనను, మఱేప్రదేశమందైనను, లేక సముద్రము పైనిగాని, యెడారిలోగాని, దేవళమునందైనను, ప్రార్థనాస్థలమందైనను విడిదిదిగినచో, నేనువారి మధ్యనిలచి, వారినికాపాడి సంరక్షించెదను, వారివస్తువులను కాపాడెదను, నాజనులందరితో నేకీభవించివారిని రక్షించెదను. ఏలయన, వారు నాజనులలో నొకభాగమైయున్నారు. వారివలన నాకు గౌరవము కలుగుచున్నది.

3. అధికారులందరికి నేనానతిచ్చునదేమనగా, వారివలన నెట్టి సుంకముగాని, పన్నుగాని, స్వీకరింపవలదు. అట్లిచ్చునటు బలవంతపెట్టరాదు.

4. వారిన్యాయమూర్తులను, గవర్నరులను, మార్చవలయునని కోరవలదు, వారువారిస్థానముల యందుండ వలయును.

5. వారుదారులలో పోవుచుండగా వారినెవరు అటంకపరచరాదు.

6. వారికెట్టి దేవాలయములున్నను, వానినికూల్చరాదు.

7. ఈ నా ఆజ్ఞలను కొట్టివేయువాడు దేవుని ఆజ్ఞలకు ప్రతికూలముగా నడచుచున్నాఁడని గ్రహింపవలయును.

8. అదియునుగాక, వారిన్యాయాధిపతులైనను, గవర్నరులైనను, సన్యాసులైనను, సేవకులైనను, శిష్యులైనను, మరెవరైనను సుంకపుపన్నియ్యవలసిన పనిలేదు. వారినెవరు కష్టపెట్టరాదు, ఏలయన, వారికి నేనుసంరక్షకకర్తనైయున్నాను, వారు భూదిగంతముల యందెందుండినను సరె, వారేకాక వారి భుక్తమైన వన్నియు, నేను వ్రాసియిచ్చిన పత్రిమునందుకాన, వారిని కష్టపెట్టరాదు.

9. పర్వతములపై నేకాగ్రజీవితమునసుండు వారియొద్దనుండి కమైనను పదియవవంతైనను స్వీకరింపరాదు. ముస్లీములెవరైనట్లుచేకోనవలదు. ఏలయన వారుతమ జీవనోపాది మాత్రివ సంపాదించు కొనుచున్నారు.

10. పంటలు సమృద్ధిగా పండినకాలములలో, ప్రతివాడు తనకు కలిగిన ధాన్యమునుంచి, కొంత వారికి దానము చేయ వలయును.

11. యుద్ధకాలమందైనను వారిపనిపాటల కాటంకము కలుగనియ్యవలదు. యుద్ధము జేయ బలవంతపెట్టరాదు. సుంకము కూడా తీసుకొనవలదు.

12. వాస్తవ్యులైన క్రైస్తవులలో ధనవంతులై వ్యాపారము జరుపుచుండినవారు 12 దేనారములు మాత్రము సుంకమియ్యవచ్చును.

13. ఇదితప్ప వారివలన మరేమియు పుచ్చుకొనరాదు. ఇది దేవుని ప్రచండమగునాజ్ఞ. ఏలయనగా, దైవవాక్కు యిట్లుండు చున్నది. " దేవునివలన పంపబడిన గ్రంథములను సన్మానించు వారిని కష్టపెట్టక, వారియెడలదయగలిగి, మీ మంచివస్తువుల ను వారికిండు, వారితో ముచ్చటించుడి యితరులెవరైనను వారిని కష్టపెట్టకుండునట్లాటంకపరచుడి.

14. క్రైస్తవస్త్రీ, ముస్లీమును పెండ్లాడిన యెడల నట్టిస్త్రీని దేవాలయమునకు పోనియ్యక, తనప్రార్థనలు చెప్పుకొననియ్యక ఆటంక పరచక, తనమతమునకు భిన్నము కలుగునదేదియు చేయరాదు.

15. వారి దేవాలయములను సవరింప కుండునట్లాటంక పర చరాదు.

16. ఈహితవులకు ప్రతికూలగా ప్రవర్తించువాఁడు వాస్తవముగా దేవునికి ప్రతికూలుఁడై యున్నాడు. ఏలయన, నీయొప్పందము దీనిమూలముగా వారికిచేయుచున్నాను.

17. వారితో నెవరును యుద్ధము చేయవద్దుగాని, వారికొఱకు ముస్లీములందరు యుద్ధము చేయవలయును.

18. నాజనులెవరైనను, దీనికి వ్యతికూలముగా, ప్రళయకాలమువరకు చేయకుండ వలయునని, దీని మూలముగా నేను శాసించుచున్నాను.

(పదియారుగురి చేవ్రాలు)

3 వ మొహరం 2 వ హిజిరినాడు వ్రాయబడినది.

ప్రొఫసరు టి. డబ్ల్యు. ఆర్ నాల్డు.

(ప్రీచింగ్ ఆఫ్ ఇస్లాము). న. చి.

ఇస్లాముసంఘలి గురుపీఠము, ముస్లీమునకు, దేవునికి, నడుమ నొకట్టిమధ్యవర్తిలేనందున, ప్రతివ్యక్తి తనరక్షణకుదానె పూచీపడవలసి యున్నది. అందువలన, తనమతాచారములు నిర్వర్తిం

చుటయందు మిగుల శ్రద్ధవహించును, మతసత్యములను, గ్ర హించుటయందును, తనవిశ్వాసమును కార్యరూపమున జూపు టయందును వెనుకాడడు. ఇత్తెరంగున ముస్లీమేతరుల ప్రత్యక్ష మున నొకపరిపూర్ణమైన వ్యక్తియగుచున్నాడు.

ప్రచారణీయమగు మతము, ఇస్లాము మతవార్తను. భూదిగంత ములవరకు గొంపోవుట ఇస్లాము మతస్తుల దీక్షయైయున్నది. అందుకు జేసివారు సరియగు ప్రచారకులన జెల్లుదురు. దేవుడు తానేర్పాటు చేసుకొనిన జనాంగమునకు మాత్రము యుద్ధమున విజయమొనగునని తలంచి, దేవుని చిత్తమైతే, లోకభోగము లొసగుచుండెనని యూహించుచుండిన క్రైస్తవులు ముస్లీములను సంధించినపుడు, క్రైస్తవుల విశ్వాసము, ముస్లీముల ఆయుధ ముల ముందుజీర్ణించి పోవుచుండెను. ముస్లీముల విజయమే క్రైస్తవుల మతమునందలి నిజానిజములను వితర్కించుచున్నది. ముస్లీము బంధీకృతులు పలుమారు, తమ యజమానులకు మత ప్రచారము చేయుచుండిరి. బందీకృతునిగా గొంపోబడిన యొక ముస్లీము ప్రముఖునివలన, యిస్లాము మతము మొట్టమొదట యూరపున బ్రవేశించినది. యిస్లాము మతమువారికి బోధించు టవలన, వినినవారు నమ్మి ముస్లీములు కాసాగిరి. అంతట ఈ మతము ప్రభలసాగినది.

<u>ప్రపంచ సౌభ్రాతృత్వము.</u> అన్నిటికిపైగా, యిస్లాము మతచరిత్రలయందలి ప్రచారమునందుత్తమ గుణమిదియె. ప్రతిగడియ తమ ప్రత్యేక ప్రార్థనలు చేయునపుడు, యేవైపున తమముఖములను త్రిప్పుచుందురో, ఆస్థలమునకు, ప్రతియేట, ప్రపంచమునందలి ముస్లీములందరు, గుమిగూడి ప్రార్థనలు చేయునట్లి మతము శాసించుచున్నది. ప్రపంచమును ఏమతోద్ధారకుడైనను, తనయనుచరులందింతపాటి సోదరభావము విశ్వాసము, భక్తిబాదుకొల్పలేదు. ఆఫ్రికా వాసుడైన నీగ్రోజాతివాడును, తూర్పు దేశమునందలి చీనాదేశస్థుడు, యేబేధములేక, ఒక్కచోట ప్రార్థించుచున్నాడు. నవనాగరికుడగు టర్కీదేశస్థుడు, యెంతోదూరమందున్న ద్వీపకల్పవాసుడగు మలయా వానిని తనసోదరునిగా భావించుచున్నాడు. టర్కీ, ఐగుప్తు దేశముల యందు పరిగణింపబడుచున్న బైరాము లేక ఇదుల్ ఆధా పండుగను వీరు తమగృహముల యందాచరించునపుడెట్లు, తమ నిరుపేదలగు సోదరులకొరకు వారుపరితపించెదరో, ఆట్లే, పరిశుద్ధనగరమున విశ్వాసులందరు సమావేశమైనపుడు పరితపించెదరు. పరిశుద్ధమగు నగరమును దర్శించిన ముస్లీము యాత్రికులలో ననేకులు, తమయనుభవమువలన, దేవునికై వైపుకు తమ ఆత్మలను త్రిప్పగలిగిరి.

<u>ముస్లీము మతావలంబనమైన స్పేయిను దేశము.</u> మధ్యకాలపు యూ

రపు దేశ చరిత్రగ్రంథములో యిస్లాము మతము నవలింభించిన స్పేయినుదేశము చక్కనిపుటలను వ్రాసినది. శౌర్యసంపన్నమగు కాలమీామతము వలనే కలిగినది. దాని ప్రతాపము, దేశదేశము లకుపా్రికి యూరపంతయు నావరించి నూతనోత్తేజమును, నూతన సారస్వతమును, కవిత్వమును, ఉద్భవింపజేసినది. వీనినన్నిటిని, క్రైస్తవులు నేర్చుకొనిరి. దీనికి పూర్వము గ్రీకుదేశస్థుల విజ్ఞాన కౌశలము నిట్లే క్రైస్తవులు స్వీకరించుచుండిరి.

ఫ్రాన్సు దేశమునందలి ప్రొఫెసరు ఈ మానెట్ గారు.

(ఆర్నాల్డు వలన స్వీకరింపబడినది)

<u>ఇస్లాము మతము సహేతుకమైనది.</u> చరిత్రాంశకముగా గాని, పదమునకు గలఅర్థమును బట్టి చూచినను, ఇస్లాము మతము హేతు భూతమై, సకారణమైన మతమనిపించు కొనుచున్నది. నుదినచర్యల కనుగుణ్యమగు మతము సహేతుకమైన మతం. ఇస్లాము మతము నందీలక్షణమున్నది. ఆవేశ పరుడును, శ్వాస నిశ్వాసమును గల్గిన వాడగుటవలన, నీసుగుణముల ను, తన శిష్యులకందించి, తాను చేయదలంచిన సంస్కారము అద్భుతరీతిని వెల్లడిచేసెను. ఈనిరూపణమున కొక్కరూపమే కలదు. సహేతుకమైన పునాదియగు కారణముపై వివిధమగు

మతములంగల వివిధ సిద్ధాంతముల మర్పబడినవి. ఈ మతము క్లు ప్తమైనదియు, వివిధ మతసిద్ధాంతములు లేక, తేలిక యైనదియు, సామాన్యమగు మానవుడుకూడా గ్రహింపగలిగినదియు, సకలమానవుల హృదయ వీథులలో నవలీలగా బ్యాకిపాగలిగినది యున్నైయున్నది.

స్టాన్లి లేన్పోల్.

[స్పీచెస్ అండ్ టేబిల్ టాక్స్ ఆఫ్ ముహామ్మదు] న.డి స్వీకరితము.

మానవకోటికిది యొక కరుణాసముద్రము. అతని కద్వితీయమగు నూహాజ్ఞానముండినది ఉన్నతమగు నభిప్రాయములు, దయాంతరంగమగు పరివర్తనములును, గలవు. తెరచాటున ముసుగు వేసుకొనియుండు కన్యకకన్న నెక్కుడు మర్యాద గలవాడని కొందఱందురు. తనకన్న తక్కువవారితో కలసిమెలసి యుండెడివాడు. తన సేవకుని సెవ రేనిధూషించిన సహించెడు వాడుకాడు. " పదిసంవత్సరములు ప్రవక్త వెంటనుంటినిగాని, ఒక్కనాడైన వల్లెత్తుమాట నన్ననలేదు " అని ముహామ్మదు సేవకుడగు అనాస్ చెప్పుచున్నాడు. తనకుటుంబమును ప్రేమించుచుండెను. పిల్లలన్న ప్రాణము పెట్టెడివాడు. దారిలో వారిని చూచిన, వారి నాపి, వారితలలపై నిమిరెడువాడు. తనజీవిత కాలమందెప్పుడైన చిన్నపిల్లలను కొట్టినట్లులేదు " నాకేమి ప్రాప్తమైనది

అతని లలాటము మన్ను తగిలి నల్లబడునుగాక” అనునవియే, తన జీవితమున వాడుచుండిన, చెడ్డమాటలు. ఎవరినైన శపించుమన్న, నాతడు, శపించుటకు కాదుగాని, దయచూపుటకే గనని చెప్పుచుండెను. వ్యాధిగ్రస్తులను దర్శించుచుండెను. ఎవరిశవమైన నెదురైన తాను కొంతదనుక మోయుచుండెను బానిసయైనను, భోజనమునకు బిలచిన బోవుచుండెను, తనబట్టలు తానే సవరించుకొనువాడు, మేకల పాలుపితుకుచుండెను, తనపనులు తానే చేయుచుండెను. చేతులు కలిపినపుడు. తానెన్నడైన ముందు తనచేతిని విడదీసికొనలేదు. తనతో మాట్లాడువాడు పోకముందు తానుతిరిగి పోకుండెడువాడు.

ఆతని నాశ్రయించినవారి నాతడతిశ్రద్ధతో సంరక్షించువాడు. ఒరులను నొప్పింపక, వివాదములయందు, అందరికి నచ్చజెప్పువాడు. అతనిని చూచినవారు వెంటనే గౌరవించిరి. అతని సమీపించినవారు ప్రేమించిరి. కొందఱాతనినిట్లు వర్ణించుచున్నారు “అతనివంటి వ్యక్తిని మేమింతకు పూర్వమైనను, యిటీవలనైనను చూడలేదు. ఆయనమితవాది, సామాన్యముగా మాట్లాడడు. మాట్లాడిన ప్రతివిషయమును నొక్కివక్కాణించువాడు, వినినవారు మరచిపోజాలరు.”

హాంగరీ దేశస్థుఁడగు, డాక్టరు జూలియస్ జెర్మానస్.

౧౯౩౦ వ సంవత్సరము, డిసంబర్ మాసమున, లాహోరు నందొసఁగఁబడిన ఉపన్యాసమునుంచి చేకొనబడినది.

<u>ఈమతాంతరీయము నవలీలగా గ్రహింపవచ్చును.</u> ఇస్లాముమతము, మొదట ప్రభలినప్పుడు, లోకమునందలి పలుతెరంగులగు ప్రజల నేకీభవింపజేసి, ప్రవక్త మొదట ఖురానునేర్పిన అరబ్బీయుల యొక్క వివిధసాంఘిక, ఆర్థికపరిస్థితుల రూపుమార్చినది. ఇస్లాము మతమునందు దాపరికమేమియులేదు. దానిఅంతరీయమ వలీలగా జూడవీలున్నది. యిస్లాము మతము ప్రభలుచు, నీతి ధర్మములను బహిర్గతము గావించుచు, అన్ని కాలములయం దాత్మీయాభివృద్ధి కనుకూలమగు లక్షణములను గల్గియున్నది. దేవుడు, మనుష్యులను యిస్లాము మతముకొఱకు సృష్టిచేయ లేదనుమాట ముమ్మాటికి వాస్తవమేగాని, విశ్వసించు వారికే క్రియలు' ఆత్మతత్వము కీర్తివంతములగునట్లు ఇస్లాము మతమ ను మానవులకొసఁగియున్నాఁడు.

<u>ముస్లీములు విద్య.</u> నిద్రావస్థయందున్న యూరపును లేపి, ఆత్మీ యాభివృద్ధి నన్వయింపజేసినది అత్యంతమగు శక్తిగల్గిన యిస్లా

ముమతమేయని చెప్పవలసియున్నది. కాని, యిత్తెరంగున, ఒండొంటియందు వైషమ్యమునఃబూని, నిలచుచున్న, యిస్లాము క్రైస్తవ మతములలో, క్రైస్తవుల ఆత్మీయాభివృద్ధియు జాతీయాధ్యనుములును, ఇస్లాము మతమువలన నేన్యూనత్వము వహించినది. ఒకకాలాన, విద్యలన్నియు యూరపునందు అరబ్బీ బాషలో నేర్చుకొనవలసి యుండెను. అదిఇస్లాము మతముయొక్క భాష. ఐరోపా విద్వాంసులు, స్పెయిను దేశమునకేగి అచ్చటిబడుల లో, పుస్తక బాండాగార ములందుగల యీ విద్యావిత్తము నార్జించుచుండిరి. చిత్రకళ. వృత్తిపనులవిద్య యిస్లాము మతపు రాజ్యముల యందద్వితీయమగు వన్నెకెక్కియు డెను. పట్టణపు జాతీయపరిస్థితులున్నత పదవియందుండెను. అందుకై జేరి, కార్మికులును, వృత్తిపనిసారునగు అరబ్బీయులు పదియారవ శతాబ్దిని స్పెయిననుండి వెళ్లగొట్టబడినపుడు, యీకళలన్నియు నాకేమారు క్షీణించి పోయినవి. ఈసంగతి నెఱుగని వారెవరులేరుగాని, యిస్లాము మతము, విద్యానాగరికతను పెంపొందజేయలేదను ‘చ్చనడభిప్రాయమును మొదలంట దుడిచివేయుల కిట్లుచెప్పవ ుయున్నది. సంతకన్ననబద్ధమేమున్నది? యిస్లామువారు నెల ల్పిన, సేనవంటె, క్రమశిక్షనంది, యుక్తిపూర్వకముగా, శాస్త్రరీత్యా, అస్త్రశస్త్రముల నధికముగా గల్గినసేన, అక్కాలమునందలి ప్రపంచమునందెందు లేకుండెను. ఈమతము, విజ్ఞానమును సృష్టించి, తక్కిన శాస్త్రములను పరిభలజేసినది. పిదప ఐరోపారాజ్యాంగములు వానినినేర్చుకొనిరి.

గురుపీఠ మంతరించినది. గురువుల విధానము, ముహమ్మదు వెంటనే నిర్మూలించినాడు. దేవునికి మనుజునికి మధ్య, యే మధ్యవర్తి, యిస్లాము మతమున కవసరము లేదు. ప్రథమమునుండి, యిది ప్రజాదరణీయమగు మతమై యున్నది. సృష్టికిని, సృష్టికర్తకు మధ్య నెట్టి సంస్థ లేదు. ఖురాను గ్రంథముయొక్క విజ్ఞానము వలన సరియైన దైవజ్ఞానము కలుగ వీలున్నది. ఇది స్వేచ్ఛగా లభించునదై యున్నది. ఎట్టి మాధ్యమిక నిర్బంధములతో పని లేదు. ఈ కారణముచేత, క్రైస్తవులలో లూతరువలన ప్రారంభింపబడిన రిఫర్మేషనులాటి, మార్పులు, ఇస్లాము కవసరమే లేదు అసలు యిస్లాము మతము నేలుచున్న ప్రజాపాలనాభిప్రాయము, క్రైస్తవములో, జాతీయోద్యమము, మతసంస్కారము (Reformation) ప్రారంభించువరకు, కలుగనే లేదు.

మేజరు జనరల్ ఫోర్లాంగ్.

(షార్టు స్టడీస్ ఇంది సైన్స్ ఆఫ్ కంపా టివ్ రిలిజిన్స్) నుంచి.

గుణవంతుండగు ప్రవక్త. అరేబియా దేశమునందలి మహాపురుషుని యొక్క విశ్వాసమును, అతని రహస్యబహిరంగ జీవితమునుగ్రహించి అతని మంచిచేష్టల నారసి, తానుజీవించిన కాలపు పరిస్థితుల నెరింగి, నలువది సంవత్సరములు, ప్రపంచమునందలి ముసాహమ్మదీయులందరు పొందినమార్పులను, జాగ్రతగా చదివి,

విచారించినచో, భూమిపై నేకచక్రాధిపత్యము వహించిన మహారాజులకన్న, మహాపురుషులకన్న, ప్రవక్తయగు మహమ్మదు అగ్రగణ్యుడగు చున్నాఁడు. న్యాయ సభయందైనను, శిబిరములయందైనను, అధికారిగాయుండినను, భయంకరమగు జగడగొండి అరబ్బీ తెగలను సమర్థించు ఉద్ధారకుడై ప్రవర్తించినను, మహమ్మదు మిగుల నిపుణుఁడై మిత్రులు శత్రులు తన్నాదర్శప్రాయునిగా లెక్కించునట్లు నడచుకొనుచు, అందరి వలన, ప్రేమింపబడి, గౌరవింపబడి, యాతని యాంతరంగమె టెంగిన ప్రతివ్యక్తివలన నున్నతునిగా నెన్నబడుచుండెను.

ముస్లీము పాలకుల విద్యాకాంక్ష. ముస్లీము పాలనము, పశ్చిమ ఏషియా, ఆఫ్రికా, దక్షిణయూరపు, మొదలగు ప్రదేశముల యందు, స్థిరీకరింపబడిన పిదప, వానిపాలకులు, పాలితుల విజ్ఞానోదయమున కెంతయు శ్రద్ధవహించుచుండిరి. ఐరోపాఖండపు నాగరికతను విజృంభింపజేసి, నూతనాభ్యుదయమును బొటిమరింజేసినది, ముస్లీములసియు, అరబ్బీయులు లేకున్న యూరపు ఖండము నాగరికతకు, అభివృద్ధికి, ఖేందస్థలము కాజాలక పోయెడిదనియు, "ఐరోపాదేశపు నాగరికతచరిత్ర" ప్రణేతనుడువుచున్నాఁడు. వారు స్పెయినుదేశమునుంచి బగ్దాదువరకు విద్యాశాలలను నిర్మించిరి. ప్రజ్వలితమగు నక్షత్రములవలె వారిపండితులు, ఉపాధ్యాయులు ప్రభలసాగిరి. క్రైస్తవులు మూఢత్వ

మున. భావికాలముపై నిరీక్షణలేక సనాతన ధర్మపారాయణ మున మునిగి జీవితము నిరుత్సాహకరముగా గడుపుచుండగా, ముస్లీములు యూరపును, రక్షించునట్టివిజ్ఞాన సంరక్షకులై మధ్య కాలపు చీకటినిదిక్కులకు బనిపిరి.

ముస్లీములు-బహుపత్ని వివాహము. బహుపత్నీ వివాహము, పలుతెరంగులగు సాంఘిక దోషముల నడుగంటించుటకు మంచి యిరుగుడని ముహమ్మదీయులు తలంచుచున్నట్లు మార్క్సముల్లర్ గారు చెప్పుచున్నారు. ఈ మహానాయకుని చరిత్రను విచారించునపుడు, అన్నిటముఖ్యముగా, తానుజన్మించిన జన్మభూమి యెడారిలో నివసించువారి పరిస్థితులు, వారి యేలికలు, అక్కాలపు మూర్ఖపు గోత్రికులు మొదలగు నైసర్గిక విషయములు మనదృష్టియందుంచు కొనజెల్లును. అరబ్బీయులభిలషించుచుండిన బహు భార్యాస్వీకరణము నాతడాపివేసి ప్రాణములతో పసిబాలికలను పూడ్చివేయు శిశుహత్యను దెగటార్చి, స్త్రీలను చాకుడు జంతువులవలె నెంచి, చేతనైనవాడు తనకిష్టమున్న వనితను బలత్కారముగా స్వీకరించుచుండిన దుర్మార్గపుటలవాటులను పుటమార్చి ముహమ్మదు దేశభక్తుఁడును రాజ్యాంగ విశారదుఁడునగుచున్నాఁడు. ఆయన జీవించియున్న కాలానా, స్త్రీలస్థితి మిగుల విషాదకరముగా నుండెను. పశువులకన్న హీనముగా చూడబడుచుండిరి. ఎంతమంది భార్యలున్న నంతగౌరవనీయులగుచుండిరి.

అందుచేత, ప్రతిభార్యయెడల న్యాయము జరుపగలిగితే, పురుషులెంతమందినైన పెండ్లాడవచ్చునని ముహమ్మదు ఆనతిచ్చెను. దీనివలన దేలిన పర్యవసానమేమి హీనమైనదిగాదు. ప్రేమయందు, పరిశుద్ధతయందు, సమాదానమందు, ముహమ్మదీయుల కుటుంబములేమి క్రైస్తవ కుటుంబములకు దీసిపోవుటలేదు. ఒకవిధముగా ముహమ్మదీయులలో భార్యాభర్తల వియోగ పరిత్యాగములు క్రైస్తవులకన్న దక్కువ. సరియైన వారసుడైనను, తనతల్లి యిష్టములేక, ఆమెస్వాస్థ్యమున కధికారికా జాలడనియు, పెనిమిటియైనప్పటికిని, తన భార్యమాటపై పరిపూర్ణ నమ్మకము కలిగియుండవలయుననియు జెప్పబడినది.

డినెట్ — సలీమన్.

[లైఫ్ ఆఫ్ ముహమ్మద్ ది ప్రాఫిట్ ఆఫ్ ఆరేబియా] నుంచి.

ప్రపంచమంతటి కన్వయించు మతము. ప్రసిద్ధమమున, ముహమ్మదు జీవించి యున్నపుడుకూడ, అతని బోధలోకమంతయు నంగీకరించు చుండెను. అన్నిజాతులకను కూలమైన మతమను మాట అటుండగా అందరితెలివి తేటలకు, అన్నిరకముల నాగరికతలకుగూడ సరిపోవునదై యున్నది. ఆయన సామాన్యమైన మానజీవితము జీవించుచుండెను. మతములైనను ఆచారములైనను ఆయననుఃభంధించలేదు. ఐరోపీయ విజ్ఞానులవలెస్వేచ్ఛాం

తరంగుడై, నీగ్రోజాతి వానియెడలకూడా సానుభూతిగల్గి, పూర్వాచార మూఢభక్తిని ధ్వంసముజేసెను. సమయమనగా ద్రవ్యమనిభావించు ఆగ్లేయవనిజుని ఆత్మను ఇస్లాము మతము అభివృద్ధిచేయుచున్నది, తత్వశాస్త్రవేత్తలను, ధీక్షాపరవశుడగు పశ్చిమ దేశస్తునిని, చిత్రకళ, కవిత్వమును గౌరవించు పాశ్చాత్యునిని ఔన్నత్యపదవికి దెచ్చుచున్నది.

ఇక్కాలపు వైద్యులుకూడా, యీమతమునంగల ప్రార్థనాక్రమమునందలి క్రమశిక్ష, శుద్ధీకరణాచారమును విచారించి చూచినచో, నవిభౌతిక దేహమునకేగాక, ఆత్మాభివృద్ధికి దోడ్పడునని చెప్పకతప్పదు.

ఆల్ఫ్రెడ్ మార్టిన్.

("ది గ్రేట్ రిలిజన్ టీచర్సు ఆఫ్ ది ఈస్ట్") నుంచి.

<u>గెలుపొందిన ప్రవక్త.</u> కాలానుకూలముగా మారి అరేబియ సాంఘికచట్టముల కనుగుణ్యముగా సరిపోగలిగిన ముహమ్మదు యొక్క అభిప్రాయములు, మతచరిత్రల యందద్వితీయమై కీర్తి గాంచుచున్నవి. తనకాలపు జనులను, ఉన్నతపదవికి దెచ్చుట యందితనికి గలిగినగౌరవము శాశ్వతమై వెలయుచున్నది. ఏలయన, మధ్యకాలమునాటి, యూదులైనను, క్రైస్తవులైనను,

నిట్టిఘనకార్యము చేయజాలకపోయిరి అంతేకాదు. నాగరికత నుప్రభలజేయుటయందు అరబ్బీయులకేకాదు, ప్రపంచమంతటి కినాదర్శప్రాయుడగుచున్నాడు.

ప్రొఫసర్ రాందేవ్. బి. ఏ.

(వేదిక్ మాగజైన్, సంపాదకుండు. లాహోరు.)

కత్తిబలముననే ఇస్లాము మతము ప్రభలినదనుట తప్పు. యిస్లాము మతప్రచారమునకై కత్తివాడబడలేదు.

కత్తివలన మతము ప్రభలజేయవీలుంటె యిక్కాలమున నెవండైన నట్లుచేసి చూపవలయును.

లాహోరు సత్ ఉపదేశ పత్రికా సంపాదకుండు.

కత్తిచేత ఇస్లాముమతము ప్రభలినదనుచున్నారు కాని నుదానినామోదించను. ఏలయన, బలవంతముగా నమ్మించి నె శీఘ్రముగా మరువబడుచున్నది.

బలవంతముచేత యిస్లాము మతము ప్రారంభింపబడితె, అదినేడు లేకపోయెడిదే. కానిఅట్లుకాదు. నేడుమనము చూచుచున్నట్లు ఇస్లాముమతము దినప్రవర్ధమానముగా నభివృద్ధినందుచున్నది. ఇంతటికి కారణమేమైయుండును. దీనికుద్ధారకుండగు ముహామ్మదుయందు ఆత్మశక్తికలదు. ఆయన కరుణాంతరంగు

డు. దయాదాక్షిణ్యములాతని హృదాంతరాళమున దాండవించుచున్నవి. పరిశుద్ధమగు నభిప్రాయములాతనిని నడుపుచుండెను.

డాక్టరు. గోకుల్ చంద్ సీ. హెచ్. డీ.

బారిస్టర్. ఎట్. లా. లాహోరు.

అనాగరికులగు నరబ్బీయులలో అరబ్బీయుల ప్రవక్త యొక్క హితోపదేశములు ప్రవేశించగా, పాశ్చదేశమంతటికి వారుగురువులు కాగలిగిరి. విజ్ఞానచంద్రికయు, దైవజ్ఞానము, బెంగాలునుండి స్పెయిను దేశము వరకు ప్రఖ్యాలసాగినవి.

డాక్టరు మార్కస్ డాడ్స్.

ఐతే ముహమ్మదు ప్రవక్తకాడా? ప్రవక్తలకుండవలసిన రెండు ప్రాముఖ్యమగు గుణలక్షణములీతని యందుగలవు. తన సహచరులు గ్రహింపజాలనంతటి దేవునిగూర్చిన సత్యమాతనికి గోచరించినది. ఈవిషయమును లోకమునకు ప్రకటింపవలయుననెడు ఆవేశమాతనికి విశేషముగా యుండినది. యిస్రాయేలీయులయొక్కయే ధైర్యసాహసముగలప్రవక్తతోనైననుఅవలీలగా సమానుడుకాగలడు. సత్యముకొరకు తనజీవములర్పించెను, అనుదినశ్రమలు సంవత్సరములకొలది సహించెను, వెళ్లగొట్టి

బడెను, ఆస్తులను గోల్పోయెను, తనవారిప్రేమ పోగొట్టుకొనెను, మరణముతప్ప తక్కిన కష్టములన్నియు ననుభవించి, చంపనుద్యమించినప్పుడు పారిపోయి తనవార్త ప్రపంచమునకు ప్రకటించెను. వనితల వలపైనను, రుచిరభోజ్యమైనను తియ్యని మాటలైనను, యీతనిని మల్పలేకపోయెను. "నా యెడమవైపు సూర్యునినాకు భూషణముగా నలంకరించినను, నేను నామతము విడువననెను." ఈపట్టుదల, యీ దృఢవిశ్వాసము, దేవుడొక్కడేయను సీధర్మము, ఇస్లాము మతమునుద్ధరించునవైయున్నవి. అనేక దేవులను గల్గియు, నొక్క దేవునారాధించువారుండిరిగాని, యీతడట్లుగాక, యేకదేవ ఆరాధనమే ధర్మమని ప్రకటించెను. ఇతరులాతని వార్తనమ్మటయే, యీతన జీవితమునందలి గమ్యమైయుండెను.

"మహమ్మదు, బుద్ధా, క్రీస్తు" అను గ్రంథములో డాక్టరు గారిట్లు వ్రాయుచున్నారు.

మహమ్మదు నిర్మాణము గావించిన మతము, మహమ్మదు కాలమువారికి, అంతకు పూర్వముండిన మతములన్నిటిన్న నుత్కృష్టమైనదై యుండినది. ఈమతము విభాగింపబడియున్న, గోత్రముల నేకీభవింపజేసినది. తనజనాంగము ప్రపంచమునందలి నాగరిక జాతులతో సమానముగా నిలచునట్లు గావించినది. క్రైస్తవ మతములు చేయదలంచిన పనులు

చేయుటయే గాక, విగ్రహారాధన మొదలంట దెగటార్చి మానవుల నేకదైవచింతనమున బడగొట్టినది, కష్టములుసహింపలేక. అబ్బిసీనియా రాజుతో 'విన్నవించుకొనిన విధానము చూచిన యిస్లాము మతముయొక్క శక్తిబహిర్గతమగు చున్నది, వారిట్లు విన్నవించుకొనిరి:-

మహాప్రభూ, మేముమూఢులమై విగ్రహములను పూజించుచు, మృతకళేబరములను భక్షించుచు, కుటుంబ బమత్వములను తిరస్కరించి, యిరుగు పొరుగులయెడల చూపవలసిన మర్యాదలు నిరసించి, బ్రతుకుచుంటిమి. మాకుధర్మశాస్త్రము లేకుండెను. బలవంతులమాట న్యాయచట్టమై యుండెను. ఇట్టి కాలమున, మాకొఱకు దేవుడొక ప్రవక్తనుపంపెను. ఆయన పరిశుద్ధుడును, నీతిధర్మ నిరతుడునై యున్నాడని మేము గ్రహించితిమి. ఆయనమాకు సదుపదేశము లొసంగను. దేవుడొకడేయని నేర్పెను. ఆయనకాక వేరెవరులేరనెను. విగ్రహపూజ వర్జించెను, సత్యము పలుకునట్లుచేసెను, మేము నమ్మదగినవారమై, యితరులయెడల దయాదాక్షిణ్యముగలిగి, బంధువులను ప్రేమించి బలహీనులకు సాయపడి, పాపమును విసర్జించునట్లుమాకు నేర్పెను. ప్రార్థనచేయుటకు, దానధర్మములొసగుటకు, ఉపవసించుటకు నేర్పెను. మేమాయనను నమ్మి. లోబడుటవలన, మేము హింసింపబడి పరదేశములకు వెడలగొట్టబడి, మీశరణుజొచ్చితిమి.

రెవరెండ్ స్టీఫెన్స్ దొరగారు.

యూదులకు క్రైస్తవులకు పితామహుడైన అబ్రహాము మతమును, మోషే యేవిధముగా ప్రజలలో పునరుద్ధీజము గావించెనో అట్లే, ముహమ్మదు తనప్రజలలో విజృంభింపజేసెను. అట్లుచేయుటలో ద్విగుణీకృతమగు విజయమును గాంచెను. బహువిగ్రహపూజా పూర్వాచార పారాయణమునకు మారుగా, యేకదేవప్రార్థనమును నెలకొల్పెను. దుర్భరమగు సాంఘికపద్దతులను మార్చివేసి, సముదాయముపై జనులందరి నీతి ధర్మమునున్నత పదవికిజేర్చెను. అంగీకారమగు నాచారములను నెలకొల్పెను.

మధుపానము, అమితమగు జారత్వము, బహుభార్యా వివాహము, శైశవబాలికాహత్య, ద్యూతము, మాంత్రికము, మొదలగునవి ముహమ్మదు కాలమున అరేబియాలో నధికముగాయుండినవి ఖురానువీనిని నిషేదించుచున్నది. దురభ్యాసములను రద్దుజేసి, సద్గుణములను నెలకొల్పుట ఆరబ్బీయుల నీతిధర్మమునందొక క్రొత్తమార్గమై వెలసెను. ఈసంస్కారకర్తకీ విషయమువలన, నద్వితీయమగు నుత్సాహము కలిగెను. బాలికా శిశుహత్యను, మధుపానము, మొదలంత నంతరింప జేయుటద్వారా నాతడద్వితీయ కీర్తివహించుచున్నాడు.

తనప్రజలకు, ముహమ్మదు మహత్తరమగు సంరక్షకుండు. ముహమ్మదు జన్మభూమియందు జాతీయోద్యమములు, సహేతుకమగు మతములు, పరిశుభ్రమగు నీతిధర్మనియమములు లేకుండినవి. వీనినన్నిటినాతడు తనదేశమున ప్రవేశింపజేసెను. ఒకేమారు, జాతీయ పరిస్థితులను, మత వైరాగ్యములను, నీతి నియమములను, తనవీక్షణద్వారా నూతన రూపమున విజృంభింపజేసెను. విభజింపబడిన వివిధశిభిరముల నొక్క జనాంగముగా ఘనీభవింపజేసెను. బహుదేవతా విశ్వాసమునకు మారుగా దయాపరుండైన నొక్కదేవునిపై భక్తిబదిలపరచెను. దేవునికరుణపై నాధారపడి, యాతండే సర్వమిచ్చువాడనియు, దుష్టులను సంహరించు వాడతండేయని భీతిల్లునట్లు ప్రజలకు బోధించెను. తనకాలము వరకు వాడుకలోయుండిన, సకలవిధమగు దుష్క్రియలను, దురభ్యాసములను దునుమాడెను. వ్యభిచార పూరితములగు జీవితములకు మారుగా, నియమము ప్రకారము భార్యలను వివాహమాడు విధానమేర్పాటు జేసెను. బాలికా శిశుహత్యలను అంతరింపజేసెను.

ఇస్లాముమతము ఖండాంతరములకు ప్రాకిపోవుచుండగా అజ్ఞానులైన అనేకులు యీ మతము నవలంభించి, ముస్లీమువలె మంచినడవడి గలవారగుచుండిరి. తుర్కీవారు, హిందదేశస్థులు, నీగ్రోజాతివారు, మూరుజాతివారు, తమ విగ

పూజను నిగ్రహించి, దుర్మార్గజీవితములను విడచిపెట్టి, యేక దేవపూజయందు నిమగ్నులై అంగీకారమగు నాచారముల యందలవడి, సక్రమ జీవితములు జీవించునట్లు జేసెను. అప్పటికే నాగరికులనబడిన పర్షియావారి విశ్వాసములుకూడా నూతన పరచబడెను, మంచిచెడ్డలు సమభాగములు కావని నిరూపించెను. భూనభములను, వైకుంఠములను శృష్టించిన శృష్టికర్త దృష్టికింద, న్యాయస్థులు అన్యాయస్థులందరొక్కరీతినే దీవనలందుచుందురనియు దెలిపెను.

ముహామ్మదు కాలమున అజ్ఞానులై, అరేబియా దేశస్థులవలె జీవించుచుండిన, జనాంగములకును, కొంతలోకొంత నాగరికులైన ఆఫ్రికావంటి జనాంగములకును, యిస్లాము మతము, మహత్తరమగు నాశీర్వాదమై, చీకటినుంచి వెలుగునకు నడిపి, సాతాను శృంఖములనుండి భగవంతుని సన్నిధికి నడుపుదై యున్నది.

చేంబర్సు సైక్లోపేడియా ౬వ వాల్యూము.

ఖురాను ప్రణేతయొక్క హృదయమును దెలుపుభాగము, పరిపూర్ణమై ప్రజ్వలితమై యున్నది. ఇదినీతి ధర్మనియమావళి. ఇతర చట్టములవలె అచ్చటచ్చట హెచ్చరింపబడక రతనాల హారమువలె ముహామ్మదుయొక్క మతగ్రంథరచనల యందల్ల

బడియున్నవి. అన్యాయము, అబద్ధము, గర్వము పగ, అపహాస్యము, అత్యాస, దుర్వ్యయము, వ్యభిచారము, సంశయము మొదలగునవి, దురభ్యాసములుగను, అధైవికములుగను భావింపబడుచున్నవి. యుదారభావము, దానధర్మము, నమ్రిత సహనము, సమాదానము. ఓర్పు, సత్య పరిపాలనమును ప్రేమించుట, అన్నిటికిపైగా, దేవునినమ్మి, ఆయనకు సమర్పించుకొని, నడచుకొనుట భక్తికి ప్రధానమగు స్థంభములును, నిజమగు విశ్వాసులయొక్క చిహ్నములు నై యున్నవి.

హెర్బర్టు గారి ఉపన్యాసములు.

ఇస్లాము ధర్మశాస్త్రములయందు, ప్రఖ్యాతిగాంచిన నీతినియమములున్నవి. అంతేకాదు, ఆ నియమములు, కార్యరూపమవధరించుటకును వాని ప్రకారము నడుచుకొనుటకు శక్తిగలవియు నగుచున్నవి.

ఎడ్వర్డు ఆర్నాల్డు.

దేవుడొక్కడేయను సిద్ధాంతమే ఇస్లాము మతమునకు మూలాధారము. దేవునికి సర్వదా సమర్పించుట యీమతము యొక్క హృదయమై యున్నది.

అమీనా అగ్నెస్ డీవ్స్.

ఇస్లాము మతము చక్కని మతము. దానినామోదించు వారు, యితరులు వారిని వెంబడించి, సమాదానమును పొందునట్లు, దానిలోని సత్యమును చక్కగా స్వీకరించినాడచుకొనవలెను.

ఎం. ఎస్. బాబూనా.

క్రైస్తవ మతము వాణిజ్యమై యున్నది.

దేవుఁడు తనభాగమును స్వీకరించినగాని క్షమించడని, అది చెప్పుచున్నది. ఇస్లాము మతము సర్వలోకమున కామోదమైనవాదము. దేవుఁడు ప్రేమస్థుఁడై యున్నాఁడనియు, ఆయన దృష్టియందెక్కువ తక్కువలు లేవనియు యిస్లామనుచున్నది. దానికి నియమములులేవు, అదిమహా విశాలమైనది.

అహమద్. జే. మికాయెల్.

ఇప్పుడు నేను ఇస్లాము మతమును చదివినందున, నేనిన్ని నాళ్లు తెలిసికొనవలెనని ప్రయాసపడుచుండిన మతము, ఇస్లాము మతమేనని ధైర్యముగా చెప్పగలిగినాను. దైవకృపవలన యీ మతము కడకు నాకు దొరికినది. నాకు నెమ్మదికలిగినది. ఏలయన ఇస్లాము మతమనగా సమాధానమై యున్నది. దేవునికి ప్రజలకు సమాధానము, సృష్టికర్తకు సృష్టికి సమాధానము.

జేమ్సు ఏ. క్రోప్నై.

దేవుడొక్కడేయని ఇస్లాము మతము చెప్పుచున్నది. ఇతర మతములుకూడా యిటులనే చెప్పుచున్నవి కాని, యింత స్థిరమైన పట్టుదలతో చెప్పుటలేదు.

పియెర్రె క్రాబైట్సు.

పాశ్చాత్య లోనగజాలసి సమానభావము, పదమూడు వందల సంవత్సరములకు పూర్వము ముహమ్మదు, తల్లులకు, భార్యలకు, బిడ్డలకు యిస్లాము మతముద్వారా అనుగ్రహించి యుండెను.

రెవరెండు. ముస్త్రెటి. స్టైటస్.

ఇస్లాము సోదర భావమందు, సాంఘికాత్మీయ సంఘీభావము కలదు. ఇస్లాము మతము ఒకవిధమగు నమ్మికమేకదు, దానియందు, న్యాయ చట్టము, సాంఘిక ధర్మము సమ్మిళితమైయున్నవి. రంగు బేధములు జాతి బేధములు, మొదలగు సంఘర్షణములనెల్ల నేకీభవింపజేయు సోదరభావము యిస్లామ మతమున గలదు. ఇస్లాము మతము నందలి సాబ్రాతృత్వము క్రైస్తవుల నెల్లప్పుడు ఆశ్చర్య పరచుచున్నది.

ది పాపులర్ ఎన్ సైక్లోపీడియా.

౭ వ భాగము. ౩౭౬ వ పుట.

ఖురాను భాష స్వచ్ఛమగు నరబ్బీ భాషయై యున్నది. దాని శైలి, కవితాధోరణి మిగుల రమ్యమైయున్నవి. దానిలోని నీతిధర్మ చట్టము నిష్కళంకమైనది.

డీన్ స్టాన్లి (ఈస్టర్న్ చర్చి.)

౪౯౯ వ పుట.

క్రైస్తవులయందు బైబులు వలన కలిగిన మార్పులకన్న ఖురాను గ్రంథము వలన నెక్కుడు మార్పులు ముస్లీముల యందు కలుగుచున్నవి.

డబ్లియు ఇర్వింగ్ యొక్క మహమ్మదు గ్రంథము

౪౦౭ వ పుట.

ఖురానునందు నిష్కళంకమును. ఉన్నతమును, ఆదర్శప్రియమునగు విషయములున్నవి.

రెవరెండ్ ప్రొఫేసరు రాబర్ట్సన్.

క్రోధము, వేషధారణా, పగ, గర్వము, అహంభావము

అన్యాయ విమర్శనము మొదలగు దుర్గుణములను, ఖురాను గ్రంథము తీవ్రముగా ఖండించుచున్నది. సమాధానము, కృతజ్ఞత, సమ్రత, దైవభక్తి, మొదలగు సద్గుణములను గూర్చి ఖురాను గౌరవముగా వివరించుచున్నది.

ఎన్సైక్లోపేడియా బ్రిటానికా.

౧౬ వ వాల్యూము ౪౯౯ వ పుట.

ఖురాను గ్రంథములోని వివిధభాగములు అపారములై యున్నవి. నైదీకసాంఘిక నీతిధర్మములు ఖురాను యందత్యాశ్చర్యకముగా కనబడుచున్నవి. నైసర్గికముగా ప్రకృతియందు, ప్రవక్తలద్వారా, మీదు మిక్కిలిగా ముహమ్మదు ద్వారా ప్రకటింపబడిన, దేవునిగూర్చిన ఔన్నత్యము, మంచిదనము, పరిశుద్ధతలు, యీగ్రంథముద్వారా విజృంభించుచున్నవి. దేవుడు సర్వశక్తిగల్గిన యేక దేవుడని తెలుపుచున్నది. సకలవిధమైన విగ్రహారాధన, సృష్టినిపూజించుట, క్రీస్తును దేవునికుమారునిగా పరిగణించుట భయంకరమగు పాపముగా ఖండించుచున్నది.

రెవరెండ్ జీ. మర్గోలియూత్.

ప్రపంచమునందలి మతగ్రంథములలో, ఖురాను గ్రంథమున్నతమైయున్నది. అద్భుతమగు మతగ్రంథ రాజములలోనిది

In the name of Allah, Beneficent and the Merciful—

THE LAST LAW GIVER

(WITH BIBLICAL QUOTATIONS)

By

MAHMOOD VANDERMAN

AUTHOR OF

" HOW TO PRAY " " TEACHINGS OF ISLAM " Etc.

with a Foreword

BY

The Hon'ble Nawab Mahdi Yar Jung Bahadur,
Political & Educational Member,
H. E. H. The Nizam's Govt.,
Hyderabad-Dn.

అంతిమ ధర్మశాస్త్రోపదేశకుఁడు.

First Edition 3,000 Copies.

యం. వండర్మాన్

గ్రంథకర్త.

Price 2/8/-

రెవరెండ్ ఎడ్వర్డుబిడన్.
ఎడ్వర్డ్

ముహమ్మదీయుల నింతగా నిషేధించుచున్న క్రైస్తవులు, నావలె, వారిదేశములోనికేగి, పశ్చిమ ఆఫ్రికాలో సంచరించి, నావలె వారును ముహమ్మదీయులైన వారికిని కానివారికి గల తారతమ్యమును కనులార జూచిన యెడల ముహమ్మదీయుల యందుగల చురుకుదనము, మానసిక ఆత్మీయాభివృద్ధి, న్యాయ చట్టము, క్రిమశిక్ష, దినప్రవర్ధమానముగా నభివృద్ధినందుచున్న ప్రేమయు, ముహమ్మదీయులు కానివారియందలి మంధబుద్ధి, అరాచక ప్రభుత్వము, నిరుత్సాహకరమగు హైన్యగుణములు ప్రవుల్లముగా కనబడగలవు.

లాటన్.

ఆఫ్రికా దేశమునకు అత్యవసరమైన మతము ముహమ్మదీయ మతము, క్రైస్తవ మతముకాదు అంతేకాదు ప్రపంచమంతటికి నదియే యనుకూలమైనది.

ముస్లీము మతవిశ్వాసమునందలి విజయమువలన నీమత మున్నత దశయందున్న దనవచ్చును. ముస్లీముల పట్టుదల, సాభ్రాతృత్వము, దౌర్జన్యఖండనము, తనవారు కాక యితరప్రవక్త లనుకూడా ప్రవక్తలుగ పరిగణించు సిద్ధాంతము, మున్నగు

కారణములద్వారా యీమతము యొక్క యుత్కృష్టపదవిని నిరూపింపవచ్చును. ఈమతము మానవుడెట్లున్న నట్లేస్వీకరించి, వానివలన గొప్పక్రియలను జేసెదనని డంభముగా మాట్లాడక, అతని గుణములను, నడవడిని కుదురుపరచి, మంచి పౌరునిగా జేయుచున్నది.

హాలీమా మర్గరెట్ లీ కన్య.

పూర్వాచారములచేత, మూఢభక్తిచేత యేడువేల సంవత్సరముల క్రిందటి దురాచారములచేత, ప్రొటస్టాంటు కాతలిక్ పాదిరీలు, సంఘములు నేటికిని, యీ ఇరువదియవ శతాబ్దిని బంధింప బడియుండియు, ఇస్లాము మతము మూఢాచారపూరితమైనదని వారేల చెప్పుచున్నారో నాకు బోధపడుటలేదు. సహేతుకమైన మతము నాకుదొరుకుటవలన నేనదృష్టవంతురాల నగుచున్నానని సంతసించుచున్నాను.

సర్ చార్ల్స్ ఎడ్వర్డు ఆర్చిబాల్డు హామిల్టన్.

అజ్ఞానులవలన తృణీకరింపబడి నిషేదింపబడిన మతము యిస్లాము మతము. సాంఘిక సమస్యలను సమర్థించుటకును, బలహీనులకొరకైన బలవంతులమతమనియు,నిరుపేదలకొరకైన

ధనవంతుల మతమనియు సారుగ్రహించినచో లోకమునకెంత మేలు కలుగగలదు,

మానవుఁడు పుట్టుకతో పాపరహితుఁడని యిస్లాము మతము చెప్పుచున్నది. స్త్రీపురుషు లొక్కనిధినుంచి సృష్టింపబడి, ఒకేవిధమగు నాత్మనుగల్గి, మానసిక ఆత్మీయ అభివృద్ధికి గావలసిన లక్షణములు సరిసమానము గాగలిగినవారిని యీ మతము చెప్పుచున్నది.

ఇక యిస్లాము మతమునందలి సోదరభావమును గూర్చి నేను విశేషముగా చెప్పవలసిన పనిలేదను కొనుచున్నాను. ఇది స్థిరీకరింపబడిన సత్యమైయున్నది.

రెవరెండ్. లాసి ఓలీరీ డీ. డీ.

ప్రపంచమునకు, ముఖ్యముగా క్రైస్తవ ప్రపంచమున కిట్లు ప్రకటించుచున్నాడు;-

విజయము గాంచుచుండిన ముస్లీము ప్రభువులు, కత్తి బలముచేత రాజ్యములను ముస్లీము మతమునకు మరల్చుచుండిరని తలంచుట చరిత్రకారులుచేసిన మహాదోషమని చరిత్రయే తెలుపుచున్నది.

కడపటిదైనను, మానవకోటిని ఉన్నతపదవికి దెచ్చుటయందే గ్రంథమునకైన దీసిపోదు. మానవాభిప్రాయములు నూతన దెరవుల ద్రొక్కుటకును, నూతనమైన నడవడి యేర్పడుటకు నీగ్రంథమే కారణ భూతమగుచున్నది. పరిషత్ జ్ఞానమువలన దేలిన ప్రకారము, గణిత, జ్యోతిష్య, రసాయన శాస్త్రముల ను ఐరోపియనులు, గ్రీకుభాషనుండి సంగ్రహించిరి. ఈవిద్య లన్నియు లాటిన్ భాషనుండి గ్రీకునకు జేరినవి. వీటన్నిటికి మూలము అరబ్బీభాష. ఇదియే ఖురానుభాష. ఇందుమూల మున నరబ్బీయులావేశ పూరితులైరి. ఖురాను గ్రంథము ప్ర పంచమున ప్రవేశించిన పిదపనే, సారస్వత పారావారము, కవితా శోభనము, ప్రపంచమున విచ్చలవిడి ప్రభలసాగినవి.

ఇస్లాముమతమువలన అద్భుతమగు మార్పులును, దిగ్వి జయములును పూర్వమెప్పుడో కలిగినవని తలంచరాదు. అవి నేటికిని గలుగుచున్నవి.

మంగో పార్కు.

వనవాసులైన హోటు నీగ్రోజాతులవారు మధుపాన మమితముగా సేవించుచుండిరి. ముహమ్మదీయులైన పిపద స్వచ్ఛజలముతప్ప మరేమియు త్రాగకున్నారు.

గిబ్బను గారు.

మతములన్నిటిని కత్తితో ఖండించుచున్నదని, మహమ్మదీయ మతమునుగూర్చి తప్పుడభిప్రాయ మొకటికలదు. ఈ అజ్ఞానాభిప్రాయమును, ఖురాను ఖండించుచున్నది, ముస్లీము రాజుల చరిత్రలే విశదీకరించుచున్నవి, క్రైస్తవ ఆరాధనలపట్ల వారికగల సహనభావమే దీనిని తుడిచివేయుచున్నది.

మహమ్మదు యొక్క పరిశుద్ధజీవితమే యింతటికి దార్కాణము; కత్తితో పనిలేదు.

డాక్టరు ఖలీద్ బానింగ్,

బ్రిటిష్‌వారు ఇండియాలో ప్రవేశించు చున్నపుడు, ముస్లీములు యోపదియావ వంతుగానో యుండిరి. ఇప్పుడైదవ భాగమైనారు. ఇది కత్తివలననే కలిగినదా?

ఆంధ్రు క్రిచ్చను ఎల్. ఎల్. డీ.

ముస్లీముల పాఠశాలలయందు, సర్వకళాశాలలయందు అనాగరికులును, మోటువారునగు పశ్చిమ దేశస్థులు, తమ విజ్ఞానమును, సకలశాస్త్రములను నేర్చుకొనిరి.

పారిస్సు, జెర్మని, ఇంగ్లాండు దేశములు, ముస్లిముల యొక్క కళాశాలలగు, కార్డోవా, సివిల్లి యందు అరబ్బీ భాషా సారస్వతము నభివృద్ధి జేసికొనిరి. మొత్తమునకు, అరబ్బీయుల ప్రయాసమువలననే, భౌతికశాస్త్రజ్ఞాన మభివృద్ధినందుటయే గాక ఇతరకళలు పెంపొంది భాషకు, నాగరికతకు, [illegible] విధానములేర్పడినవని చెప్పిన నాశ్చర్యపడరాదు.

5 వ అధ్యాయము.

హాజ్ అనబడిన పుణ్యక్షేత్రయాత్ర.

ముస్లీములు నిర్వర్తింపవలసిన విధులలో హాజ్ అనబడిన మక్కా పుణ్యక్షేత్రయాత్ర ప్రాముఖ్యమైన నిబంధనమై యున్నది. ఈవిషయమునందు పరిశుద్ధమగు ఖురాను ఖండితముగా నిట్లుచ్చరించుచున్నది ;-

“ నియమిత కాలమునందు యాత్ర చేయవలయును. యాత్రకేగువాడు, పాపభూయిష్టమైన క్రియలను విసర్జించి, యాత్రదినములలో తగవులాడక, మీరుచేయు ప్రతిశుభ కార్యము అల్లా చూచుచున్నాడని గ్రహించి, నీతిక్రియలు చేయుడి. ఐతే ఉత్తమ క్రియలుభక్తియు నాకు భీతిల్లుటయునై యున్నవని, గ్రహించగలిగిన మీరు తెలిసికొనుడి. ”

మీ ప్రభువువలన కృపనొందుటకు మీరుచేయు ప్రయత్నములు పాపముకాదు, మీరు అరాఫత్ నుండి సమర్పించునపుడు ఆపరిశుద్ధ స్థలముకడ అల్లా కలడని గ్రహించుడి. ఇంతకుపూర్వము మీరు తప్పిపోయిన వారివలె అజ్ఞానులై యుండగా ఆయన మిమ్మును రక్షించినాడని జ్ఞాపకముంచుకొనుడి.

ప్రజలు సమర్పించు ప్రకారము, మీరును సమర్పించి పాపపరిహారార్థము అల్లాను వేడుకొనుడి. అల్లానిశ్చయముగా, క్షమించువాడును ప్రేమపూరితుడునై యున్నాడు.

మీరు అచారములు నిర్వర్తించిన పిదప, మీజనకులను మీజ్ఞాపక మందుంచుకొను విధముకన్న నెక్కుడు భక్తితో అల్లాను జ్ఞాపక మందుంచుకొనుడి. ప్రభువా యీలోకమునం దు నాకు సుఖమను గ్రహింపుమని వేడుకొనువానికి, పరలోక మున నెట్టిసుఖమను గ్రహింపబడదు. ప్రభువా, యీలోకమం దు, పరలోకమందు, నాకుసుఖమనుగ్రహించి, రానున్న అగ్ని ప్రమాధమునుంచి తప్పింపుమని, మరొకడు వేడుకొనును.

వారుగడించిన దానిలో నొకభాగము అట్టివారికొరకు కలదు. అల్లా ప్రతిదానిని లెక్కచూచుచున్నాడు.

2 వ అధ్యాయము. 193 - 198.

ప్రపంచము నడిపింప బడుటకును ఆశీర్వాదము లొం దుటకును, మొట్టమొదట నిర్మాణము చేయబడిన ఆరాధన గృహము, మక్కాపురమున నేర్పాటు చేయబడినది.

దానిలో అబ్రహాము నిలచిన స్థలమున్నది దానిలో ప్రవేశించువానికి కీడుకలుగదు. ప్రజలందరు ప్రార్థానాగృహ మునకు యాత్ర వెడలుట అల్లాపట్లనొక విధియైయున్నది. వె దకువారికి బాటకలదు. నమ్మినవారికి మేలుకలుగును, అల్లా నిశ్చయముగా సర్వశక్తిగలవాడు. 3 వ అధ్యాయము. 90–92.

విశ్వసించు వారలారా, యాత్రచేయునపుడు, దేనినైనను సంహారింపవలదు. మీలో నెవరైన, కృతనిశ్చయులై చంపినయెడల, దానికి ప్రతిగా. దేనిని సంహారించితిరో దానినియు, పశువులను సంహారించిన యెడల, యిద్దరు నిశ్చయించిన ప్రకారము, నేదైన కాబాకు అర్పణముగా సమర్పింపవలెను లేక, పేదలకు అన్నదానము చేయుటయో లేక, యీదుష్కార్యము యొక్క క్రౌర్యమును గ్రహించినట్లు ఉపవసించుటయో చేయుట విధియైయున్నది. గతించినదానిని అల్లా క్షమించుచున్నాడు. అదేపాపము మరల చేసినయెడల అల్లావానిని సిక్షించుచున్నాడు. ఏలయనగా అల్లాయిట్టిక్రియలను ఓర్చుకొనడు.

మీరును ప్రయాణీకులును, జలచరములను వేటాడి భక్షింపవచ్చును. కాని యాత్రలో నిట్లుచేయరాదు.

ప్రజలు విశ్రమించుటకు, కాబాను అల్లా పరిశుద్ధ స్థలముగా జేసియున్నాడు. అంతేకాదు, వారికొఱకు, పరిశుద్ధమగు నెలను, అర్పణలను, కంఠహారములను నిర్మాణించియున్నాడు.

5 వ అధ్యాయము. 96–98.

ప్రజలలో యీ యాత్రను గూర్చి ప్రకటించుడి. వారందరు పాదచరులై నీయొద్దకేగెదరు. ప్రతి ప్రదేశమునుండి ఒంటెలదండు బయలుదేరునుగాక. 22 వ అధ్యాయము. 28.

అల్లా నిబంధనలను గౌరవించువారు, భక్తిపరులైయున్నారు. దానివలన మీకు నియమితకాలము వరకు మేలు కలుగును. అటుపిమ్మట వారి ప్రార్థనాస్థలము మొదటిదైయున్నది. మీ దేవుడు ఒక్కడైన దేవుడు. ఆయనకు మీరు ముస్లీములై యుండుడి. 22 వ అధ్యాయము. 33-35.

అల్లాహ స్తకృత్యములైన పశుగణమును, మీ మేలుకొఱకు యిచ్చుచున్నాము. అవి క్రమముగా నిలచినప్పుడు ఆల్లానామమును జ్ఞాపకము చేసుకొనుడి. అవితగవ్రలాడినప్పుడు వానిని మీరు తినుడి, తృప్తిజెందువారికి భక్తిగా నొసగుడి, అడిగినవారికొసగుడి. మీరు కృతజ్ఞతార్పణాలు సమర్పించునట్లువానిని మీసేవకొఱకు పంపినాము.

మీ అర్పణల మాంసమైనను, రక్తమైనను, అల్లాకు చెందవు. కాని మీభక్తియే ఆయనకుచేరగలదు. అల్లామిమ్ము ను నడిపించినందు వలన, మీరు అల్లాను మహోన్నతునిగా జేసి, మేలుచేసిన వారికి శుభ వచనములు జెప్పండి; కలకాలము అల్లా మీకొఱకు వానిని నిర్మించియున్నాడు.

22 వ అధ్యాయము. 37-38.

ఈ శుభకార్యము నిర్వర్తించుటకు, మక్కాపురము కేంద్రస్థలమై యున్నది, ఎఱ్ఱసముద్రపు రేవుస్థలమైన జిద్దా

పురము మక్కాకు 65 మైళ్లదూరమందున్నది. పవిత్రయగు అబ్రహాము వలనను, నాతని కుమారుడును పవిత్రయునగు ఇస్మాయేలు వలన నిర్మాణము చేయబడిన కాబా యీ నగరమునందుగలదు. అరేబియా దేశపు గోత్రములన్నియు యేటేట యీ నగరమునకు యాత్ర జేయుచుండెను. స్థానపరిస్థితుల వలనను, దూర దేశములనుండి విచ్చేసిన వివిధయాత్రికుల భిన్నాభిప్రాయముల వలనను, యీపరిశుద్ధస్థలము అపరిశుభ్రమై 360 విగ్రహములకు చోటైయుండెను. పీనిని పిదప, పరిశుద్ధుడగు ప్రవక్త ఒకేమారు, నిర్మూలించెను. అజ్ఞానాంధకార చిహ్నమగు విగ్రహ పూజకు మారుగా నేడు సుప్రసిద్ధమగు నొక మసీదు యిచ్చట కలదు.

హిజ్రి అనబడిన తొమ్మిదవ, ముస్లీము శకమునందు యీ హాజ్ విధి నిర్ణయింపబడినది. ప్రతి ముస్లీము తనజీవితమందొక్కసారియైన నీయాత్ర జేయవలయును. ఐతే, ఆరోగ్యవంతులును, సరియైన వయసు గలవారును, ప్రయాణమునకును, వారి యింటివారికిని సేవకులకును కావలసిన సౌకర్యములు కలవారును మాత్రమే యాత్ర బోవలయును. ఈ స్థలమునకు, దాదాపు మూడుమైళ్ల దూరమందున్న స్త్రీలు, యాత్రబోవ దలంచినచో తమవెంట తమభర్తలనైన లేక బంధువులనైన గొంపోవలయును. యీ యాత్ర జేయ నిశ్చయింపబడిన నెల జుల్ హాజ్

అనబడుచున్నది. కాని యాత్రకు కావలసిన యేర్పాటులను, యీనెలకు ముందే అనగా షవ్వాల్, జుల్‌ఖాదా నెలలలో చేయవచ్చును.

యాత్రికుఁడు నిర్వర్తింప వలసిన విధికృతములు మూడై యున్నవి.

1 "ఇహిరాం" అను వస్త్రములు ధరియింపవలయును. ఇది తెల్లనిబట్ట. ఒకకొంగుతో దేహమును కప్పుచు నింకొకటి భుజములపై వేయవలయును.

2 అరాఫట్ మైదానమున నిలువవలయును.

3 జుల్‌హాజ్ యొక్క పదియవ నాడు కాబా చుట్టు ఏడుమారులు తిరుగవలయును. ఇది "తవాఫ్" అనబడుచున్నది.

ఈ సందర్భమున నిర్వర్తింపవలసిన ముఖ్యమగు కార్యము లేవనగా:—

1 సూర్యాస్తమయమైన పిదప, జుల్ హాజ్ మాసము యొక్క తొమ్మిదవనాడు "ముజ్‌దల్ఫా" యనుస్థలమున నుండుట.

2 సాఫా మార్వాయనబడు పర్వతముల మధ్యస్థలమగు యేడుమైళ్లు కొంతదూరము నడచి, కొంతదూరము పరుగెత్త వలయును.

మక్కా పురనివాసులు కానివారు, మరొకచుట్టు తిరుగవలయును, దీని పేరు తవాఫ్ సదర్ అనగా వీడుకోలు నడక.

4 జుల్‌హాజ్ యొక్క పదియవనాడు కేశఖండనముచేసి అర్పణలర్పింప వలయును,

5 రామిల్ జనార్ అనగా మీనా యనబడులోయలో యేడుఱాలను వేయుట.

మక్కాచుట్టు ఐదారు మైళ్ల దూరమందు మిఖాత్ అనబడు గమ్య స్థానములున్నవి. సిరియా దారిపైని, మదీనా హాజ్‌ఫా ప్రాంతమున జుల్‌హాలీఫాయు, నజ్ద్‌దారి యందు ఖర్నయు, ఈరాక్ దారిపైని జటె ఈరాకుయు, యల్‌మలాం దారిలోని యల్‌మలాముయు, నీగమ్య స్థానములైయున్నవి. ఈస్థానములలో దేనినైనను సమీపించినపుడు యాత్రికుడు, ఇహ్రాం అనబడిన తెల్లబట్టలను ధరియింపవలయును, పిదప యే విధమైన వస్త్రములు ధరియింపవీలులేదు. తనతలను ముఖము ను కప్పుకొనరాదు. తలవెండ్రుకలైనను, గడ్డమైనను కత్తిరించుకొనరాదు. తగవులాడుటయు, వేటాడుటయు తగదు. సంభోగము సంపూర్ణముగా నిలిపివేయ వలయును. ఈవిధముగా, దేవునికి సమర్పించుకొనినవాడై, పరిశుద్ధ నగరముపైపున కేగుచు, ఉన్నతస్థలముల కెక్కునపుడును, లోయలోనికి దిగు

నప్పుడును, మక్కానగరమున ప్రవేశించునప్పుడును, యెడతెగక "లబ్బైయక్" అనవలెను "ప్రభువా, నేనుసిద్ధముగా యున్నానని" దీనికి అర్థము. పట్టణ గవినిలో ప్రవేశించిన వెంటనే మస్జదుల్ హారాంకు పోయి, కాబా యెదురుగా నిలచి, "అల్లా హూ అక్బర్" అని పలుకవలెను. పిదప, నల్లరాయియగు హాజిర్ఆస్వాద్‌ను ముద్దు పెట్టుకొనవలెను. దానిపిదప, కాబాచుట్టు యేడుమారులు తిరుగవలసిన తవాఫ్ అనువిధిని నిర్వర్తింపవలయును. మక్కా వాస్తవ్యులీ నిబంధన నిర్వర్తింపబనిలేదు. పిదప, యాత్రికుడు, సాఫా, మార్వా పర్వతము లెక్కి వానిమధ్య, యేడుమారులు పరుగెత్తవలయును. పరుగెత్తునపుడు, తల అటు యిటు త్రిప్పక భుజములు కదిలించుచుండవలెను. తరువాత మక్కాలో, ఇహిరాం వస్త్రము ధరించి నివసింపవలెను. జుల్ హజ్ యొక్క యేడవనాడు, కుద్బా అను ప్రసంగమును అధ్యక్షుడగు ఇమాం వినిపించి యాత్రికుడు యీ యాత్రలో చేయవలసిన విధులను తెలుపును. మక్కాకు మూడున్నర మైళ్లదూరమందున్న మినా యను గ్రామమునకు యెనిమిదవ నాడు వెళ్లి ఒకరాత్రి అక్కడ నిదిరించును. ఇది దేవునిచేత నియమింపబడిన సున్నతి పద్ధతి. అరఫా దినమైన, జుల్ హాజ్ యొక్క తొమ్మిదవనాడు, ఉదయ ప్రార్థనలర్పించి మక్కాకు పన్నెండు మైళ్లదూరమందున్న అరాఫట్ స్థలమునకు వెళ్లి, అచ్చట, పశువధనుగూర్చియు, ప్రదక్షిణమునుగూర్చియు

ఇమాం ప్రసగించుటవినును. తరువాత, ఒకేమారు, మధ్యాహ్న సాయంత్రపు ప్రార్థనలర్పింపబడును. ఇదైన వెనుక, జబల్ రహమత్ పర్వతమును సమీపించవలెను. ఇది యాత్రియందొక ప్రాముఖ్యమగువిధానమై యున్నది. దీనిని వాఖ్ఫ్ అందురు. ఈ విధముగా నిలచుటకు, జబన్ అరాఫా తప్ప అరాఫత్ స్థలమంతయు మోఖఫ్ అనబడిన నిలుకడ స్థలమైయున్నది. ఇచ్చట నిలువబడి, తక్బీర్, తహలీల్, తాలిదే, అని ఉచ్చరించుచు, దరూద్ అను ప్రార్థనాక్రమమును తనపాపపరిహారార్థమై ఆచరింపవలయును. ఇచ్చట సాయంత్రప్రార్థనయైన, ఈషాప్రార్థనయందు, ఒకేమారు, ఆరాధన పిలుపుతో కూడా సాయంత్రపు ప్రార్థన, రాత్రి ప్రార్థన నిర్వర్తింప వలయును. పదియవ నాడు, చీకటియందే ప్రాతఃకాల ప్రార్థనలర్పించి. తెల్లవారకపూర్వమే, మీనాకు పయనమై, బాలాణ వాడి కడనిలువబడి, జమరత్ ఉల్ అక్బా, యనబడు మూడు స్థంభములపై యేడు గులక రాళ్లను రువ్వుచు, (అల్లాహో అక్బర్) దేవుఁడు మహోన్నతుఁడని పలుకవలెను. పిదప పశుబలి సమర్పించి, తలవెండ్రుకలు క్షౌరము చేసుకొని, ఇహిరాం తెల్ల వస్త్రములుతీసివేసి, యథారీతి తననిత్యకృత్యములు నిర్వర్తింపవచ్చును. కాని, ఇహిరాం ధరియించునపుడు నిషేదింపబడిన, స్త్రీసంభోగము మాత్రము ప్రారంభించరాదు. పది, పదకొండు, పంన్నెండవ నాడెప్పుడైన, నాతడు, కాబాకు వెళ్లి యేడుమారు

లు ప్రదక్షిణించవలెను. ఇది కచ్చితముగా నిర్వహింప వలసిన తవాఫ్ జియారత్ ఆచారము. ఇది చేయునపుడు భుజములు కదల్చక, తల యూచక, సాఫామార్వా పర్వతముల మధ్య పరుగులిడవలెను. తవాఫ్ ఖాదూం చేయునపుడీ యాచారము చేసినవారే, యిపుడుకూడా చేయవలయును. 11 లేక 12 వ నాడు మీనాకు మరలివచ్చి, మధ్యాహ్న వేళ, యేడు రాళ్లను స్థంభముల వైపు వేయ వలయును. మీనా పురవాస్తవ్యులీ విధానమును, పదమూడవనాడు చేయవలయును. ఇదైన పిదప, యాత్రికుడు మక్కాకు వెళ్లి, కడపటి ప్రదక్షిణమగు తవాఫ్ సదర్ చేయవలయును.

మక్కా వాస్తవ్యులీ యాచారమును చేయ బనిలేదు. తరువాత జంజం భావిలోని నీళ్లు త్రాగి, హజ్రి అస్వాదనకు కాబాకు మధ్యనున్న ముల్టజం అను స్థలమును ముద్దుపెట్టు కొని కాబాపైని చేతులుంచి కన్నీరు మున్నీరగునట్లు విలపించి, హారామనబడు పరిశుద్ధమగు మసీదును విడచిపోవలసి వచ్చెనే గదాయని విషాధమభినయింప వలయును. దీనితో యాత్రిక చేయవలసిన కర్తవ్యములన్నియు ముగియుచున్నవి.

హజ్ యాత్రయందు, ఆత్మీయ, సాంఘిక, వాణిజ్య సహాకారములున్నవి. ఈ యాత్రవలన దేవునిపై ముస్లిములకు గలభక్తి విశ్వాసములు వికధ పడుచున్నవి. యాత్రికులు

తన జన్మభూమి విడచి పలువిధములగు కష్టములనుభవించి, మంచి వస్త్రములను దులనాడి, క్షౌరము చేసుకొనక, స్త్రీ సంభోగమును విడచిపెట్టి, హాజ్ యాత్రి యందలి కష్టములన్ని ఓర్చుకొని, మధ్యందిన మార్తాండుని కఠినమగు యెండవేడి మికి, యిసుక యెడారి తీక్ష్ణమునకు నుంతయు కినుకబూనక యాత్రి జేయుచుండును. రాజులను మెప్పించుటకైనను లేక వారికి భీతిల్లియైనను యిట్లుచేయుటలేదు గాని తన శృష్టికర్తను ప్రేమించుట వలన నిట్లు చేయుచున్నాడు. నల్లరాతిని యాత్రి కుడు ముద్దుపెట్టుకొనుట, పూజావిధానము కాదుగాని, ఆ రా తిని నిర్మాణముచేసిన ఇబ్రాహీము యెడల నాతనికి గలగౌర వమైయున్నది. ప్రవక్త రాతిని ముద్దిడినందున, తానుకూడా ముద్దుపెట్టు కొనుచున్నాడనియు, రాతిలోనేమియు లేదనియు, ఉమర్ కలీఫా ఒకమారు చెప్పి యున్నాడు. యాత్రికుడు కాబాచుట్టు ప్రదక్షణము చేయుచు, ప్రార్థించునపుడు, తన ముఖముకాబావైపు త్రిప్పుచుండును దేవుడా రాతియందున్నాడని దుగాని అట్లుచేయవలయునని నిర్బంధించిన దేవుని ఆజ్ఞను స్సా వహించుటకట్లు చేయుచున్నాడు. సంఘమునందు ప్రార్థించునపుడు, కాబావైపు ముస్లీము తనముఖముత్రిప్పును. ఏలయన కాబా ప్రాచీన కాలపు ప్రార్థనా స్థలమై యున్నది. మరియు, నీపరిశుద్ధ స్థలమువైపు తిరుగునపుడు దానిని నిర్మాణ ము గావించిన ప్రవక్తలగు, ఇబ్రాహీము, ఇస్మాయీలులను

జ్ఞాపకము చేసుకొనుచున్నాడు. పశుబలిని సమర్పించునప్పుడు, విశ్వాసులకు పితా మహుడగు అబ్రహాము, దేవుని కోర్కెనీ డేర్చుటకు, తనకడుగూర్చు సుతుని నర్పించుట కిచ్చగించుట యు. నాతని కుమారుఁడు మారాడక తండ్రియానతికి విధేయుడగుటయు, జ్ఞాపకమునకు వచ్చుచుండును. కరుణాంతరంగుడగు దేవుఁడాతనికి మారుగా బలియగులకొక మేకను కల్పించి యాతని జీవమును రక్షించి, తనయొక్క దయాదాక్షిణ్యమును వెల్లడి జేయుచున్నాడు. దైవాజ్ఞను పరిపాలించి, మానవుడు సమర్పించుకొనుటకే క్రియయే ప్రదర్శమని గ్రహింప వలయును. యాత్రికుని యాత్రవలన, ముస్లీము దేవునిపట్ల చూప వలసిన విధేయత మాత్రమే కనబడుటలేదు. కాని, ప్రేమ, సమహితత్వము. సాబ్రాతృత్వము, సోదర భావయలు వెల్లడి యగుచున్నవి. రాజైనను, నిరుపేదయైనను, బానిసయైనను, అబ్బిసీనియా వాడైనను, ఐరోపియనుఁడైనను తెల్లవాడైనను నల్లవాడైనను, తమ మతనిష్ఠలు, జాతిబేధములొక యోరకుబెట్టి అందరు అన్నదమ్ములవలె భగవంతుని యపార కరుణానముద్ర మున మునిగి తేలుచున్నారు.

హాజ్ యాత్రవలన ఆత్మీయ మేలులేకాదు, వాణిజ్య సౌకర్యము లనేకములు కలవు. మక్కాపురము యెడారియగు నరేబి యాలో కలదు. అందు పాడిపంటలులేవు ప్రజలుజీవించుట

కెంతయు కష్టముగా నుండెడు స్థలము. నిరుపేదల నిలయము. యాత్రికుల రాకపోకల వలన వ్యాపార మభివృద్ధినొంది, ప్రజలు సుఖజీవనము చేయగలుగు చున్నారు. ఇవ్విధముగా యాత్రికుడు త్రిత్వాభివృద్ధియగు, దేహ, మానసిక, ఆత్మీయ సౌకర్యములనుద్బీజము గావించుచున్నాడు.

---

6 వ. అధ్యాయము.

రంజానునబడు ఉపవాసపు నిబంధనము.

యేడాదియందొక నియమిత మాసమున ముస్లీములుప వసించవలయును, ఆ నేలపేరు రంజాను నెల అనగా ఉపవసింప వలసిన మాసము. ఇది ముస్లీముల యెడల నియమింప బడిన విధియైయున్నది. ఈ రంజాను నెలలో 29 లేక ముప్పది దిన ములుపవసింప వలయును. ముహమ్మదు పవిత్ర, మక్కానుంచి మదీనాకు పారిబోయినపుడీ 'యాచారము విధింపబడినది. ఖురాను గ్రింధమీ విషయమిట్లుచ్చరించుచున్నది.;-

విశ్వసించు వారలారా మీ పూర్వీకులవలె మీకును ఉపవసించుట విధింపబడియున్నది.

మీలో నెవడైన, వ్యాధిగ్రస్తుడైనను, ప్రయాణమ దున్నను, ఆదినములు మినహాయించి ఉపవసింపవచ్చును. చేతనైనవాడు, పేదలకన్నదానము చేయవలెను. ఏదైన నీతిక్రియ జేయగలిగిన చేయవచ్చును. మొత్తమునకు, ఉపవసించుట శ్రేష్టమైన కార్యము.

మనుష్యులను నడిపించుటకును, నడిపింప గ్రహించుటకును, ప్రత్యేకింప బడుటకును, ఖురాను గ్రంథము రాంజాను నెలలలో భూమిపైకి పంపబడినది. కాన యీ నెలను మీలో నెవరైన చూచిన యెడల, నాతడుపవసింప వలయును. వ్యాధిగ్రస్తుడును, ప్రయాణికుడును మిగిలిన దినములుపవసింపవచ్చును మీదినములు గడిపి, అల్లా నామము గౌరవించుటకును, మీరు కృతజ్ఞతార్పణ లర్పించుటకును, అయన మిమ్మును కాపాడి యున్నడు. మీరు సుఖపడవలెననియే కాని, కష్టము నందవలెనని అల్లాకు యిష్టము కాదు. II : 179–181.

మీ భార్యలతో ఉపవాస్య దినముల రాత్రులందు సుఖించుట న్యాయమైయున్నది. మీరువారికిని, వారుమీకును వస్త్రములై యున్నారు. మీకై మీరు చెరుపుకొనుచున్న సంగతి అల్లాకు యెరుకపడియే యున్నది, అందుచేత అయన మిమ్మును క్షమించుచున్నాడు. కాన మీరు వారికడకేగి, అల్లా మీకొఱకేమి నియమించి యున్నాడో వెదకి, తెలతెలవారుదనుక, తినుడి త్రాగుడి. రాత్రియగు వరకుపవసించుచు, మీ భార్యలకడకేగకుడి, మీ ప్రార్థనాస్థలములయందు తదేకధ్యానరవశులై యుండుడి. ఇది అల్లా ఆజ్ఞయై యున్నది. కాన వారికడకేగకుడి. ఇవ్విధముగా ప్రజలు భీతిల్లునట్లు అల్లా తమ గమ్యములను విశదీకరించుచున్నాడు. II: 189

నిశ్చయముగా, దానిని, శక్తిగల రాత్రియందు నిరూపించి యున్నాము శక్తిగల రాత్రి అనగా నేమిటో యెటుల నీకు తెలియగలదు? శక్తిగల రాత్రి వేయి నెలలకన్న నెక్కువ. ప్రతివిషయము, ప్రభుల సెలవుగైకొని, దేవదూతలు. ఆత్మ, ఆశక్తిగల రాత్రియందు క్రిందికి దిగివచ్చును. అరుణోదయము వరకు సమాధానముండును. X C VII: 1-5.

ఇతిహాసములు.

పరిశుద్ధుండగు ప్రవక్తయగు మహమ్మదిట్లుచ్చరించుచున్నాడు:—

క్షుద్బాధచేత మీహృదయములుజ్వలితములు గాసిండు. ఆకలి దప్పులచేత మిమ్మును మీరు జయించుడి. జఠరాగ్ని దహించుచుండగా, పరలోకగవినితలుపును యెడతెగకతట్టుడి.

కొండెములు చెప్పుట, శుద్ధీకరణాచారమును, ఉపవాసమును కళంకపరచుచున్నది.

ఉపవసించుసాడు, దుర్భాషలాడరాదు, కీడునకు ప్రతి సేయరాదు.

ఉపవసించువాడు, అబద్ధమాడుచుండిన యెడల, వాడ నిరసించుచున్న అన్నపానాదులను అల్లా లెక్కచేయడు. అనగా వాని ఉపవాసమును అంగీకరించడు.

ఉపవసించుచు భక్షించుడి. రాత్రివేళ మేలుకొనియుం డియు నిద్రించుడి. ఏలయనగా మీరు విశేషముగా కష్టించి, రుగ్మత పాల్గాకుండునట్లు, మీ దేహమును మీరు కాపాడుకొనుడి. మీరు కొన్నిసారులు నిద్రించి మీ ౘనులను సంరక్షించుకొనుడి. మఱియు, మీ భార్యలను మీ స్నేహితులను, మిమ్మును చూడవచ్చిన వారిని, మీరు మర్యాదచేసి, వారితో మాట్లాడుచుండుడి. ఇదియు మీవిధియై యున్నది. ఎల్లప్పుడుపవసించువాడు ఉపవసించుటలేదు. నెలకు మూడురోజులుపవసించుట యెల్లప్పుడుపవసించుటతో సమానమై యున్నది. కాన ప్రతి నెలలో మూడురోజులుపవసించుడి.

ఇవ్విధమగు ఉపవాసములెన్నియో కలవు. బైబులు గ్రంధము ప్రకారము మోజస్ నలువది దినములుపవసించెను. వారిపాప పరిహారార్థమై, యూదులు నారి యేడవనెల యొక్క పదియవనాడు తప్పక ఉపవసించెదరు. నవనిబంధన, యేసు తాను నలువది దినములుపవసించిన విషాదచరితమును వివరించుచు, తద్వారా తాననుభవించిన ఆత్మబలమును గూర్చి వివరించుచున్నది. ఉపవాసము, ముస్లీముల మూఢాచారములను, సత్యాన్వేషణములనే బహిర్గతము చేయుట లేదుగాని, ఆత్మతత్వమునకు, దేహారోగ్యమునకు దగిన చికిత్స దీనియందు గలదని, పారంపర్యాచారముగ నిది ప్రకటించుచున్నది. మొత్తము

నకు, యూదులును క్రైస్తవులును ఉపవసించు విధానము, ముస్లీముల ఉపవాసముతో సరితూగుచున్నది. ఇస్లాముమతము ప్రకారము, ముస్లీములు, రంజాను నెలలో, అరుణోదయము నుంచి, అస్తమానము దనుక ఉపవసించుటయే గాక, పలువిధములైనదుష్కార్యముల నిషేదించి, అన్నపానాదులను నిరసించి స్త్రీసంభోగమును మరచిపోవలెను. అంతేకాదు, వారిపవిత్రమైన హృదయముల నెట్టి దుర్బుద్ధియు కళంక పరచనియ్యరాదు. వారు నైసర్గికముగా, ఆత్మీయముగా, మానసికముగా, నిత్య జీవవు విందునలీనమైపోయి, ఈ జడప్రపంచమును మరువవలెను.

నెలపొడుపు చూచినవేంటనే, ప్రతి ముస్లీము ఉపవసింప బ్రయత్నించవలెను. పసికందులు. ఉన్మాదులు ఉపవసింప బని లేదు. ప్రయాణీకులు, వ్యాధిగ్రస్తులు, పాలికు బిడ్డలు గల్గిన తల్లులు యీవిధి నిర్వర్తింప బనిలేదు. రజస్వాలాస్త్రీల ఉపవాస మునకు, ఖాజాయని పేరు, వార్ధక్యముచేత. దేహదౌర్బల్యము చేత, ఉపవసింప లేనివారు, ప్రతి దినమెవరైన నొక పేదవాని కన్నము పెట్టవలెను. బలవంతాన అన్నము తినినను, ముక్కు, చెవులు, తలయందలి గాయములు, వీనిద్వారా మందు సేవిం చినను, విరేచనమునకు యెనిమావాడినను, వమనముచేసినను ముఖము కడుగునపుడొక నీటిబొట్టైనను గొంతులోకేగినను,

పగలుండగనే, అది రాత్రివేళయని పొరబాటున అన్నము తినినను, ఉపవాసము, ఉపవాసముగా, పరిగణింప బడదు. ఇట్టి సందర్భములలో విరిగిన ఉపవాసమును సవరించుటకు ఖాజా ఉపవాసము నాచరింపవలయును. ఉపవాసము బనవత్తరముగా నాపిన యెడల, నట్లుచేసినవాఁడు, తనపాప పరిహారార్థము, ఒక భానిసను విడుదల చేయవలెను: లేక దానికి ప్రతిగా, రెండు నెలల వరకు ప్రతి దినముపవసింప వలయును, లేక అరువది మందికి అన్నధానము చేయవలయును. తెలిసి తెలియక, అన్నపానములారగించినను, ముద్దిడుకొనినను, గడ్డమునకు తైలమంటించుకొనినను, కనులకు కాటుక బెట్టుకొనినను' అబేద్యమగు కారణాంతరముల వలన నేదైన రుచిచూచినను ఉపవాసము చెడిపోదు. ఐతే, యేకారణములేక, దేనినైన రుచిచూచినచో, ఉపవాసము పూర్తిగా వర్జముకాదుగాని' దానిలో పారిశుద్ధ్యము కళంకమగుచున్నది. ముస్లీముల ఉపవాస మిాపరిస్థితులపై నాధార పడియున్నది. యూదులు క్రైస్తవులు, ఇరువది నాలుగు గంటలుపవసించెదరు. హిందువులుపవసించుచు, పండ్లు, నీళ్లు, పాలు, ఆరగించుచుందురు, తెల్లవారక పూర్వమే తినునట్టి భోజనము సహ్రిఅనబడును. ఇది సున్నతి విధానము. పూర్వాచార ప్రకారము, ముస్లీముల ఉపవాసము, ఆశ్చర్యాధకరమై యున్నది. ఇది తక్కిన మతస్థుల ఉపవాసమున కన్నమిన్నమై యున్నది. దీనివలన, దేహతత్వము బలహీనమై ఆరోగ్యము

చెడిపోవునని కొందరందురు. వైద్యపరిషత్ జ్ఞానము వలననైనను, మనస్వంత అనుభవమును బట్టిచూచినను, ఇది సరియగు నభిప్రాయముకాదని గ్రహింపవచ్చును. వయసు మీరినవారు, చిన్నవయసు బిడ్డలు, ఉపవాసమునుంచి మినహాయింపబడిన వారును తప్ప తక్కినవారందరు, ఉపవాసమువలన, నూతనోద్రేకమును నూతన బలము గలవారగుదురు. వారియుదరము నందలి మలిన పదార్థములు నిర్మూలమై, ఆంతరీయావయవములు సక్రమమగు కార్యక్రమ మవలంభించును. తిండిబోతుతనమువలన కలిగెడి వ్యాధులనుండి, ఉపవసించు మనుజుడు తప్పించుకొనుచున్నాడు.

వీనితోపాటు, ఆత్మీయ, సాంఘిక, నీతిధర్మ సముపాయములుకూడా కలుగుచున్నవి. ఉపవాసము, మానవుడు దేవునికి లోబడునట్లు చేయుచున్నది. దేవలక్షణములాతని ఆత్మయందు ప్రతిబింభింప జేయుచున్నది. దేవుడు మోహావేశములచే బంధింపబడక స్వేచ్ఛాంత రంగుడగు తెరంగున, మానవుడు కూడా కొంతకాలము తనభౌతీక కోర్కెలను దూరపరచుచున్నాడు. మానవుని గర్వము దీనివలన అణగుచున్నది. ఉపవసించుచ తానను భవించుచున్న కష్టములవలన, పేదసాదలకు గల కష్ట నిష్టురముల నాతడు గ్రహించి కరుణించుచున్నాడు. ఇవ్విధముగా, మానవుని యందు నిలుకడమైయున్న దేవలక్షణములు,

ఉన్న తాధములను వేరు జేయుచున్న విచ్ఛిన్న భావమును నిర్మూలించి, వానినేకము చేయుచున్నది. ఇంతేకాదు, సహన ము, ఓర్పు, తృప్తిమొదలగు సద్గుణములు ఉపవాసలక్షణములై యున్నవి. అన్నపానాదులను విసర్జించి, స్త్రీ సంభోగము నాపి వేయుటయే ముస్లీముల ఉపవాస విధానమని కొందరనుకొను చున్నారు. ఇది తప్పుడభిప్రాయము ముస్లీము మతస్థుడు, ఉప వసించునపుడు, తన లౌకికాశలనన్నిటిని బంధించు చున్నాడు. అబద్ధమాడుట, తిట్టుట, కొండెములాడుట, మున్నగు దుర్గుణ ములను 'విసర్జించు చున్నాడు. అబుహురారా అను నాతడు ప్రసక్తి యీ విధముగా చెప్పినట్లుడువుచున్నాడు. "వుపవసించు వాడు, అబద్ధమాడుచునేయుండి, అక్రమక్రియలు చేయుచుం డినచో, నాతని ఉపవాస మెన్నికకురాదు; అతడు తనఅన్నపా నాదులను విడువ వలయుననియే దేవుని చిత్తముకాదు."

వుపవసించ వలసినది పగటియందేకాని, దైవధ్యానము రాత్రింబవలైయున్నది. ప్రతిరాత్రి, ఈషా యనబడిన ఫర్జ్ ప్రార్థనాంతరము, యిరువది వచనములు (రకత్) చదువ వలెను. "ఇది నలాతుతరవ్వీ" అనబడుచున్నటువంటి సున్నతివిధి. ప్రవక్త కాలాన, యీ పఠనము ప్రత్యేక వ్యక్తులాచరించు చుండిరి కాని, వుమర్ కలీఫా యీ విధి వ్యక్తులు సంఘముగా నేర్పడి పఠించుట మంచిదని నూతన దెరవును జూపెను. తరవ్వీ

ప్రార్థన యందు, వుపవసించు ముప్పది దినములలో, వుపవసించువాడు ఖురానంతటి నొక్కసారి వల్లించవలయును. ప్రపంచమంతటిలో యీ విధముగా, ఖురాను గ్రంధము కోట్ల కొలది ప్రజలచేత ఒకే నెలయందు ఆద్యంతము వల్లింపబడు చున్నది. సర్వలోక సృష్టికర్తకిది మహోన్నతమైన ప్రార్థన మైయున్నది.

రంజానుకు సంబంధించిన మరొకముఖ్యాంశము అనబడిన సున్నతి విధియగు, నాచారము ఇతెకఫ్ యున్నది. ఇతెకఫ్ నాచరించువాడు, మసీదులో, రంజాను యొక్క కడపటి పది దినములు నివసింపవలెను. అత్యావసరమైన పనులకు మాత్రము మసీదు విడచిపోవలయును. దేవునికి సంపూర్ణముగా సమర్పించుకొనవలెను ఔరాదు ధ్యానమునందును, ఖురాను గ్రంథము ను వల్లించుట యందును, తదితర, మతాచారములను నిర్వర్తించుటయందు నధిక కాలము గడుపవలెను.

ముస్లీముల ఉపవాసమును, సక్రమముగా నవలంభించిన చో, మానవుల లోటుపాటులు అంతరించి మనుజుని, దైవ ధ్యాన పరవశత్వమున బడగొట్టి, ప్రపంచమునందు దేవుని ప్రతినిధియగు కలీఫా పదవినందజేయు చున్నది. ముప్పది దినములు ముగిసినవెనుక, షవ్వాల్ యొక్క మొదటి దినము

ముస్లీములు " ఇదుల్ ఫకర్ " బహు పుత్సాహ కరముగా నాచరించెదరు. ఉపవాస దినములయందుగల కష్టపరంపరల కోర్చుకొని, జయప్రధముగా కడతేరినందులకీ పండుగ గుర్తై యున్నది. ఈ పండుగ సమయమున, క్రొత్త వస్త్రములు ధరించి, పేదలకన్నదానముచేసి, జకత్ దానముగు సుంకమును పంచిపెట్టి, పరితియూరివారొక్కచో గుమిగూడి, మహాన్నతునికి భహిరంగ ప్రార్థనలర్పించెదరు.

ఏడవ అధ్యాయము
మీరాజ్ లేక ప్రవక్తయొక్క
ఆరోహణము

ప్రవక్త యెప్పుడారోహణమైనది నిశ్చయించుట కనేకులనేక విధముల నిర్ణయించుచూ ప్రతికూలమగు నభిప్రాయములను చూపుచున్నారు, వారితో దెబ్బలాడుటలేదు, విమర్శకుడనై వారిపైనిలచుటలేదు. ఎవరేమన్నను, ప్రవక్తయొక్క ఆరోహణము మాత్రము జరిగి తీరినదని చెప్పగలను.

యువకులతో నేకీభవించి కలసిమెలసి తిరుగుట ప్రవక్తకెక్కుడు వాడుక. ఒకరాత్రి యువకులతో కాబాయొక్క గోడకావలి స్థలమగు హాతీం అనుచోట నిద్రించు చుండగా జిబ్రాయీల్ (గాబ్రియేల్) దూత, యితర దూతలతో కలసివచ్చి, ముహమ్మదును తోడ్కొని జంజం భావికడకేగి, అతని యురములపై బట్టలుతీసి, భావిలోనినీటితో దానినికడిగి, రెండు గిన్నెలాతని కొసగెను. ఒకగిన్నెలో మతముండెను రెండవ దానిలో జ్ఞానముండెను. దూతలు గిన్నెలలోనివి ముహమ్మదు హృదయమున బోసిరి. పిదప, అడవి మృగమొకటి

కనబడినది, అది పొడవైనది తెల్లని రంగుగలది. ఊరిగాడిద కన్న పెద్దది, కంచరి గాడిదకన్న చిన్నది. దానిపేరు బురాఖ్. ప్రవక్త దానిపైనెక్కి, యెరూషలేమున కేగి. రెండు ప్రార్థనా క్రియములు జరిపెను. ఒకదానిలో పాలు, మరొక దానిలో ద్రాక్షారసము గల్గిన రెండు గిన్నెలాతని కొసగబడెను, ప్రవక్త ద్రాక్షారసము నుల్లంఘించి పాలు త్రాగగా, జిబ్రాయెల్ మెచ్చుకొని "నీవు ద్రాక్షారసమును త్రాగియుండినచో, నీ యనుసరు లందరు తప్పుమార్గమున బడియుండెడివారు" అని యెను. అచ్చటినుండి వైకుంఠమున కేగెను. ప్రథమ వైకుంఠపు ద్వారమును తట్టగా"ఎవరక్కడ"యని ద్వారపాలకుడడగెను. దేవుని దూత నగునేనని జిబ్రాయెల్ ప్రత్యుత్తర మీయగా, నీతో వచ్చిన వారెవరని మరల అడిగెను. ముహమ్మదని జిబ్రాయెల్ చెప్పెను. అతడు పిలువబడెనా యని ద్వారపాలకుడడిగెను. ఔనవి జిబ్రాయీలు చెప్పినవెంటనే ద్వారము తెరువ బడెను. ముహమ్మదు లోనికి ప్రవేశించెను. ప్రథమ వైకుంఠమందొక నిండైనమానవుని గాంచెను. అతనికుడియెడమల వైపు అసంఖ్యాకములగు చాయలు కానవచ్చెను. అతడు తన ముఖమును కుడివైపు త్రిప్పినపుడు సంతోష చిహ్నము లాతని ముఖపద్మమున దాండవించుచుండెను, కాని, యెడమ వైపు దిరిగినపుడు దుఃఖితవదనుడగుచుండెను. ప్రవక్తనుదాటి పోవుచూ, "పరిశుద్ధతనూభవా, ఓ. పరిశుద్ధుడవగు ప్రవక్తా

నీకు స్వాగతము" అని పలికెను. మహమ్మదుకీ చిత్రమగు వ్యక్తిని చూడగా నాశ్చర్యమయ్యెను. జిబ్రాయేలు నివిషయము విశదీకరించుమని వేడుకొనగా, దూతయిట్లు డివెను " నాపితామహుడగు ఆదాము యీతడే. లోకమున కీతడు మొదటివాడు, అతని కుడియెడమలనున్న చాయలాతని సుగుణ దుర్గుణములగు సుతులు. కుడివైపునకు చూచి సంతసించును, యెడమవైపునకు చూచి దుఃఖించును." అచ్చటినుండి ద్వితీయ వైకుంఠమున కేగి, ఈసా (యేసు) యూహియా (బాప్తిస్మ మిచ్చు యోహాను) లను చూచెను. వారిద్దరాతనికి సంతోషముతో స్వాగత మిచ్చిరి. తృతీయ వైకుంఠమున యూనూఫ్ (యోసేపు) ను, చతుర్థ వైకుంఠమున ఇదిస్ (ఏనోకు)ను. పంచమ వైకుంఠమున హారూను (ఆహారోను) లను గాంచెను, ప్రతిచోట ప్రవక్తకు తగిన ఆహ్వానము దొరుకుచుండెను ఆరవ వైకుంఠమున, మూసా (మోషె) కనబడి పలుకరించి యేడువ సాగెను. నీవెందుల కేడ్చుచున్నావని యెవరో యొక యదృశ్య వక్తి పలుకుచుండెను: నావుడు మూసా " నాపిదప, ఒక యువకునికి దైవపిలుపు కలిగినది మీరు చూచుటలేదా? అతనిని వెంబడించువారు, నాకన్న యవలీలగా పరలోకమున ప్రవేశింపగలరనెను." ఇట్లు తిరుగుచూ తిరుగుచూ, సప్తమ వైకుంఠమున ప్రవేశించెను. అచ్చట ఇబ్రాహీం (అబ్రహాము)

ముహామ్మదు నాహ్వానించి "భక్తిగల్గిన ప్రవక్తారమ్ము పరిశు
ద్ధుఁడవగు కుమారుడా! నీకిదేస్వాగతమనెను" విశ్వాసులకు
తండ్రియగు అబ్రహాము యితడేయని జిబ్రాయెల్ వెంటనేనుడి
వెను. ఇబ్రాహిం యొక్క దర్శనముమహిమకరమైనది. ఆయన
బైతుల్ మమూర్ అను పర్ణశాల నానుకొని యుండెను. ఇది
స్వర్గీయుల పర్ణశాల. దీనిలోని కనుదినము డెబ్బదివేల దూత
లేగుచుందురు. ఇదిమహా సంతోషకరమగుస్థలము. దానిలోనికి
ప్రవేశించి మరలరావీలులేదు. ముహామ్మదు పరలోకవుటు
ద్యాన వనమున బ్రవేశించి దానిరమ్య స్థలములన్నియు బరికిం
చెను. ఇవైన వెనుక, జిబ్రాయీల్ ముహామ్మదును, "సిద్రతు
ల్ మంత్" అనబడిన వృక్షముకడకు తోడ్కొని పోయెను.
ఇది పరిహద్దులను ప్రత్యేకించు వృక్షమైయున్నది. ఈవృక్షము
ఆకర్షణీయమగు ప్రజ్వలితముకు గల్గియుండెను. చెట్టునుదాటి,
జిబ్రాయిల్ వెనుకనిలచి "ఇదినాగట్టు, ముందునకొక్క యడు
గైన నిడలేను. అడుగు బెట్టితినా బుగ్గియై పోయెద" ననెను.
నిర్వీర్యుఁడైన జిబ్రాయేలు నొక్కమారు దుఃఖిత వదనుడై
చూచి, తన బాటవైపు తనకంజూపు నిగిడ్చి, అసంఖ్యాకము
గు తెరలనుదాటి, మహాసింహాసనమగు "అర్ష్"ను సమీపిం
చెను. సమీపించుము సమీపించుము అను హెచ్చరిక వాక్య
ములు వినవచ్చుచుండెను. ముహామ్మదు సమీపించి, లోకము
లనిర్మాత నీదిగువ విధమున నమస్కరించెను. ముహామ్మదు

సమసృష్టులయందు ఆడంభరములేదు అనావశ్యకసుగుప్తద గుంబనము లేదు, ఆ వేవన "దేవునికి వినయపూర్వకమగు నమస్కారములు, పరిశుద్ధమగు నభివందనములు." "ఓ ప్రవక్తా, నీకు నమస్కారములు, దేవునిదయయు నాశీర్వాదములు నీపై నుండును గాక" యని ప్రత్యుత్తరము వినబడెను. అప్పుడు దూతలతి వినయభయభక్తితో నిట్లుచ్చరించిరి. "అల్లా తప్ప వేరొక దేవుడు లేడనియు ముహమ్మదు దేవుని సేవకుడును, భక్తుడునై యున్నాడని మేము సాక్ష్యమిచ్చుచున్నాము." అంతట దేవునికి ముహమ్మదుకు నొక యద్భుతమగు సంభాషణ జరిగినది. అది మానవజ్ఞానము కందరానిదైయున్నది. మాటల చేత నా భాషారహస్యమును వర్ణింప వీలుకాదు. దాని అంతరీయము నూహింపనలవికాదు. దేవుడు తానుప్రత్యేకించుకొనిన పవిత్రతతో నత్యున్నతమైన వైకుంఠమున ముచ్చటించుట యనగా సామాన్యమగు విషయముకాదు. ఇది భయము నుత్పాదించుచున్నది. ఇది సూచించు సత్యమద్భుతము, ఆగమము. అభేదితమగు రహస్య మీవిషయము నావరించి యున్నది. ఈ నిరుపమాన మాహాత్మ్యమ రహస్యమును గ్రహించుటకు మానవమంద బుద్ధి చాలదు. ఈ సంప్రీతింపు వలన, దేవుడ శ్చర్యకరమగు బహుమానములను పవిత్రతను గ్రహించెను.

ఆ వేవన :—

1. ఇస్లాము మతము యొక్క ప్రాముఖ్యమగు సిద్ధాంతములు. ఇవి సూరబఖర్‌లోని కడపటి వచనములు.

2. "షరక్" అనుపాపము చేసినవారు తప్ప తక్కిన వారగు ప్రవక్త ప్రజలందరు క్షమింప బడెదరని దేవుడు వాగ్దత్తమిచ్చెను.

3. ఒకే రాత్రి యందు యేబది ప్రార్థనా క్రమములు పల్లించుట స్థిరీకరింపబడెను.

ప్రవక్త తానవరోహించుచు, మూసాను చూచెను. నిన్ననుసరించువారెన్ని ప్రార్థనలు చేయువలసిన నియమమైనదని మూసా అడిగెను. అహోరాత్రములు యేబది ప్రార్థనలని ముహమ్మదు ప్రత్యుత్తర మీయగా, "ఇస్రాయేల్ జనాంగమును నేను పరీక్షించి చూచితిని. నీ ప్రజలుబలహీనులు యేబది ప్రార్థనలు చేయలేరు. ఐదు ప్రార్థనలు మాత్రము విధింపుమని నేను దేవుని నడిగితిని కాన, నీవును భగవంతుని నట్లే తగ్గింపుమని వేడుకొమ్మని" మూసా విన్నవించెను. అట్లడుగుట సిగ్గుకరమగు విషయముగాన నేనట్లు మరల దేవునిని విన్నవించు కొనననని ముహమ్మదు నిరాకరించెను. ప్రవక్త అచ్చటి నుంచి ఎరూషలేమున కేగెను. అచ్చట మోజన్ ఇబ్రాహీములు, తీవ్రమగు ప్రార్థనలర్పించుచుండిరి.

ఈ వైకుంఠ సందర్శనము వలన నూతన పరచబడినవాడై, తన వైకుంఠ పర్యట నానుభవమును, తన ప్రజలకు పూసగుచ్చి నట్లు వినిపించెను. అయితే, ఆ మూఢులాతని పలుకులను విశ్వసింపక, పెడచెవినిబెట్టి, ప్రవక్త కల్లలాడు చున్నాడని తిట్ట సాగిరి. ప్రవక్త వాస్తవముగా వైకుంఠమున కేగినాడో లేదో యని తెలసికొనుట కాతని విరోధులు, దూరమందున్న నొక దేవాలయమును గూర్చి తమకు తెలుపమని కోరగా, ప్రవక్త తత్తరిల్లి యేమి చెప్పవలయునో తెలియక యోజించుచుండగా, ఆ దేవాలయ మదృశ్య రూపమున నాతని కనుల కెదురుగా కానవచ్చెను. వెంటనే దేవాలయమును గూర్చి వారడుగు చుండిన ప్రతి ప్రశ్నకు, చక్కని జవాబు లిచ్చి వారి కద్భుత మగు నట్లు ప్రవర్తించెను.

ముహమ్మదు ఆరోహణమైనపుడు, భౌతిక దేహముతో వెళ్ళెనా, లేక ఆత్మరూపముననరిగెనా, నిద్రించునపుడా. నిద్రించ నపుడా యను ప్రశ్నలపై ఉల్మాలు వివాదము లాడుచుండిరి. అధికసంఖ్యాకులగు ఉల్మాలు, దేహధారులై, నిద్రించుచు, ఆరోహణుడయ్యెనని తలంచుచున్నారు. ఈ యభిప్రాయమున కీ దిగువ గొన్ని తార్కాణము లున్నవి:—

ఆరోహణమును గూర్చి ఖురానులో 17వ సూరలో నిట్లున్నది. “ రాత్రి యందు, తన సేవకునిని, హరాము మసీదు

నుంచి, అక్సా మసీదునకు గొంపోయిన వానికి స్తుతులు చెల్లును గాక. ” సేవకుడను పదమునకు “ అబ్ద్ ” అను అరబ్బీ పద ముపయోగింప బడినది. ఈ పదము దేహము ఆత్మ అని అర్థమిచ్చుచున్నది. కాన దేహరూపమున నారోహణుండయ్యెనని సిద్ధీకరించుటకేమి సంశయమున్నది? ఆత్మీయమైన ఆరోహణ మేయైనచో నా మూర్ఖులు సంశయింపక పోయెడి వారే. అది ఆత్మీయమైన ఆరోహణమైనను, లేక కలలోని దర్శనమైనను యైయుండిన, వారు తప్పక విశ్వసించి యుండెడివారే. ఆరోహణమగు నపుడు పవిత్ర పాలు త్రాగి బురాఖ్ అను మృగము నెక్కుటవలన, ఆత్మరూపముననున్నపుడిది పీలుపడదు. ఆత్మరూపమున నున్నపుడు, పాలు త్రాగుటయు, బురాఖ్ నెక్కుటయు, నవసరమగు క్రియలు కావు. దేహధారులై వైకుంఠ యాత్ర జేయుట సాధ్యమయ్యెడు పనిగాదనియు నట్లు జరిగియుండెనని తలంచుట, నిర్హేతుకమైనదనియు నశాస్త్రీయమైనదియునగు నాలోచనయని నేటి విద్యావంతులైన ముస్లీములనుచున్నారు. ఇవ్విధముగా తలంచువారు, తమ తీర్మానముల నన్నించుక ప్రక్కబెట్టి, యీ నాగరికతా యుగమున వెలువడుచున్న ఆత్మీయమగు కార్య సిద్ధిని యూహించుట సమంజసము, యోగాభ్యాసమునకు జెందినటువంటి మెస్మరిజం, హిప్నటిజం అను మనోనిశ్చల తాత్పర్య వసానాభ్యాసము వలన, జడభూతములపై నాధార పడియుండువారు కూడా

భ్రమించి తారు మారగుచు, వానిరహస్యము గ్రహింప జాలక యున్నారు. హృదయ రహస్యముల నవలీలగా దెలిసికొనుచున్నారు. కడుదవ్వులనున్నవారి వ్యాధులనుకూడ బాగుచెయుచున్నారు. అచేతనమగువస్తువులకు చలన శక్తిగలిగించుచున్నారు. ఎఱుక పడకయే మనుజులు యితరులవైపు అకర్షింపబడుచున్నారు. స్వార్థపరాయణులును, మర్త్యులునగు జీవాత్మ తత్వవిశారదులే యిట్టిఅద్భుత కార్యములను చేయగలిగినచో, భక్తులు వీరికిమించిన కార్యములు చేయగలరన్ని నాశ్చర్యపడవలసిన కారణమేమున్నది! ప్రతిక్రియ కారణసహిత మైనదనియు కారణరహితముగానేదియు కలుగదనియు తలంచువారు, దేహదారుడై మహమ్మదు ఆరోహణమైనాడనుట, సహేతుకమైన నైసర్గికక్రియ కాజాలదనియు, నది అస్వాభావికమగు పనియనియు దలంచి, నమ్మకున్నారు. వారి తెలివి తేటలు సంకుచితమైనవి. ఖగోళ మండలంబున నొక తోకచుక్కను చూడలేక, పసిబిడ్డ, తోకచుక్కలేదనియే చెప్పుచుండును. అమాయకత్వమువలన, ఉన్నదానిని లేదన్న నది లేక పోవునా? వీరి తెలివి అటులనే యున్నది. దైవ నియమములు మానవ దృష్టికగోచరములు. మన నమ్మిక పరికారము, అద్భుతములు దేవునిహస్తకృత్యములు, వానిని మనము నమ్మవలసి యున్నది. దేవుని నామోదించు వారి ఘనత కొఱకు, కొన్ని మారులు అస్వా

భావికముగ ప్రకృతిని వికృత చెరవుల నడపించుచున్నాడు. ఈ ఆరోహణము కూడ, దేవునికి గలశక్తి నుద్ఘోషించెడు నొక సూచనయే. ఖురాను ప్రకారము, దేవుడే మహమ్మదును, హరాము మసీదు నుంచి అక్సా మసీదు వరకు గొంపోయెను. ఈ విషయమును, తప్పుడు దారుల ద్రొక్కక, సాదర హృదయముతో విచారించి చూచిన యెడల, విరోధులైనను, సత్వరితగతి తృప్తి జెందగలరు.

ఆరోహణము యొక్క ఫలితము.

ఆరోహణము వలన, ప్రవక్తకు, అబ్రహాము, యేసు, మోషే మొదలగు ప్రవక్తలను చూడగలిగెను. వైకుంఠ పురమునందలి చిత్రవిచిత్రములను జూచెను. మానవులు కాదు గదా కడకు దేవ దూతలైన ప్రవేశింప వీలు లేనటువంటి పరిశుద్ధ స్థలమున కేగెను. అచ్చట మహాద్భుతమగు సంభాషణ దేవునికి ప్రవక్తకు జరిగినది. ఆయన మరలి వచ్చిన పిదప, విశేషమగు నాశీర్వచనము లనుభవించెను. వైకుంఠ రహస్యమును కనులార చూచి, ప్రజలకు చెప్పిన వారు యీ ప్రవక్త తప్ప మరెవరు ప్రపంచమున లేరు. చూచిన సంగతులాతడు ప్రజలకు ముఖాముఖిగా వినిపించెను. ఇది అద్భుతమగు సేవకదా!

ఎనిమిదవ అధ్యాయము.

ఇస్లాము మత సిద్ధాంతములు.

(ఇస్లాము మతసార సంగ్రహ బోధనాక్రమము యీ దిగువ నుదహరింప బడినది)

ఇస్లాము మతము, సమాధానకరమగు మతము:—

ఇస్లాము అను పదమునకు మూడర్థములు కలవు. 1. సమాధానము. 2. సమాధానమునకు మార్గము. 3. విధేయత, ఇతరులకు విధేయులగు నప్పుడు సమాధాన మనునది కుదురగలదు. కాని యీ సందర్భములో దేవుని చిత్తమునకు విధేయత చూపుట యైయున్నది.

మతము యొక్క ఉద్దేశము.

ఈ మతము నవలంభించువారికి, పరిపూర్ణమగు నైతిక ధర్మశాస్త్రము కలదు. దాని మూలమున వారున్నతాదర్శ ప్రాయులై మానవుని యందలి సుగుణములను గుర్తించగలరు. ఇందు మూలముగా సమాధానము ప్రజలయందు నెలకొన గలదు.

ఇస్లాము మత ప్రవక్తలు.

సాధారణముగా, ఇస్లాము ప్రవక్త యనిపించుకొనిన ముహమ్మదు, అంతిమ 'ప్రవక్త యైయున్నాడు. అబ్రహాము, మోషే, ఏసు మొదలగు ప్రవక్తలు, మానవులను సన్మార్గమున నడిపింప భగవంతుడు పంపినట్లు, వారినందరిని ఇస్లాము మతస్తులు సన్మానించుచున్నారు.

ఖురాను గ్రంధము.

ముస్లీముల వేధము ఖురానై యున్నది. ప్రతివేద గ్రంథము భగవంతుని ప్రేరితమున వెలువడినదని ముస్లీములు నమ్ముచున్నారు కాని, మానవులు యేతద్గ్రంథములను చెడ గొట్టుట వలన, నీ కడపటి వేదగ్రంధమగు ఖురాను, పూర్వపు గ్రంధములను సవరించునదై వెలసినది.

ఇస్లాము మత విశ్వాస సూత్రములు. ఈ సూత్రములు యేడు. అనే వన. 1. అల్లా. 2. దేవదూతలు. 3. దేవుని వలన కలిగిన గ్రంథములు. 4. దేవుని వార్తావాహులు. 5. రాబోవు కాలము, 6. మంచి చెడ్డల తీర్పు. 7. మరణానంతరమున జీవించుట.

మరణించిన పిదప జీవించుట ఇస్లాము మతమునందొక క్రొత్త విశ్వాసము కాదు. బ్రదికియున్న జీవమే మరణానంతరము కూడ ప్రభలుచుండును గాని పునర్జన్మ కాదు. ఇందు

వలన, దాచబడి యుండిన సత్యములు వెలుగునకు వచ్చు చున్నవి. ఈ ఆత్మజీవనము అంతములేని అభివృద్ధిగలదై యున్నది. ఈ యాభివృద్ధి కొరకు కష్టించువారు పరలోకమున ప్రవేశించెదరు. పరలోకమనగా, మరిణించిన పిదప, నభివృద్ధి పొందుచుండు జీవితమై యున్నది. దుర్మార్గక్రియల వలన, తమ ఆత్మశక్తులను పాడుజేసుకొనువారు, నరక ప్రాప్తులయ్యెదరు. ఈ జీవితము ప్రళయకాలపు బాధనైనను, వైకుంఠ సౌఖ్యము నైనను గ్రహింపజాలదు. అందువలన, వారు తమ దుష్క్రియ లను విడచిపెట్టి వైకుంఠ ప్రాప్తులు కాజాలకపోదురు. నరజీవి తము నందుండగా, ఆత్మలెట్లుండునో మరణానంతరము కూడా, బొందులు మాత్రము లేక ఆత్మలు జీవించుచునే యుండును.

ఆరవ సూత్రమును కొందరు చక్కగా గ్రహింపజాలక కర్మగ్రహాచార మనుకొందురు. అది కర్మ కాదు, పూర్వ జన్మ ఫలము కాదు. మంచి చెడ్డలను వితర్కించునట్టి తీర్పై యున్నది. దేవునిచేత నిర్మింపబడిన దెల్లయు, దేని స్థలము నకది, కాలానుకూలముగ నుపయుక్తమైనదై యున్నది. ఈ క్రమము నుల్లంఘించిన బాధ వేధన సంభవించుచున్నది.

<u>ఇస్లాము మత స్తంభములు.</u> ఇవి ఐదై యున్నవి. 1. దేవుడొకడే యని నమ్మి, ముహమ్మదు దేవుని వార్తావాహుడని విశ్వసించుట. 2. ప్రార్థన. 3. ఉపవాసము. 4. దానధర్మము. 5. మక్కాపుణ్యక్షేత్ర యాత్ర.

దైవత్వము, ముస్లీములు యేక దేవుని నారాధించు చున్నారు. ఆయన, సర్వశక్తిగలవాడు, సర్వమెరిగినవాడు, సంపూర్ణముగ న్యాయస్తుడు, సకలలోకముల సంరక్షకుడు, స్నేహితుడు, నడిపించువాడు, సహాయకుడు. ఆయనవంటి వారెవరు లేరు. ఆయనతో భాగస్తులెవరు లేరు. ఆయన ఒకరికి జన్మించలేదు. ఆయనకు, కుమారుడైనను కుమార్తెయైనను కలుగలేదు. ఆయన విభాగింపనలవి కాని వ్యక్తియై యున్నాడు. ఆయన భూన భములకు వెలుగై యున్నాడు. ఆయన ప్రేమగలవాడు, కనికర హృదయుడు, మహిమ సంపూర్ణుడు, ఉన్నతుడు రూపలా వణ్యుడు, నిరంతరముండువాడు, అంతములేనివాడు, ఆద్యంత మైనవాడు.

విశ్వాసము-క్రియా సాధనము. క్రియాశూన్యమగు విశ్వాసము నిష్ఫలము. కార్యరూపమవదరింపని విశ్వాసము వ్యర్థము. ముస్లీములు తమ క్రియల చొప్పున, యీ లోకమున, పరలోకమున ప్రతి ఫలము దొరుకునని నమ్మెదురు. ఎవరిభారము వారే భరింపవలెను, ఒకరి పాపము లొకరు వహింపజాలరు.

స్లాము మతము నందలి నీతినియమములు, "దేవగుణములు నీలోమిళితముకానిమ్ము" అని ప్రవక్త చెప్పుచున్నాడు. దేవుడు మానవ స్వరూపము గలవాడు, ఆయన గుణలక్షణములు ముస్లీముల నీతిధర్మములై యున్నవి. దైవలక్షణములనుగలిగి జీవించుటయే ముస్లీముల పరిశుద్ధజీవితము; అట్లుకానినడవడి పాపమైయున్నది.

ఇస్లాము మతము నందు మనుజునికి గల శక్తులు. మానవుడు పుట్టుకతో, పాపరహితుడనియు, పరిశుభ్రముగా సృష్టింపబడెనని యు, అనంతమగు నభివృద్ధి పొందగలడనియు, దేవదూతల కన్న నధికుడై, దైవత్వమునకు సమీపించగలడనియు, ముస్లిమువారు నమ్ముచున్నారు.

ఇస్లాము మతమున స్త్రీల పరిస్థితి. స్త్రీపురుషులొకే పదార్థమునుంచి వెలసియున్నారు. ఒకే విధమగు నాత్మవారికి గలదు. మానసిక, ఆత్మీయ, నీతి ధర్మవిచక్షణాభి వృద్ధినొందుటకు సమానమగు శక్తులను గల్గియున్నారు. ఒకరి యందొకరు అన్యోన్యానురాగముగలవారై యుండునట్లు, యిస్లాము మతము, స్త్రీపురుషు లొండొరులపై నాధారపడి యుండజేయుచున్నది.

మానవకోటి సమహితత్వము, ఇస్లాము మతమునందలి సోదర భావము.

మానవులందరు సమానులనియు దేవుడొక్కడేననియు బోధించు మతము యిస్లాము మతము. వంశావళి, ధనము, కుటుంబ గౌరవము పారంపర్యాచారములు, మంచితనము, మానవసేవ, నిజమగు యోగ్యతలు. మానవులందరొకే కుటుంబికులనియు, నల్లనివారిని తెల్లని వారినొక్క రేవున నీలు ద్రాపుట ఇస్లాము మతమునకే యెఱుక.

న్యాయతీర్పున వ్యక్తిత్వము. ఎవరికి వారే తీర్పుతీర్చుకొనుట మంచిదని యిస్లాము మతము ప్రోత్సహించు చున్నది. ఈశక్తి దేవుని దీవనయని మహమ్మదు చెప్పుచున్నాడు.

జ్ఞానము, జ్ఞానాన్వేషణము యిస్లాము మతమున నొకవిధియై యున్నది. జ్ఞానార్జనమే, మనుజులను దేవదూతలకన్న నధికుల ను జేయుచున్నది.

కార్మిక పారిశ్రామికము. మనుజుడు గౌరవనీయమగు జీవనము నడుపుటకే పనిజేసినను మంచిదే. సోమరితనము పాపము.

ధర్మము. ఇరుగు పొరుగుల సహాయార్థమై వలసినన్ని వర ములు దేవుడు మానవుని కొసగుచు వానిని మానవుడు కా పాడుకొనవలెనని నిరీక్షించుచున్నాడు. ఒరులకొఱకు జీవించు ట మనుజుని విధియైయున్నది. ముఖము జూచి దానము చేయ రాదు. ఇస్లాముమతమున దానము మనుజుని దేవుని సమీపింప జేయుచున్నది. దానముచేయుటయు, బిక్షము పెట్టుటయు ధర్మ సమ్మతములై యున్నవి. ప్రతిమానవుడు నియమమునకు మిం చిన ధనము నార్జించినచో, నాతడు, పేదలకొఱకు సుంకమువ లె యిచ్చుటకొరకు కట్టడనియమింప బడియున్నది.

జ్ఞానము, జ్ఞానాన్వేషణము యిస్లాము మతమున నొకవిధియై యున్నది. జ్ఞానార్జనమే, మనుజులను దేవదూతలకన్న నధికుల ను జేయుచున్నది.

కార్మిక ప్రాశస్త్యము. మనుజుడు గౌరవనీయమగు జీవనము నడుపుటకే పనిజేసినను మంచిదే. సోమరితనము పాపము.

ధర్మము. ఇరుగు పొరుగుల సహాయార్థమై వలసినన్ని వర ములు దేవుడు మానవుని కొసగుచు వానిని మానవుడు కా పాడు కొనవలెనని నిరీక్షించుచున్నాడు. ఒరులకొఱకు జీవించు ట మనుజుని విధియైయున్నది. ముఖము జూచి దానము చేయ రాదు. ఇస్లాముమతమున దానము మనుజుని దేవుని సమీపింప జేయుచున్నది. దానముచేయుటయు, భిక్షము పెట్టుటయు ధర్మ సమ్మతములై యున్నవి. ప్రతిమానవుడు నియమమునకు మిం చిన ధనము నార్జించినచో, నాతడు, పేదలకొఱకు సుంకముగ లె యిచ్చుటకొరకు కట్టడనియమింప బడియున్నది.